# మరో ఉదయం

TELUGU DAILY & NEWS CHANNEL

సంపుటి : 09 సంచిక : 141 పేజీలు : 08, వెల రూ. 5రూ/ మంగళవారం- 27 - మే - 2025


భారత్‌ను 'ఉనికికి ముప్పు'గా

## చూస్తున్న పాక్..



భారత్‌ను తమ "ఉనికికి ముప్పు"గా భావిస్తోందని అమెరికా రక్షణ శాఖ నివేదిక

పాకిస్థాన్ సైన్యం "యుద్ధభూమి అణ్వాయుధాల అభివృద్ధి"తో సహా తన సైనిక ఆధునీకరణ ప్రయత్నాలు

ఢిల్లి పాకిస్థాన్.. భారత్‌ను తమ "ఉనికికి ముప్పు"గా భావిస్తోందని అమెరికా రక్షణ శాఖ నివేదిక పేర్కొంది, అయితే భారత్ మాత్రం పాకిస్థాన్‌ను "అంతగా ముఖ్యమైంది కాని భద్రతా సమస్య"గా పరిగణిస్తోందని తెలిపింది. ప్రపంచవ్యాప్త ముప్పులపై అమెరికా డిఫెన్స్ ఇంటెలిజెన్స్ ఏజెన్సీ విడుదల చేసిన వార్షిక నివేదికలో ఈ విషయాలు వెల్లడయ్యాయి. ఈ నివేదిక ప్రకారం.. పాకిస్థాన్ సైన్యం "యుద్ధభూమి అణ్వాయుధాల

తెలంగాణను నంబర్ వన్

## స్థానానికి తీసుకొస్తాం

- అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెడుతున్నామని, పాలమూరు ప్రాజెక్టులు వేగంగా పూర్తిచేస్తామని హామీ ఇచ్చారు.
- కులగణన చేసిన తీరును రాష్ట్రాలు తెలుసుకుంటున్నాయని
- ప్రపంచం తెలంగాణ వైపు చూస్తున్నాయని




## ఆ పోటీలకు కోట్లల్లో ఖర్చు.. మరి రైతులకు..

కాంగ్రెస్ ప్రభుత్వంపై మరోసారి ఫైర్ అయ్యారు మాజీ మంత్రి హరీష్ రావు.

అందాల పోటీలకు కోట్లల్లో ఖర్చు చేస్తున్న సర్కార్..

రైతుల సమస్యలను మాత్రం పట్టించుకోవడం లేదని మండిపడ్డారు.



సిద్ధిపేట, మే 26: కాంగ్రెస్ ప్రభుత్వంపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. అందాల పోటీలకు రూ.200 కోట్లను ఖర్చు చేసిన ప్రభుత్వం.. మిగతా..2లో

బీజేపీ, కాంగ్రెస్ నుంచి

## బీఆర్ఎస్‌లోకి చేరికలు..



- కాంగ్రెస్ అభయహస్తం మేనిఫెస్టో శతాబ్దపు ఘోరమైన మోసమని కేటీఆర్ ఆరోపణ
- బీఆర్ఎస్‌ను వీడిన పది మంది ఎమ్మెల్యేలపై కేటీఆర్ తీవ్ర ఆగ్రహం
- సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వ విధానం నిందలు, దండాలు, చందాలని విమర్శ
- కేటీఆర్ సమక్షంలో చేరిన గద్వాల బీజేపీ, కాంగ్రెస్ కార్యకర్తలు
- ఎన్నికలకు రాష్ట్ర ప్రభుత్వం భయపడుతోందని కేటీఆర్ వ్యాఖ్య

3 రోజులు భారీ వర్షాలు..

## ప్రజలకు వాతావరణ శాఖ హెచ్చరిక

- 29వ తేదీలోగా అల్పపీడనం బలపడే సూచనలు ఉన్నాయని
- రానున్న మూడు రోజుల్లో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అతి భారీ వర్షాలు కురుస్తాయని వెల్లడించింది.
- మే 26, 27, 28, 29 తేదీల్లో ఏపీ రాష్ట్ర వ్యాప్తంగా భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ
- కోస్తాంధ్రలోని పలు ప్రాంతాల్లో మోస్తరు నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వెల్లడించింది.






హైదరాబాద్ : ఈ నెల 27వ తేదీన ఉత్తర బంగాళాఖాతంలో మరో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ స్పష్టం చేసింది. 29వ తేదీలోగా అల్పపీడనం బలపడే సూచనలు ఉన్నాయని పేర్కొంది. ఈ నేపథ్యంలో మే చివరి వారంలో దక్షిణ భారత దేశంలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. హైదరాబాద్ వాతావరణ శాఖ తెలంగాణ ప్రజలకు హెచ్చరికలు జారీ చేసింది. రానున్న మూడు రోజుల్లో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అతి భారీ వర్షాలు కురుస్తాయని వెల్లడించింది.

ఉగ్రస్థావరాలపై దాడి తర్వాతే

## పాక్‌కు సమాచారం'

### కాంగ్రెస్ ఆరోపణలపై జైశంకర్ క్లారిటీ

- ఆపరేషన్ సిందూర్?పై కాంగ్రెస్ ఆరోపణలు
- విదేశాంగ మంత్రి జైశంకర్ స్పష్టత
- భారత్ తీసుకున్న నిర్ణయాన్ని ప్రపంచ దేశాలు ప్రశంసించాయని వెల్లడించారు.
- ఉగ్ర స్థావరాలపై దాడులు పూర్తయ్యాకే పాకిస్థాన్‌కు సమాచారం అందించామని





ఢిల్లి : ఆపరేషన్ సిందూర్ దాడులు గురించి పాకిస్థాన్‌కు ముందే సమాచారం ఇచ్చారని కాంగ్రెస్ పార్టీ చేస్తున్న ఆరోపణలను కేంద్ర ప్రభుత్వం ఖండించింది. కాంగ్రెస్ తప్పుడు ప్రచారాలు చేస్తోందని మండిపడింది. ఉగ్ర స్థావరాలపై దాడులు పూర్తయ్యాకే పాకిస్థాన్‌కు సమాచారం అందించామని తెలిపింది. ఈ మేరకు విదేశాంగశాఖకు చెందిన కాన్సులేటీవ్ కమిటీ ఆఫ్ పార్లమెంట్ సమావేశం సందర్భంగా విదేశాంగ మంత్రి జైశంకర్ స్పష్టతనిచ్చారు.

**'దేశం మొత్తం ఒక్కతాటిపై నడవాలి'**

"ఆపరేషన్ సిందూర్‌లో ఉగ్ర స్థావరాలపై దాడులు పూర్తయ్యాకే పాకిస్థాన్‌కు చెందిన డైరెక్టర్ మిగతా..2లో

దేశంలో 1000 దాటిన

## కరోనా కేసులు...



- దేశంలో మళ్లీ పెరుగుతున్న కరోనా కేసులు
- కొత్త వేరియంట్లపై భయం వద్దన్న ఐసీఎంఆర్ డీజీ
- క్యాన్సర్ రోగులు, రోగనిరోధక శక్తి తక్కువ ఉన్నవారు జాగ్రత్తగా ఉండాలి


ఢిల్లి : భారతదేశంలో కరోనా వైరస్ కేసులు మళ్లీ పెరుగుతుండటంతో ప్రజల్లో కొంత ఆందోళన నెలకొంది. గత వారం రోజులుగా కేరళ, మహారాష్ట్ర, ఢిల్లీ,

నైరుతి రుతుపవనాల రాకపై

## చంద్రబాబు ట్వీట్..

- అన్నదాత సంతోషంగా ఉంటేనే రాష్ట్రం సుభిక్షంగా ఉంటుంది."
- "నైరుతి రుతుపవనాలు ముందుగానే రాష్ట్రంలో ప్రవేశించడం ఎంతో సంతోషాన్నిచ్చింది.
- వ్యవసాయాధారిత రాష్ట్రంలో వర్షాలు సమృద్ధిగా కురిస్తేనే రైతన్న బాగుంటాడు.
- "హోర్డింగ్స్, చెట్ల క్రింద, శిథిలావస్థలో ఉన్న గోడలు, భవనాలు వంటి వాటి దగ్గర నిలబడరాదని ఆయన హెచ్చరించారు.

అన్నదాత సంతోషంగా ఉంటేనే రాష్ట్రం సుభిక్షంగా ఉంటుంది."




అమరావతి : ఆంధ్రప్రదేశ్ లోకి నైరుతి రుతుపవనాలు ప్రవేశించినట్లు వాతావరణశాఖ వెల్లడించిన విషయం తెలిసిందే. నైరుతి రాకపై సీఎం చంద్రబాబు నాయుడు ఎక్స్ వేదికగా పోస్ట్ చేశారు.


"నైరుతి రుతుపవనాలు ముందుగానే రాష్ట్రంలో ప్రవేశించడం ఎంతో సంతోషాన్నిచ్చింది. చాలా కాలం తర్వాత మే నెలలోనే రాష్ట్రానికి నైరుతి పలకరింపు శుభ పరిణామం. రానున్న రోజుల్లో విస్తారంగా వర్షాలు కురుస్తాయన్న వాతావరణ శాఖ అంచనాలు నిజం కావాలని....

**బాలికపై అత్యాచారం..20 ఏళ్ల కఠిన కారాగార శిక్ష !**

ముంబయిలో

## భారీ వర్షాలు..

### 107 ఏళ్ల నాటి రికార్డు బ్రేక్..!



- గత 75 సంవత్సరాల్లో ఎన్నడూలేని విధంగా నైరుతి రుతుపవనాలు ముందస్తుగా ప్రవేశించాయి.
- ఫలితంగా 107 సంవత్సరాల రికార్డు బద్దలయ్యింది.
- గతంలో నైరుతి రుతుపవనాలు తొలిసారిగా 1956 మే 29న ముంబయికి ముందస్తుగా చేరాయని..

ముంబయి: ఆర్థిక రాజధాని ముంబయి మహానగరంలో వర్షాలు దంచికొడుతున్నాయి. గత 75 సంవత్సరాల్లో ఎన్నడూలేని విధంగా

## ఉగ్రస్థావరాలపై దాడి తర్వాతే పాక్‌కు సమాచారం'

జనరల్ ఆఫ్ మిలిటరీ ఆపరేషన్స్ (డీజీఎంవో)కు సమాచారం అందించాం. అప్పటికే ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరోలో కూడా ప్రకటన విడుదలైంది. ఎంపీల బృందాలు ప్రపంచంలోని వివిధ ప్రదేశాల్లో పర్యటిస్తున్నాయి. అందుకే దేశం మొత్తం ఒక్కతాటిపై నడవాలి" అని జైశంకర్? అభ్యర్థించారు. ఆపరేషన్ సిందూర్ పాక్ దళాల విశ్వసనీయత, నైతికతను దెబ్బతీసిందని జైశంకర్ చెప్పారు. ఉగ్రవాదంపై భారత వైఖరిని మూడు దేశాల తప్ప మిగిలిన దేశాలు విమర్శించలేదని ఆయన పేర్కొన్నారు. భారత్ తీసుకున్న నిర్ణయాన్ని ప్రపంచ దేశాలు ప్రశంసించాయని వెల్లడించారు. ఉగ్రస్థావరాలపై ఆపరేషన్ కంటే ముందే పాక్ చెప్పినట్లు కాంగ్రెస్ ప్రచారం చేయడం వాస్తవాలను వక్రీకరించడమేనని ఆయన వ్యాఖ్యానించినట్లు సీఎన్‌బీసీ-న్యూస్18 కథనంలో పేర్కొంది. అయితే పాకిస్థాన్? సమాచారం విషయంలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ తీవ్రంగా తప్పుపట్టిన విషయం తెలిసిందే. ఇస్లామాబాద్‌కు ముందుగానే ఆపరేషన్ విషయం చెప్పడం ఏమిటని ఆయన ప్రశ్నించారు. ఈ మేరకు కాన్సులేటివ్ కమిటీ ఆఫ్ పార్లమెంట్ సమావేశంలో జైశంకర్ స్పందించినట్లు ఉన్నారు. దాడుల తర్వాతే  స్థాయిలో పాక్ సంభాషించినట్టు వెల్లడించారు.

## దేశంలో 1000 దాటిన కరోనా కేసులు...
## ఐసీఎంఆర్ డైరెక్టర్ జనరల్ కీలక సూచనలు

గుజరాత్, తమిళనాడు, కర్ణాటక వంటి పలు రాష్ట్రాల్లో కొత్త కేసులు నమోదవుతున్నాయి. దేశంలో పాజిటివ్ కేసుల సంఖ్య వెయ్యి దాటింది. ఈ నేపథ్యంలో, ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్ (ఐసీఎంఆర్) డైరెక్టర్ జనరల్ డాక్టర్ రాజీవ్ బహల్ కీలకమైన సూచనలు చేశారు. కరోనా కొత్త వేరియంట్ల గురించి ఎక్కువగా భయపడాల్సిన అవసరం లేదని, అయితే ప్రజలందరూ అప్రమత్తంగా ఉండటం చాలా ముఖ్యమని ఆయన నొక్కి చెప్పారు. ప్రస్తుత పరిస్థితిని ప్రభుత్వం మరియు ఇతర సంబంధిత ఏజెన్సీలు నిశితంగా గమనిస్తున్నాయని డాక్టర్ బహల్ తెలిపారు. ప్రాథమిక ఆరోగ్య జాగ్రత్తలు తీసుకోవడం చాలా అవసరమని ఆయన అభిప్రాయపడ్డారు. ముఖ్యంగా, క్యాన్సర్ రోగులు లేదా రోగనిరోధక శక్తి తక్కువగా ఉన్నవారు ఎలాంటి ఇన్ఫెక్షన్ బారిన పడకుండా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈరోజు కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ విడుదల చేసిన సమాచారం ప్రకారం, దేశవ్యాప్తంగా మొత్తం 1,009 క్రియాశీల కొవిడ్ కేసులు ఉన్నాయి. గత వారం వ్యవధిలో కొత్తగా 750 మందికి కరోనా సోకినట్లు వెల్లడించింది.

## బీజేపీ, కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్‌లోకి చేరికలు..

హైదరాబాద్ : కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ప్రకటించిన అభయహస్తం మేనిఫెస్టో ఈ శతాబ్దంలోనే అతిపెద్ద మోసమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రంగా విమర్శించారు. పార్టీని వీడి వెళ్ళిన పది మంది శాసనసభ్యులకు కర్రు కాల్చి వాత పెట్టాలని ఆయన ఘాటుగా వ్యాఖ్యానించారు. గద్వాల నియోజకవర్గానికి చెందిన కొందరు బీజేపీ, కాంగ్రెస్ పార్టీల కార్యకర్తలు నేడు హైదరాబాద్‌లో కేటీఆర్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కేటీఆర్ మాట్లాడుతూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వ విధానం "నిందలు, దండాలు, చందాలు" అన్నట్లుగా ఉందని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలను ఎదుర్కోవడానికి భయపడుతోందని ఆయన అన్నారు. రానున్న రోజుల్లో పార్టీని క్షేత్రస్థాయి నుంచి బలోపేతం చేసే దిశగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. జూన్ నెలలో పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున చేపడతామని, బూత్ స్థాయి నుంచి కమిటీలను ఏర్పాటు చేస్తామని ఆయన వివరించారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలపై ప్రజల్లో తీవ్ర అసంతృప్తి ఉందని, భవిష్యత్తులో బీఆర్ఎస్‌కు ప్రజల మద్దతు లభిస్తుందని కేటీఆర్ ధీమా వ్యక్తం చేశారు. పార్టీ మారిన ఎమ్మెల్యేల తీరును ఆయన తప్పుబట్టారు.

## తెలంగాణను నంబర్ వన్ స్థానానికి తీసుకొస్తాం

హైదరాబాద్ : దేశంలో తెలంగాణను మొదటిస్థానానికి తీసుకెళ్తామని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. దేశం, ప్రపంచం తెలంగాణ వైపు చూస్తున్నాయని చెప్పారు. కులగణన చేసిన తీరును రాష్ట్రాలు తెలుసుకుంటున్నాయని అన్నారు. భట్టి విక్రమార్క నాగర్‌కర్నూల్ జిల్లాలోని పోల్కంపల్లి, బొమ్మంపల్లి, పదర సబ్‌స్టేషన్లను వర్చువల్‌గా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజలు దెయ్యాలను వదిలించుకుని తమకు గెలిపించారని చెప్పారు.

### ఒకప్పుడు అవమానాలు.. ఇప్పుడు అపూర్వ గౌరవం

దెయ్యాలకు నాయకత్వం వహించే వ్యక్తి దేవుడా అంటూ కేసీఆర్‌పై సెటైర్ వేశారు. పాలమూరు జిల్లా అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెడుతున్నామని, పాలమూరు ప్రాజెక్టులు వేగంగా పూర్తిచేస్తామని హామీ ఇచ్చారు. అధికారంలో ఉన్న పదేళ్లలో కేసీఆర్ గిరిజనుల గురించి ఆలోచించారా అని ప్రశ్నించారు. భూమి లేని నిరుపేదలకు తమ ప్రభుత్వం ఏడాదికి రూ.12 వేలు ఇస్తోందని చెప్పారు. రాష్ట్రంలో ఇల్లు లేని కుటుంబం ఉండకూడదని ప్రభుత్వం భావిస్తోందని అన్నారు. ఇళ్ల నిర్మాణానికి రూ.5 లక్షలకు తగ్గకుండా ఇవ్వాలని భావిస్తున్నట్టు చెప్పారు. విద్యా వ్యవస్థను కూడా గాడిలో పెడుతున్నామని వెల్లడించారు.


## ఆ పోటీలకు కోట్లల్లో ఖర్చు.. మరి రైతులకు..

రైతుల సమస్యలను మాత్రం పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. లక్ష కోట్లకు టెండర్లు పిలిచి పనులు చేస్తున్నారు కానీ.. పేదలు, రైతులు అడిగితే రూపాయి లేదంటున్నారని ఫైర్ అయ్యారు. రేవంత్ రెడ్డి ఎవరి కడుపు నింపేందుకు అందాల పోటీలు పెడుతున్నారని ప్రశ్నించారు. బీఆర్ఎస్ హయాంలో ప్రతీ గ్రామంలో చెరువులకు నీళ్ళు ఇచ్చి ముదిరాజ్‌లకు ఉపాధి కల్పించామని గుర్తుచేశారు. చేపల పెంపకాన్ని భారీగా పెంచామన్నారు. సమైక్య రాష్ట్రంలో ఇక్కడి ప్రాజెక్‌లను పట్టించుకోలేదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక సగం జిల్లాలో చెరువుల్లో, కుంటల్లో చేపలు పోయలేదన్నారు. ఇప్పటి వరకు కాంగ్రెస్ ప్రభుత్వం చేపల పెంపకం కోసం టెండర్లు పిలవడం లేదని మండిపడ్డారు. ఈ ఏడాది అన్ని చెరువుల్లో చేపలు వదలాలని.. లేకుంటే కాంగ్రెస్ ప్రభుత్వాన్ని వదిలేది లేదని హెచ్చరించారు. జనుము జిలుగు విత్తనాలు దొరకడం లేదన్నారు. ఫ్యూచర్ సిటీ కోసం రూ.4 వేల కోట్లు ఖర్చు పెడుతారని... కాంట్రాక్టర్ల కోసం వేల కోట్లు ఖర్చు పెడుతారని... కానీ రైతులకు మాత్రం రైతు భరోసా డబ్బులు ఇవ్వడం లేదంటూ మాజీ మంత్రి హరీష్ రావు తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. కాగా.. సోమవారం నాడు జిల్లాలోని నంగునూరు మండలం పాలమాకులలో కొరివి కృష్ణస్వామి, పండగ సాయన్న విగ్రహావిష్కరణ కార్యక్రమంలో మాజీ మంత్రి హరీశ్ రావు, శాసన మండలి వైస్ చైర్మన్ బండ ప్రకాష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా బండ ప్రకాష్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రం వచ్చాక ప్రముఖుల విగ్రహాలను పెట్టుకుని గుర్తించుకుంటున్నామని.. ప్రముఖుల చరిత్రలు బయటకు వస్తున్నాయన్నారు. ఉమ్మడి రాష్ట్రం ఏర్పడ్డ 1956 తరవాత మొదటి మేయర్ కృష్ణ స్వామి అని అన్నారు. పండగ సాయన్న భూస్వాములకు వ్యతిరేకంగా పోరాటం చేశారని గుర్తుచేశారు. పెద్దోన్ని కొట్టు పేదలకు పెట్టాలనే నినాదంతో ఆయన పని చేశారన్నారు. స్వాతంత్రం వచ్చి 70 ఏండ్లు అయినా పేద ముదిరాజ్‌లకు సంక్షేమ పథకాలు అందడం లేదని వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ముదిరాజ్‌లకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. హామీలు నెరవేర్చకుంటే యుద్ధానికి కూడా సిద్ధమని బండ ప్రకాష్ హెచ్చరించారు.

## పుతిన్ పిచ్చిపట్టినట్టు ప్రవర్తిస్తున్నాడు.... ట్రంప్ తీవ్ర ఆగ్రహం

మూడేళ్లకుపైగా కొనసాగుతోన్న ఉక్రెయిన్, రష్యా యుద్ధం ముగింపునకు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రయత్నాలు చేస్తున్నారు. రష్యా, ఉక్రెయిన్ దేశాల మధ్య కాల్పుల విరమణ ఒప్పందం దిశగా శాంతి చర్చలు సాగుతోన్న వేళ.. ఉక్రెయిన్‌పై రష్యా భారీ వైమానిక దాడికి తెగబడింది. దీంతో ఇరు దేశాల మధ్య ఉద్రిక్తతలు పతాకస్థాయికి చేరుకున్నాయి. తాజా పరిణామాలపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీవ్రంగా స్పందించారు. రష్యా వైమానిక దాడికి ఖండించిన ఆయన.. పుతిన్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ పిచ్చివాడిలా ప్రవర్తిస్తున్నాడని మండిపడ్డారు. ఉక్రెయిన్‌ను పూర్తిగా ఆక్రమించాలనుకుంటే అది రష్యా పతనానికి దారితీస్తుందని అమెరికా అధ్యక్షుడు హెచ్చరించారు

### పుతిన్‌పై ట్రంప్ ఆగ్రహం



ఉక్రెయిన్‌పై దండయాత్ర మొదలైన తర్వాత రష్యా జరిపిన అతిపెద్ద వైమానిక దాడి ఇదే కావడంతో ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేశారు. 'పుతిన్‌తో నాకు మంచి సంబంధాలే ఉన్నాయి.. కానీ, అతడు పూర్తిగా పిచ్చివాడిలా ప్రవర్తిస్తున్నాడు... అకారణంగా చాలా మందిని చంపుతున్నాడు. కేవలం సైనికులే కాదు, సాధారణ పౌరులూ చనిపోతున్నారు.. నగరాలపై క్షిపణులు, డ్రోన్లు దాడి చేస్తున్నాయి' అంటూ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తన సొంత సామాజిక మాధ్యమం 'ట్రూత్ సోషల్'లో పోస్ట్ చేశారు. 'అతడికి ఉక్రెయిన్ పూర్తిగా కావాలని నేను ముందే చెప్పాను.. ఇప్పుడది నిజం అవుతోంది. కానీ, అలాంటి ప్రయత్నం చేస్తే అది రష్యా పతనానికి దారితీస్తుంది' అని ట్రంప్ హెచ్చరికలు చేశారు. గతంలో పుతిన్‌పై పట్ల సానుకూలంగా ఉన్నప్పటికీ.. ఇటీవల జరుపుతోన్న శాంతి చర్చల్లో కీవ్‌తో మాస్కో అనుసరిస్తున్న వైఖరిపై ట్రంప్ అసహనం వ్యక్తం చేశారు. రష్యా ఇటీవల ఉక్రెయిన్‌పై చేపట్టిన భారీ డ్రోన్ దాడుల్లో 13 మంది చనిపోయారు.

జెలెన్‌స్కీపై విమర్శలు

'పుతిన్ ఏం చేస్తున్నాడో నాకు అర్థం కావడం లేదు. చాలా మంది చనిపోతున్నారు. చాలా దుర్మార్గంగా వ్యవహరిస్తున్నాడు' అని ట్రంప్ మీడియాతో మాట్లాడుతూ అన్నారు. ఉక్రెయిన్ అధ్యక్షుడు వొలోడిమిర్ జెలెన్‌స్కీపై కూడా విమర్శలు గుప్పించారు. అతడు మట్లాడే విధానమే సమస్యలకు కారణమవుతోందని, అది తనకు నచ్చడం లేదని ట్రంప్ అసంతృప్తి వ్యక్తం చేశారు. 'నేను అధ్యక్షుడిగా ఉండుంటే ఈ యుద్ధం మొదలయ్యే అవకాశం లేదని ఎన్నిసార్లు చెప్పానో! ఇది జెలెన్‌స్కీ.. పుతిన్, బైడెన్‌ల యుద్ధం.. ట్రంప్‌ది కాదు. నేను చేసే పని ఈ పెద్ద ప్రమాదాన్ని ఆపడమే. అసమర్థత, ద్వేషం వల్ల ఇది జరిగిందని నేను చెప్పింది నిజం' అని పేర్కొన్నారు. రష్యా-ఉక్రెయిన్‌లు వందల సంఖ్యలో ఖైదీలను పరస్పర మార్పిడి జరిగిన తర్వాత.. మాస్కో మళ్లీ తీవ్ర వైమానిక దాడులు చేపట్టింది. ఈ దాడుల్లో ఇద్దరు చిన్నారులు, యువకుడు సహా పలు ప్రాంతాల్లో పౌరులు ప్రాణాలు కోల్పోయారు. రష్యా చర్యలపై జెలెన్‌స్కీ మాట్లాడుతూ.. 'రష్యా నాయకత్వంపై గట్టి ఒత్తిడి లేకుండా ఈ మానవహననం ఆగదని అన్నారు. మరోవైపు, వైమానిక దాడి నేపథ్యంలో రష్యాపై మరిన్ని ఆంక్షలు విధించే అవకాశం ఉందని ట్రంప్ తెలిపారు. పుతిన్ చాలా మందిని చంపుతున్నాడని, ఏం జరిగిందో అతడికి అర్థం కావడం లేదన్నారు. అయితే, అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో వ్యాఖ్యలు దీనికి విరుద్ధంగా ఉండటం గమనార్హం. ఇటీవల ఆయన కాంగ్రెస్‌లో మాట్లాడుతూ.. 'ఇప్పుడే ఆంక్షలు విధిస్తామని బెదిరిస్తే, రష్యా చర్చలు ఆపేస్తుందని ట్రంప్ భావిస్తున్నారు' అని అన్నారు.

## 3 రోజులు భారీ వర్షాలు.. ప్రజలకు వాతావరణ శాఖ హెచ్చరిక



27,28,29 తేదీల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని పేర్కొంది. ఉత్తర తెలంగాణపై ద్రోణి కొనసాగుతున్న నేపథ్యంలో సోమవారం నుంచి గురువారం వరకు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు వాతావరణ శాఖ తెలిపింది. ఉమ్మడి ఆదిలాబాద్, నిజామాబాద్, వరంగల్, ఖమ్మం జిల్లాల్లో పలుచోట్ల భారీ వర్షాలు కురుస్తాయని పేర్కొంది. సోమవారం వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్?నగర్?, నాగర్?కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో భారీ వర్షాలు కురుసే అవకాశముందని వాతావరణ శాఖ తెలిపింది. ఈ మేరకు ఆయా జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేసింది. మంగళవారం పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడే అవకాశముందని తెలిపింది. ఈ అల్పపీడనం కారణంగా రాష్ట్ర వ్యాప్తంగా నాలుగు రోజులు వర్షాలు పడతాయని వెల్లడించింది. అంతేకాదు.. ఈ నెల 27వ తేదీన ఉత్తర బంగాళాఖాతంలో మరో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని స్పష్టం చేసింది. 29వ తేదీలోగా అల్పపీడనం బలపడే సూచనలు ఉన్నాయని పేర్కొంది. ఈ నేపథ్యంలో మే చివరి వారంలో దక్షిణ భారత దేశంలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని అంది. ఆంధ్రప్రదేశ్ మీద ఈ అల్పపీడన ప్రభావం పడనుంది. ఇక, మే 26, 27, 28, 29 తేదీల్లో ఏపీ రాష్ట్ర వ్యాప్తంగా భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావారణ శాఖ తెలిపింది. కోస్తాంధ్రలోని పలు ప్రాంతాల్లో మోస్తరు నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వెల్లడించింది.

## భారత్‌ను 'ఉనికికి ముప్పు'గా చూస్తున్న పాక్..


మొదటి పేజి తరువాయి



అభివృద్ధి"తో సహా తన సైనిక ఆధునీకరణ ప్రయత్నాలను కొనసాగిస్తుందని తెలిపింది. "భారత్ తమ ఉనికికి ముప్పు అని పాకిస్థాన్ భావిస్తోంది. భారతదేశ సాంప్రదాయ సైనిక ఆధిక్యతను ఎదుర్కోవడానికి, యుద్ధభూమిలో అణు ఆయుధాల అభివృద్ధి సహా తన సైనిక ఆధునీకరణ ప్రయత్నాలను కొనసాగిస్తుంది' అని నివేదిక స్పష్టం చేసింది. పాకిస్థాన్‌కు చైనా సాయానికి ఇదో ప్రత్యేక ఉదాహరణ పాకిస్థాన్ తన అణు ఆయుధాగారాన్ని ఆధునీకరిస్తోందని, అణు పదార్థాల భద్రతను, అణు కమాండ్, నియంత్రణను పటిష్ఠం చేస్తోందని కూడా నివేదిక వివరించింది. 'పాకిస్థాన్ దాదాపుగా విదేశీ సరఫరాదారులు, మధ్యవర్తుల నుంచి సామూహిక వినాశన ఆయుధాలకు సంబంధించిన వస్తువులను సేకరిస్తోంది' బాంబు పేల్చింది. ముఖ్యంగా చైనా, టర్కీ, యూఏఈల నుంచి ఆయుధాలను పాకిస్థాన్ దిగుమతి చేసుకుంటోందని తెలిపింది. అంతేకాకుండా, పాకిస్థాన్ ప్రధాన ప్రాధాన్యతలు ప్రాంతీయ పొరుగు దేశాలతో సరిహద్దుల్లో జరిగే ఘర్షణలు, తెహ్రీక్-ఇ-తాలిబాన్ పాకిస్థాన్, బలూచ్ జాతీయవాద మిలిటెంట్ల దాడులు పెరుగుదల, ఉగ్రవాద వ్యతిరేక చర్యలు, అణు ఆధునీకరణగా ఉంటాయని నివేదిక తెలిపింది. గతేడాది పాకిస్థాన్‌లో రోజువారీ కార్యకలాపాలు ఉన్నప్పటికీ, 2024లో 2,500 మందికి పైగా ప్రజలను మిలిటెంట్లు చంపారని తెలిపింది. చైనా ఆర్థికంగా, సైనికంగా పాకిస్థాన్‌కు ప్రధాన సహాయకుడిగా ఉందని అమెరికా ఉద్ఘాటించింది. పాకిస్థాన్ సాయుధ దళాలకు మద్దతు ఇచ్చే విదేశీ ఆయుధాలు, వస్తువులు, సాంకేతికత ఎక్కువగా చైనా నుంచి పొందినవేనని తెలిపింది. చైనా-పాకిస్థాన్ ఆర్థిక కారిడార్ ప్రాజెక్టులకు మద్దతు ఇచ్చే చైనా కార్మికులను లక్ష్యంగా చేసుకుని ఉగ్రవాద దాడులు జరుగుతుండటంతో ఆ రెండు దేశాల మధ్య కొంత ఘర్షణ వాతావరణం నెలకొంది. హిందూ మహాసముద్ర ప్రాంతంలోని దేశాలతో రక్షణ సంబంధాలను బలపరిచేందుకు భారత్ యత్నిస్తుందని యూఎస్ ఇంటెలిజెన్స్ నివేదిక పేర్కొంది. చైనాకు దీటుగా తన ప్రభావాన్ని పెంచుకోవడం, అంతర్జాతీయ నాయకత్వాన్ని మెరుగుపరచడమే లక్ష్యంగా పెట్టుకుందని, దీనిని సాధించేందుకు భారత్ ప్రాంతీయ భాగస్వాములతో సంయుక్త సైనిక విన్యాసాలు, శిక్షణ, ఆయుధాల విక్రయాలు, గూఢచారి సమాచారం పంచుకోవడం వంటి చర్యలు చేపడుతోందని తెలిపింది. పశ్చిమ లడఖ్‌లోని వాస్తవాధీన రేఖ వెంబడి ఉన్న రెండు వివాదాస్పద ప్రాంతాల నుంచి భారత్, చైనా సైనికులు వెనక్కి వెళ్లేందుకు అంగీకరించినట్టు నివేదిక పేర్కొంది. 2020లో ప్రారంభమైన ఉద్రిక్తతలు కొంత మేరకు తగ్గాయి. అయితే, సరిహద్దు రేఖ ఖరారు విషయంలో ఎలాంటి పరిష్కారం కుదరకపోవడంతో సుదీర్ఘ సరిహద్దు వివాదం ఇంకా పరిష్కారించాల్సిందే. దేశీయ రక్షణ పరిశ్రమను అభివృద్ధి చేయడం, విదేశీ సరఫరాపై ఆధారాన్ని తగ్గించడం, సైన్యాన్ని ఆధునీకరించడం వంటి లక్ష్యాలతో భారత్ 'మేక్ ఇన్ ఇండియా' కార్యక్రమాన్ని ప్రోత్సహిస్తుందని నివేదిక స్పష్టం చేసింది. అణ్వాయుధ సామర్థ్యం కలిగిన అగ్ని-ఐ ప్రైమ్ క్షిపణి పరీక్ష, బహుళ వార్‌హెడ్‌లను మోయగల అగ్ని-5 ప్రయోగం, అణు శక్తితో నడిచే రెండో జలాంతర్గామిని భారత నౌకదళంలోకి చేర్చిన విషయాలను నివేదికలో హైలైట్ చేశారు. ఇక, ఇటీవల జమ్మూ కశ్మీర్‌లోని పహల్గామ్‌లో జరిగిన ఉగ్రవాద దాడిలో 26 మంది పర్యాటకులు మరణించిన తరువాత, భారత సాయుధ దళాలు.. ఆపరేషన్ సిందూర్ చేపట్టి పాకిస్థాన్‌లోని ఉగ్రవాద-సంబంధిత మౌలిక సదుపాయాలను లక్ష్యంగా చేసుకుని క్షిపణి దాడులు చేశాయి. దీనికి ప్రతిగా పాకిస్థాన్ కూడా దాడులు చేయడంతో రెండు దేశాల మధ్య నాలుగు రోజుల పాటు సైనిక ఘర్షణలు కొనసాగాయి. మే 7 నుంచి మే 10 వరకు క్షిపణులు, డ్రోన్లు, ఫిరంగి దాడులతో సరిహద్దులు దద్దరిల్లాయి. ఈ పరిణామాలు రెండు దేశాల మధ్య ఉద్రిక్తతలను మరింత పెంచాయి. అయితే, ఇరుదేశాలూ కాల్పుల విరమణ ఒప్పందానికి అంగీకరించాయి. దీంతో మే 10 సాయంత్రం 5 గంటల నుంచి ఒప్పందం అమల్లోకి వచ్చింది. దీంతో క్రమంగా కొంతమేర ఉద్రిక్తతలు తగ్గి పరిస్థితులు సాధారణ స్థితికి చేరుకుంటున్నాయి.

## నైరుతి రుతుపవనాల రాకపై చంద్రబాబు ట్వీట్..

మొదటి పేజి తరువాయి



అమరావతి: ఆంధ్రప్రదేశ్ లోకి నైరుతి రుతుపవనాలు ప్రవేశించినట్లు వాతావరణశాఖ వెల్లడించిన విషయం తెలిసిందే. నైరుతి రాకపై సీఎం చంద్రబాబు నాయుడు  ఎక్స్ వేదికగా పోస్ట్ చేశారు.

### బాలికపై అత్యాచారం..20 ఏళ్ల కఠిన కారాగార శిక్ష !

"నైరుతి రుతుపవనాలు ముందుగానే రాష్ట్రంలో ప్రవేశించడం ఎంతో సంతోషాన్నిచ్చింది. చాలా కాలం తర్వాత మే నెలలోనే రాష్ట్రానికి నైరుతి పలకరింపు శుభ పరిణామం. రానున్న రోజుల్లో విస్తారంగా వర్షాలు కురుస్తాయన్న వాతావరణ శాఖ అంచనాలు నిజం కావాలని.... రైతులకు, రాష్ట్రానికి మేలు జరగాలని కోరుకుంటున్నాను. వ్యవసాయాధారిత రాష్ట్రంలో వర్షాలు సమృద్ధిగా కురిస్తేనే రైతన్న బాగుంటాడు. అన్నదాత సంతోషంగా ఉంటేనే రాష్ట్రం సుభిక్షంగా ఉంటుంది." అని ఆయన పోస్టులో పేర్కొన్నారు.


### ఏపీలో తీవ్ర విషాదం.. గోదావరిలో 8 మంది

### యువకులు గల్లంతు

కాగా.. నైరుతి రాకతో రాయలసీమ లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణశాఖ తెలిపింది. ఇప్పటికే కడప, నెల్లూరు జిల్లాల వ్యాప్తంగా వర్షాలు కురుస్తుండగా.. ఉపరితల ద్రోణి ప్రభావంతో ఉమ్మడి గుంటూరు, కృష్ణా జిల్లాల్లో వర్షాలు దంచికొడుతున్నాయి. రాష్ట్రంలో మూడు రోజులపాటు చెదురుమదురుగా భారీ వర్షాలతో పాటుగా, కొన్నిచోట్ల 50-60కిమీ వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉందని ఎండీ రోణంకి కూర్మనాథ్ తెలిపారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, హోర్డింగ్స్, చెట్ల క్రింద, శిథిలావస్థలో ఉన్న గోడలు, భవనాలు వంటి వాటి దగ్గర నిలబడరాదని ఆయన హెచ్చరించారు. మంగళవారం శ్రీకాకుళం, పార్వతీపురంమన్యం, విజయనగరం, అల్లూరి సీతారామరాజు, విశాఖపట్నం, అనకాపల్లి, కాకినాడ, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, ఏలూరు, కోనసీమ జిల్లాల్లో అక్కడక్కడ మోస్తారు వర్షాలు కురిసే అవకాశం ఉంది. అలాగే మిగతా జిల్లాల్లో తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు.

## ముంబయిలో భారీ వర్షాలు.. 107 ఏళ్ల నాటి రికార్డు బ్రేక్..!

మొదటి పేజి తరువాయి



నైరుతి రుతుపవనాలు ముందస్తుగా ప్రవేశించాయి. ఈ క్రమంలో భారీ వర్షం కురిసింది. ఫలితంగా 107 సంవత్సరాల రికార్డు బద్దలయ్యింది. మే మాసంలో 107 సంవత్సరాల తర్వాత ఈ స్థాయిలో భారీ వర్షం కురిసింది. ముంబయికి నైరుతి రుతుపవనాలు చేరాయని వాతావరణశాఖ తెలిపింది. సాధారణంగా జూన్ 11 వరకు వస్తుండగా.. ఈ సారి మాత్రం 16 రోజుల ముందుగానే వచ్చాయని తెలిపింది. భారత వాతావరణ శాఖ  శాస్త్రవేత్త సుష్మా నాయర్ మాట్లాడుతూ.. గతంలో నైరుతి రుతుపవనాలు తొలిసారిగా 1956 మే 29న ముంబయికి ముందస్తుగా చేరాయని.. ఆ తర్వాత 1962, 1971లో అదే రోజుల్లో వచ్చినట్లుగా పేర్కొంది. రుతుపవనాల ఆగమనంతో ఉదయం 8.30 నుంచి 11.30 గంటల మధ్య కొలాబాలో 105.2 మి.మీ వర్షపాతం నమోదైంది. ఆ తర్వాత శాంటాక్రూజ్ (55 మిల్లీమీటర్లు), బాంద్రా 68.5, జుహు విమానాశ్రయం 63.5, చెంబూర్ 38.5, విక్రోలి 37.5 , మహాలక్ష్మి 33.5, సియోన్ 53.5లో మిల్లీమీటర్ల వర్షాపాతం రికార్డయినట్లు వాతావరణశాఖ తెలిపింది. జడివాన కారణంగా ముంబయిలోని అనేక లోతట్టు ప్రాంతాలతో పాటు రైల్వే ట్రాక్‌లు నీటితో నిండిపోయాయి. దాంతో ఉదయం రోడ్లు, స్థానిక రైలు సర్వీసులకు అంతరాయం కలిగింది. బలమైన ఈదురుగాలులు, ఉరుములు, మెరుపులతో ముంబయిలో కొన్ని గంటల పాటు వర్షాలు కురుస్తాయని హెచ్చరించింది. సెంట్రల్ రైల్వే నెట్‌వర్క్‌లోని మసీదు, బైకుల్లా, దాదర్, మాటుంగా, బద్లాపూర్ రైల్వే స్టేషన్లలో భారీ వర్షాల కారణంగా ట్రాక్‌లు నీట మునిగాయి. కింగ్స్ సర్కిల్, మంత్రాలయ, దాదర్ టీటీ ఈస్ట్, పరేల్ టీటీ, కలచౌకి, చింప్కోక్లి, దాదర్ స్టేషన్ వంటి లోతట్టు ప్రాంతాల్లో భారీగా నీరు నిలిచింది. సెంట్రల్ రైల్వే హార్బర్ లైన్‌లోని వడాలా రోడ్, ఛత్రపతి శివాజీ మహారాజ్ టెర్మినస్ మధ్య సబర్బన్ రైలు సర్వీసులు ఉదయం 10.25 గంటల నుంచి నిలిచిపోయాయి. వర్షం కారణంగా దృశ్యమానత తగ్గిందని.. ఫలితంగా ట్రాఫిక్ నెమ్మదించిందని ట్రాఫిక్ అధికారులు తెలిపారు. వర్షాల నేపథ్యంలో సముద్రంలో అలలు 4.75 మీటర్లకు పెరగవచ్చని బీఎంసీ పేర్కొంది. సాయంత్రం 5.18 గంటలకు 1.63 మీటర్లు, మంగళవారం ఉదయం 5.21 గంటలకు 0.04 మీటర్ల వరకు అలలు పెరిగే అవకాశం పేర్కొంది.

## వైఎస్సార్ జిల్లా పేరు మార్చేసిన చంద్రబాబు-మహానాడు వేళ కీలక ఉత్తర్వులు..!




కూటమి వర్సెస్ వైసీపీగా సాగుతున్న ఏపీ రాజకీయాల్లో మరో కీలక మలుపు. గత కొన్నేళ్లుగా ప్రభుత్వాలు మారినప్పుడల్లా సంస్థలు, జిల్లాల పేర్లను అధికార పార్టీలు మార్చేస్తున్నాయి. ఇదే క్రమంలో కీలకమైన వైఎస్సార్ జిల్లా పేరును మారుస్తూ ఇవాళ కూటమి ప్రభుత్వం జీవో జారీ చేసింది. ఇప్పటికే చంద్రబాబు కేబినెట్ జిల్లా పేరు మార్పుపై నిర్ణయం తీసుకుంది. దీన్ని అమల్లోకి తెస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. గతంలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి బతికి ఉన్నంత వరకూ ఈ జిల్లా పేరు కడపగానే ఉండేది. కడప అంటే దేవుని గడప అని అర్థం. అయితే వైఎస్ మరణం తర్వాత అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం కడప జిల్లాకు వైటఎస్సార్ కడప జిల్లాగా పేరు మార్చింది. దివంగత ముఖ్యమంత్రి సొంత జిల్లా కావడంతో ఆయనకు నివాళిగా అప్పట్లో ఈ నిర్ణయం తీసుకుంది. అయితే రాష్ట్ర విభజన తర్వాత వచ్చిన టీడీపీ ప్రభుత్వం కూడా ఇదే పేరు కొనసాగించింది. కానీ వైసీపీ అధికారంలోకి రాగానే కడప జిల్లా పేరులో ఉన్న వైఎస్సార్ ను మాత్రమే ఉంచి కడపను తీసేసింది. దీంతో వైసీపీ హయాంలో ఇది వైఎస్సార్ జిల్లాగానే కొనసాగింది. సెంటిమెంట్ పేరైన కడపను జిల్లా పేరులో నుంచి తీసేయడంపై విమర్శలు వచ్చినా అప్పటి సీఎం జగన్ పట్టించుకోలేదు. దీంతో కేవలం వైఎస్సార్ జిల్లాగానే ఇది ఇప్పటివరకూ కొనసాగుతోంది. అయితే కూటమి ప్రభుత్వం తాజాగా కేబినెట్ భేటీలో వైఎస్సార్ జిల్లా పేరులో తిరిగి కడపను చేర్చాలని నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు ఇవాళ వైఎస్సార్ కడప జిల్లాగా పేరు మారుస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. వాస్తవానికి వైఎస్ పేరుకు కడపను చేర్చడంలో ఎవరికీ ఎలాంటి అభ్యంతరాలు లేవు. దీంతో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. అలాగే రేపటి నుంచి కడపలోనే టీడీపీ మహానాడు నిర్వహిస్తున్నారు. ఈ నేపథ్యంలో కూటమి సర్కార్ ఇలా జిల్లా పేరును పాత పేరుకు మార్చడం ప్రాధాన్యం సంతరించుకుంది.

# సంపాదకీయం

## ఇందిర, మోదీ... ఇద్దరూ ఇద్దరే

భారతదేశం పాకిస్థాన్ మధ్య 1971 యుద్ధం, బంగ్లాదేశ్ ఆవిర్భావంబీ 2025లో ఆపరేషన్ సిందూర్‌బీ ఈ రెండు సందర్భాల్లోనూ భారత్%-%అమెరికా మధ్య నెలకొన్న దౌత్య సంబంధాలు ప్రపంచ రాజకీయాల మీద ప్రభావం చూపాయి. భారత ప్రధానమంత్రులు ఇందిరాగాంధీ నుంచి నరేంద్ర మోదీ దాకా, అమెరికా అధ్యక్షులు రిచర్డ్ నిక్సన్ నుంచి డొనాల్డ్ ట్రంప్ దాకా ఈ రెండు సందర్భాల్లోనూ నేతృత్వ శైలుల మధ్య తేడాలు, దౌత్య నైపుణ్యాలు, రాజకీయ వ్యూహాలు, పాకిస్థాన్ ప్రేరేపిత ఉగ్రవాద చర్యలను అరికట్టే దిశగా భారతదేశం ఎదుర్కొన్న సవాళ్ళను విశ్లేషించడం ఒక సవాలే. 1971లో అమెరికా అధ్యక్షుడు రిచర్డ్ నిక్సన్ అనుసరించిన పాకిస్థాన్ పక్షపాత దౌత్యతంత్రంబీ 2025లో ట్రంప్ అహంభావ, అనిర్ణయాత్మక రాజకీయ వైరుధ్యం... ఇవి రాజకీయ దౌత్య అధ్యయనాల్లో చర్చకు రావాల్సిన అంశాలు. నిక్సన్‌కు యాహ్యాఖాన్ మీద ప్రేమ లేకపోయినా, అమెరికా ప్రయోజనాల కోణంలో పాకిస్థాన్‌ను వెనకేసుకొచ్చి సహాయం అందించాడు. ట్రంప్ ప్రతిస్పందన వ్యక్తిగత ఆడంబరం. భారతదేశం%-%పాకిస్థాన్ ఉద్రిక్తతల మధ్య కాల్పుల విరమణకు తానే కారకుడన్నట్లు, అదేపనిగా ఆర్భాటంగా చెప్పుకున్నాడు. డొనాల్డ్ ట్రంప్ బాధ్యతలేని నేత. అణ్వాయుధ ఉద్వేగాలకు ఆస్కారమున్న భారత ఉపఖండం విషయంలో, అగ్రరాజ్యాధినేతగా ప్రదర్శించాల్సిన గంభీరత, వ్యూహాత్మకత చతురత ట్రంప్ మాటలోను, నడతలోను ఇసుమంతైనా లేదు. ఇది దౌత్యనీతికి విరుద్ధం. ఇందిరా గాంధీ నేతృత్వంలోని వ్యూహాత్మక, యుద్ధ%-%దౌత్యనీతి నిర్ణయాలు భారతదేశాన్ని శక్తివంతమైన దేశంగా నిలిపాయి. నరేంద్రమోదీ నేతృత్వంలో జాగరూకతతో, ఒక్కొక్క అడుగు ముందుకు వేయాల్సి వచ్చింది. అమెరికా విదేశీ విధానంలో సంభవించిన మార్పులు, అంతర్జాతీయ స్థితిగతులే దీనికి కారణం. నిక్సన్‌ను ధీరోదాత్తంగా ఎదుర్కొన్న ఇందిరా గాంధీ భారత్‌కు చరిత్రాత్మక విజయాన్ని అలవోకగా సమకూర్చారు. వర్తమాన వాతావరణానికి అనుగుణంగా, ట్రంప్ అనిశ్చితి నేపథ్యంలో, నరేంద్ర మోదీ అత్యంత జాగ్రత్తగా, స్వల్ప స్పందనతో సమయానుకూలంగా వ్యవహరించాల్సి వచ్చింది. అంతిమంగా, ఇందిర, మోదీలు ఇరువురూ, వారివారి పరిస్థితులకు అనుగుణంగా విజయాన్నే సాధించారు. నిక్సన్ వ్యూహాత్మక అమెరికాకు ప్రతినిధి. ట్రంప్ చరిత్రతో సంబంధం లేకుండా, ప్రాదేశిక సమస్యల సంక్లిష్టతను పట్టించుకోకుండా, అవగాహనా రాహిత్యంతో వ్యవహరించారు. నిక్సన్ వైఖరి చర్చనీయాంశమే అయినప్పటికీ, అది సంస్థాగత పాలనాచట్రానికి అనుగుణంగా ఉన్నది. ట్రంప్ వ్యాఖ్యలు అమెరికా స్థాయికి ఏమాత్రం తగనివి. అవి విదేశాంగ విధానాన్ని వ్యక్తిగత ఆకాంక్షలుగా మలిచే ఆందోళనకర దృక్పథాన్ని ప్రతిబింబించాయి. భారత్, అమెరికాలు కాలక్రమంలో పరిస్థితులకు అనుగుణంగా మార్పునకు గురయ్యాయి. భారత్ ఇనుమడించిన ఆత్మవిశ్వాసంతో ముందుకు దూసుకుపోతుంటే, అమెరికా దౌత్యం గణాంకాల చట్రంలో ఇరుక్కుపోయింది. లాభనష్టాలు బేరీజు వేసుకుంటూ, అసందర్భ ప్రదర్శనల దిశగా జారిపోయింది. 1971 యుద్ధం ద్వారా ఉపఖండంలో తన ప్రాదేశిక ఆధిపత్యాన్ని దృఢపరచుకున్నది భారత్. 2025 పాక్%-%భారత్ సంఘర్షణ 'ప్రదర్శనాత్మక దౌత్యానికి' ఉన్న పరిమితులను బహిర్గతం చేసింది. నిక్సన్%-%ట్రంప్, ఇందిర%-%మోదీల మధ్య తారతమ్యాన్ని, 1971%-%2025 మధ్యన చోటుచేసుకున్న విభిన్న భౌగోళిక%-%రాజకీయ ఘట్టాలను విశ్లేషణ చేయడం అవసరం. నిక్సన్, ట్రంప్‌లు భారత్%-%పాకిస్థాన్ సంక్షోభాలకు ఎలా స్పందించారు? ఇందిర, మోదీల ప్రతిస్పందనలు ఎలా భిన్నంగా అభివ్యక్తమయ్యాయి? అనేవి పరిశోధనకు అనువైన అంశాలు. వ్యూహాత్మక దౌత్యం, ప్రదర్శనాత్మక దౌత్యం మధ్య తేడాను విశ్లేషించడం, దేశవాళీ స్థాయిలో ఇందిర, మోదీల నాయకత్వ బలాన్ని, అంతర్జాతీయ వ్యవహారాలకు ఎలా అన్వయించారో గమనించడం, భారత వ్యూహాత్మక ప్రయోజనాల కోణంలో అమెరికా నాయకత్వాన్ని విశ్లేషణతో చూపడం లాంటి అంశాలన్నీ పరిశోధనకు తగినవే. బంగ్లాదేశ్ ఆవిర్భావాన్ని మిగతా ప్రపంచం ఆశ్చర్యంతో వీక్షిస్తుండగా, ప్రధాని ఇందిరాగాంధీ అమెరికా అధ్యక్షుడు రిచర్డ్ నిక్సన్‌కు ఆవేదనతో, ఆవేశంతో రాసిన ఉత్తరాన్ని 1971 డిసెంబర్ 17న న్యూయార్క్ టైమ్స్ 'మిసెస్ గాంధీ రైట్స్ టు ప్రెసిడెంట్: యూఎస్ కుడ్ హావ్ అవర్టెడ్ వార్' శీర్షికతో ప్రచురించింది. దశాబ్దాలపాటు గుర్తుంచుకునే అపూర్వమైన 'దౌత్యపూరిత సంభాషణగా' భావించాల్సిన ఆ ఉత్తరంలో ఇందిరాగాంధీ%-% "మేము తప్పెక్కడ చేశామో మీరు చెప్పగలరా నిక్సన్?" అని అమెరికాను ధీటుగా, సూటిగా ప్రశ్నించారు. పక్షపాతంపై వ్యంగ్య స్పందనగా కాకుండా, సహేతుకమైన విమర్శగా నిలిచిందది. ఇందిరా గాంధీ ఆవేశానికి చాలా కారణాలు ఉన్నాయి. అమెరికా అధ్యక్షుడు నిక్సన్ పాకిస్థాన్‌కు అనుకూలంగా వ్యవహరించడం, తూర్పు పాకిస్థాన్‌లో రాజకీయ పరిష్కారాన్ని సాధించడానికి ఇందిరాగాంధీ హెన్రీ కిసింజర్‌కు ఇచ్చిన సూచనలు విఫలం కావడం, అమెరికా అణ్వస్త్ర నౌక బంగాళాఖాతంలోకి ప్రవేశించడం, అమెరికా నుంచి వెలువడిన వ్యాఖ్యలన్నీ భారతదేశంపై అది కక్షపూరితంగా ఉన్నదన్న భావనను కలిగించడం... ఇవన్నీ కలిసి ఇందిరాగాంధీ నిక్సన్‌కు ఉత్తరం రాయడానికి దారితీశాయి. ఈ లేఖను ఆమె నేరుగా నిక్సన్‌కు పంపారు. అంతర్జాతీయంగా ఒంటరిదైనా, ఇందిరాగాంధీ నాయకత్వంలో భారతదేశం 1971 యుద్ధంలో గెలిచింది. సోవియెట్ యూనియన్‌తో స్నేహ ఒప్పందం, స్వదేశీ ఆయుధ బలం ఆధారంగా బంగ్లాదేశ్‌ను స్థాపించగలిగింది. గెలుపు తరువాత కూడా ఇందిరాగాంధీ ఓర్పుతో, సంయమనంతో, రాజనీతిజ్ఞతతో వ్యవహరించారు. "మాకు ఎటువంటి పాకిస్థాన్ భూభాగం అవసరం లేదు.తూర్పు పాకిస్థాన్‌గా ఉండి, ఇప్పుడు బంగ్లాదేశ్‌గా మారిన భూభాగం పట్లా, పశ్చిమ పాకిస్థాన్ భూభాగం పట్లా మాకు ఎలాంటి ఆకాంక్షా లేదు" అని ఆమె స్పష్టం చేశారు.

## గూఢచర్యం జాడలివిగో!




గూఢచర్యానికి నిర్దిష్టమైన రూపురేఖలుండవు. దాన్ని సకాలంలో గుర్తించటం, కట్టడి చేయటం ఆషామాషీ కాదు. మన వేషభాషలతోనేవుంటూ, నిత్యం మనతో సన్నిహితంగా మెలగుతూ ప్రాణ ప్రదమైన మన రహస్యాలను బయటికి చేరేసేవారిని ఆనవాలు కట్టడం అంత సులభం కూడా కాదు. పహల్‌గామ్‌లో గత నెల 22న అమాయక పౌరులు 26 మందిని ఉగ్రవాదులు పొట్టనబెట్టుకున్నాక మన త్రివిధ దళాలు పాకిస్తాన్‌లోని ఉగ్ర స్థావరాలపై ఆపరేషన్ సిందూర్ పేరుతో దాడులు నిర్వ హించి దాదాపు వందమందిని మట్టుబెట్టాయి. సింధూ నదీజలాల ఒప్పందంనుంచి వెనక్కి రాదల్చుకున్నట్టు ప్రకటించటంతోసహా అనేక అంశాల్లో పాకిస్తాన్‌కు ఇన్ని దశాబ్దాలుగా అందుతున్న ప్రయోజనాలను మన దేశం నిలుపుచేసింది. దానికి అనుబంధంగా దేశంలో అధికార, విపక్షాల మధ్య వాగ్యుద్ధాలు సాగటం, పహల్‌గామ్‌లో భద్రతాలోపాలపై ప్రశ్నించినవారినీ, జవాబుదారీ తనాన్ని కోరినవారినీ ఉగ్రవాద సమర్థకులుగా ముద్రేయటం మొదలైంది. ఇది అవాంఛనీయమైన పరిణామం. ఈ నేపథ్యంలో నిఘానేత్రాల కళ్లుగప్పి కీలకమైన సమాచారాన్ని పాకిస్తాన్‌కు చేరేస్తున్న 11 మందిని గుర్తించి అరెస్టు చేయటం కీలక మలుపు. అరెస్టయినవారిలో చాలామంది మధ్యతరగతి యువత. వారిలో జ్యోతి మల్హోత్రా అనే యువతి పాకిస్తాన్ గూఢచారి సంస్థలకు కీలకమైన సమా చారం అందించిందన్నది పోలీసుల అభియోగం. సామాజిక మాధ్యమాల సందడి పెరిగాక ఒక కొత్త తరం బయల్దేరింది. విచక్షణా జ్ఞానం లోపించటం, లోతైన సమాచారం లేకుండానే దేనిపైన అయినా అభిప్రాయాలు ఏర్పర్చుకోవటం, ఆధారాలున్నాయా లేదా అనేదాంతో నిమిత్తం లేకుండా సమాచారాన్ని వ్యాప్తిచేయటం, సామాజిక మాధ్యమాలపై మోజున్న యువతరానికి అలవాటుగా మారింది. సెల్‌ఫోన్‌తో దేన్నయినా చిత్రించటం, వెనకా ముందూ ఆలోచించకుండా అందరికీ చేరేయటం రివాజైంది. మనం కూడా ఏదో ఒకటి చేయాలన్న కుతూహలంతో మొదలై, అందరికన్నా ఎక్కువమంది వీక్షకుల్ని ఆకట్టుకోవటం లక్ష్యంగా మారటం, ప్రముఖ వ్యక్తిగా గుర్తింపు పొందటం, ప్రశంసలు, వాటి వెంబడే ఆదాయం మొదలవుతుంది. ఇక ఆ వ్యామోహం నుంచి వెనక్కిరావటం వాళ్లవల్ల కాదు. తాము చేసే పని ఏ మంచికి హాని చేస్తుందో, ఏ చెడును ప్రోత్సహిస్తుందో గ్రహించేంత సామర్థ్యం లేకపోవటం సామాజిక మాధ్యమాల్లో పాపులర్ అయిన అత్యధిక యువతలో కనబడే ప్రాథమిక లక్షణం. ఇలాంటివారిని ఆకట్టుకుని, వీరితో సంబంధ బాంధవ్యాలు నెరపి దగ్గరకావటం పొరుగు దేశ గూఢచార సంస్థలకు సులభం. జ్యోతి మల్హోత్రా విషయంలో జరిగింది అదే. ఆమె తగిన పత్రాలను సమర్పించి ప్రభుత్వానికి తెలిసే విధంగానే పాకిస్తాన్ వెళ్లింది. అక్కడ వేర్వేరు వ్యక్తుల్ని కలిసింది. పాకిస్తాన్ జాతీయ దినోత్సవంలో పాల్గొన్నది. అక్కడున్నవారిని పరిచయం చేసింది. వారితో మాట్లాడించింది. విదేశాలకు పోవటం, అక్కడి ప్రాంతాలను సందర్శించటం, వారితో సంభాషించటం వగైరాలు సహజంగానే సాధారణ వీక్షకులకు ఎంతో ఆసక్తి అనిపిస్తాయి. జ్యోతి నిర్వహించే యూట్యూబ్ చానెల్‌కు దాదాపు 4 లక్షలమంది చందాదార్లుండటం, ఫేస్‌బుక్‌లో 3 లక్షలమందిపైగా ఆమె ఎప్పటికప్పుడు పెట్టే వీడియోలను వీక్షించటం, ఇన్‌స్టాగ్రామ్‌లో దాదాపు లక్షన్నరమంది చూడటం ఇందువల్లే. తమ అరకొర పరిజ్ఞానంతో గంటల తరబడి దేనిపైన అయినా అనర్గళంగా మాట్లాడటం నచ్చటంవల్లే ఇన్నేసి లక్షలమంది వారిని అనుసరిస్తుంటారు. శత్రు దేశాల మధ్య యుద్ధాలు సరిహద్దుల్లోనే జరగవు. అవి కేవలం సైనికుల మధ్యే సాగవు. అనేక రూపాల్లో నిరంతరం కొనసాగుతుంటాయి. కనీసం జ్యోతి ప్రభుత్వానికి తెలిసేవిధంగా పాకిస్తాన్ వెళ్లింది. కానీ చడీచప్పుడూ లేకుండానే శత్రుదేశానికి అత్యంత కీలకమైన సమాచారాన్ని చేరేసేవారుంటారు. పాకిస్తాన్ హైకమిషన్‌లో ఇటీవల వరకూ పనిచేసి బహిష్కరణకు గురైన డానిష్ అనే ఉద్యోగి అడిగిన సమాచారమంతా ఆమె అందించిందని నిఘా వర్గాలంటున్నాయి. ఆ పని చేయటం పర్యవసానంగా తోటి పౌరులే ప్రమాదాల్లో చిక్కుకుంటారని, అది దేశద్రోహమని వారికి అనిపించదు. డబ్బుకు ఆశపడటం ఒక్కటే ఇలాంటి కార్యకలాపాలకు కారణం అనుకోవటానికి లేదు. వేరే దేశానికి చెందినవారు వీడియోలను చూడటం, పొగడ్తలు గుప్పించటం, తమ ప్రాంతాలకొచ్చి అక్కడి విశేషాలను కూడా చూపాలని అడగటం వగైరాలు వారిని ఆకర్షిస్తాయి. తమ ఘనత అంతర్జాతీయ స్థాయికి చేరుకుందన్న భ్రమ వారిని నిలకడగా ఆలోచించనీయదు. గూఢచర్యం కేవలం అవతలి దేశాన్ని నష్టపరచటానికో, చికాకుపరచటానికో పరిమితం కాదు. వారి ఆయుధాగారాల్లో వచ్చి చేరుతున్న రక్షణ సామగ్రి సామర్థ్యం ఏమిటో, ఎక్కడెక్కడ వారి సైనిక స్థావరాలు పనిచేస్తున్నాయో తెలుసుకోవటంతోపాటు పారిశ్రామిక, ఆర్థిక, పరిశోధనారంగాల్లో ఆ దేశం ఏం చేస్తున్నదో సమాచారాన్ని సేకరిస్తుండటం గూఢచారుల పని. పహల్‌గామ్‌లో ఉగ్రదాడి తర్వాత ఎక్కడ మన వైఫల్యం వున్నదో, అందుకు కారణమేమిటో తెలుసుకునే పనిలో ప్రభుత్వం తలమునకలై వుండగా దేశభక్తి పేరిట కొందరు మత విద్వేషాలను రెచ్చగొట్ట జూశారు. ఇప్పుడు పట్టుబడినవారి నేపథ్యం గమనిస్తే ఫలానా మతంవారే దేశద్రోహానికి పాల్పడతారన్నది ఎంత బూటకమో తెలుస్తుంది. శత్రువు కీలకమైన సమాచారాన్ని ఒడుపుగా తస్కరించగలుగుతున్నాడంటే నిస్సందేహంగా అది మన వైఫల్యం. దాన్ని కప్పిపుచ్చి అసత్యాలు ప్రచారం చేయటానికి బదులు, లోపాలను సరిదిద్దుకుని పటిష్టమైన వ్యవస్థలు రూపొందించటం వర్తమాన అవసరం.

## గెలిచింది సైన్యమే..



పాక్‌తో జరిగిన యుద్ధంలో ఎవరు, ఎంత మేరకు నష్టపోయారనే చర్చ జరుగుతున్న వేళ దాయాదిని భారత్ తీవ్రంగా నష్టపరిచినట్టు స్పష్టమైంది. భారత దళాలు సాంకేతికతలో, వైమానిక శక్తిలో ఆధిక్యతను చాటాయి. భవిష్యత్తులో తమపై ఉగ్రదాడి జరిగితే భారీ మూల్యం చెల్లించేలా చేస్తామన్న ప్రధాని నరేంద్ర మోదీ సంకల్పాన్ని మన దళాలు నిరూపించాయి. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా జరిగిన పోరులో భారత్‌కు అంతర్జాతీయంగా ఎందుకు మద్దతు లభించలేదు? పహల్గాం ఉగ్రదాడి తర్వాత వచ్చిన సింపతీ అతి తక్కువ సమయంలోనే ఎందుకు సన్నగిల్లింది? పాక్‌కు చైనా, టర్కీ, అజర్‌బైజాన్‌లు తోడుగా నిలిచినట్టు.. కీలకమైన ఆ నాలుగు రోజుల పాటు ఏ దేశమూ మనకు ఎందుకు మద్దతుగా నిలవలేదు? అణ్వాయుధాలతో పాక్ బెదిరింపులకు దిగినప్పటికీ ఐఎంఎఫ్ మరోసారి బిలియన్ డాలర్ల రుణం ఎందుకు ప్రకటించింది? ఇలాంటి ప్రశ్నలెన్నో ఇప్పుడు దేశవ్యాప్తంగా ఉత్పన్నమవుతున్నాయి. మే 13న కరణ్‌థాపర్‌తో జరిగిన ఇంటర్వ్యూలో మాజీ మంత్రి, సీనియర్ జర్నలిస్టు అరుణ్ శౌరి చెప్పినట్టుగా.. అంతర్జాతీయంగా మన విశ్వసనీయతను భారతీయ మీడియా తీవ్రంగా దెబ్బతీసింది. తత్ఫలితంగా అంతర్జాతీయంగా జరిగిన అభిప్రాయ యుద్ధం (పర్సెప్షన్ వార్)లో మనం ఓడిపోయాం. అరుణ్ శౌరి అభిప్రాయపడినట్టు.. ఓ వర్గం మీడియా (ప్రత్యేకించి న్యూస్ చానళ్లు) 'ఒక దేశానికి వ్యతిరేకంగా నేరం' అన్నట్టుగా రిపోర్టింగ్ చేశాయి. ఉగ్రవాదులు, పాక్, ముస్లింలను ఒకే గాటన కట్టి నాలుగైదు చానళ్లు వాస్తవాన్ని వక్రీకరించి కథనాలను వండివార్చాయి. తద్వారా దేశంలోని రెండు అతిపెద్ద సమాజాల మధ్య సంఘర్షణను మరింతగా పెంచాయి. ఆయా చానళ్ల యాంకర్లు ఉపయోగించిన భాష కూడా అసభ్యకరంగా ఉంది. ఓ చానల్‌లో ఒక వీడియో క్లిప్ ప్రసారమైంది. అందులో తనను తాను రిటైర్డ్ మేజర్‌గా చెప్పుకొన్న ఓ వ్యక్తి.. మన దేశానికి వ్యూహాత్మకంగా ఎంతో కీలకమైన ఓ ఇస్లామిక్ దేశ విదేశాంగ మంత్రిని తీవ్ర పదజాలంతో దూషించారు. ఆయన వాడిన అభ్యంతరకరమైన మాటను సదరు టీవీ స్క్రీన్‌పై చాలాసేపు చూపించారు. ఇది ముమ్మాటికీ విదేశాలతో శత్రుత్వాన్ని సృష్టించడమే. తీవ్ర నేరం కూడా. కానీ, ఆ యాంకర్‌పై ఎలాంటి చర్యలు తీసుకోలేదు. దీని పర్యవసానంగా రెండుమూడు రోజుల తర్వాత సౌదీ అరేబియా, ఖతార్, యూఏఈ లాంటి దేశాలు పాక్‌కు ఐఎంఎఫ్ రుణం మంజూరుకు మద్దతిచ్చాయి. యుద్ధ సమయంలో మీడియా అన్ని పరిమితులను దాటివేసింది. యుద్ధ రిపోర్టింగ్ అబద్ధాలు, యుద్ధోన్మాదంతో నిండిపోయింది. టీవీ చానళ్ల స్టూడియోలు తప్పుడు కథనాల వార్ రూమ్‌లుగా మారిపోయాయి. కల్పిత కథనాలను మీడియా ప్రసారం చేశాయి. గంటగంటకూ తప్పుడు కథనాలను ప్రసారం చేసి గందరగోళం, భయాందోళనలు సృష్టించాయి. వాస్తవాలను ప్రసారం చేసి దేశంలో నెలకొన్న పరిస్థితులను చల్లార్చకుండా.. శాంతి ఒప్పందం జరిగిన వారం తర్వాత కూడా యుద్ధోన్మాదాన్ని కొనసాగించాయి. భారత్‌కు దౌత్యపరంగా ఇబ్బందులు ఎదురవడానికి, అంతర్జాతీయంగా ఒంటరిగా మారడానికి విదేశాంగ శాఖ మంత్రిగా జైశంకర్ విఫలమవడమే ప్రధాన కారణం. అతని దూకుడు, మన కంటే ఉన్నత స్థాయిలోని దేశాలతో మాట్లాడే విధానం, విశ్వగురు ఆశయాలు అంతర్జాతీయ అంశాల్లో మన స్థాయికి సరిపోలవని గుర్తించేందుకు నిరాకరించడం, ప్రజాస్వామ్యాన్ని గుర్తించడంలో అసమర్థత, అవకాశవాదం కలగలిసి.. ప్రపంచ దేశాలు మన రాజకీయాలను, మన విధానాలను అనుమానించడానికి, మన నుంచి దూరం కావడానికి దారితీశాయి. మన పొరుగు దేశాల్లోనూ మనకు మిత్రులు లేరని పాకిస్థాన్ యుద్ధం స్పష్టం చేసింది. ప్రపంచం ఇలాంటి ఘటనలను గమనించి భారతదేశం నుంచి దూరంగా ఉండాలని నిర్ణయించుకున్నది. ఈ నేపథ్యంలోనే ఉగ్రవాదం అనే ప్రధాన కారణం వెనక్కి వెళ్లిపోయి.. హిందూ భారత్ వర్సెస్ ఇస్లామిక్ పాకిస్థాన్ అనే నెరేటివ్ తెరపైకి వచ్చింది. రాజకీయ, మీడియా వైఫల్యాల వల్ల యుద్ధభూమిలో మన సైనికులు సాధించిన విజయాలు వృథా అయ్యాయి. అవకాశవాదం, మానవ హక్కుల అణచివేత, విద్వేషం, మత జాతీయవాదంలో కూరుకుపోయిన దేశం.. నైతికంగా ఉన్నత స్థానాన్ని, అంతర్జాతీయ మద్దతును ఆశించడం కుదరదు. దీని కోసం కాదు మన సైనికులు పోరాడింది. మన సైనికులు గెలిచారు, కానీ ఒక దేశంగా మనం వారిని తీవ్రంగా నిరాశపరిచాం.

## కాళేశ్వరంపై ఇంత కంటగింపా?



కాళేశ్వరం ప్రాజెక్టు తెలంగాణకు జీవధార. దేశంలో ఏ ప్రాజెక్టు తీసుకున్నా లోపాలు తలెత్తడం సహజం. వాటిని సరిదిద్దుతూ ముందుకువెళ్లాలి. తద్వారా సాగు, తాగునీటి ఫలాలు అందుతాయి. ప్రపంచంలో అనేక నీటిపారుదల ప్రాజెక్టుల విషయంలో ఇలాగే జరుగుతున్నది. ప్రాజెక్టులు ప్రారంభించిన పదేండ్లలోపు మరమ్మతులకు గురవడం సాధారణ విషయం. చిన్న సర్దుబాట్ల నుంచి గణనీయమైన మరమ్మతులు రావడం సహజమే. నేల కోత, నిర్మాణ, కాలక్రమేణా తలెత్తే సమస్యల కారణంగా ఈ మరమ్మతులు అవసరమవుతాయి. తెలంగాణకు ఎత్తిపోతల పథకాలు తప్ప మరో మార్గం లేదు. అసెంబ్లీ ఎన్నికలకు కొన్ని రోజుల ముందు మేడిగడ్డ బ్యారేజీలోని ఏడో బ్లాకులో ఒక పియర్ (పిల్లర్) కుంగిన విషయాన్ని నాటి ప్రభుత్వాన్ని రాజకీయంగా దెబ్బతీసేందుకు అప్పటి ప్రతిపక్షాలు వాడుకున్నాయి. ఏ ప్రభుత్వమైనా ప్రజల ప్రయోజనాల కోసమే పనిచేయాలి. కానీ, కొత్తగా ఏర్పడ్డ రాష్ట్ర ప్రభుత్వం ప్రాజెక్టుకు మరమ్మతులు చేయకుండా తాత్సారం చేస్తూ ప్రజల ప్రయోజనాలతో ఆటలాడుతున్నది. మేడిగడ్డ పిల్లర్ కుంగింది. కానీ సుందిళ్ల, అన్నారం, బాగానే ఉన్నాయి కదా, వాటిని నింపి రైతులకు నీళ్లు ఎందుకు ఇవ్వడం లేదని సాగునీటిరంగ నిపుణులు ప్రశ్నిస్తున్నారు. మేడిగడ్డ లోపాన్ని కారణంగా చూపెట్టి నీటిని ఎత్తిపోయకుండా 18 నెలలుగా ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడంతో ఈ ఏడాది ఎండాకాలంలో తాగు, సాగునీటి కష్టాలు తలెత్తాయి. చేతికొచ్చిన పంటలు ఎండిపోయాయి. అసెంబ్లీ ఎన్నికల సమయంలో పిల్లర్ కుంగుబాటుకు సరైన కారణాలు తెలుసుకోకుండానే మధ్యంతర నివేదిక ఇచ్చిన నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ (ఎన్డీఎస్ఏ) పూర్తి నివేదిక ఇవ్వడానికి తీవ్ర కాలయాపన చేసింది. ఇటీవల ఎన్డీఎస్ఏ నివేదికలోనూ ఎక్కడా బ్యారేజీలు పనికిరావని లేదు. కానీ, ప్రభుత్వమే అలా ప్రచారం చేస్తున్నదనే ఆరోపణలు వినవస్తున్నాయి. కాళేశ్వరంపై ఎన్నికల వేళ ఒక వర్గం చేసిన విష ప్రచారాన్నే ఇప్పటికీ కొనసాగిస్తున్నది. కాళేశ్వరం విషయంలో ఒక రకంగా, ఇతర ప్రాజెక్టుల విషయంలో మరో రకంగా వ్యవహరిస్తూ జాతీయ పార్టీలు ద్వంద్వ వైఖరిని అవలంబిస్తున్నాయనే విమర్శ ఉన్నది. ఎందుకంటే ఎస్ఎల్‌బీసీ ప్రమాదం జరిగినప్పుడు, సుంకిశాల రిటైనింగ్ వాల్ కూలినప్పుడు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఖరిని చూస్తే ఇది స్పష్టమవుతుంది. మేడిగడ్డ నిర్మాణం లోపభూయిష్టమని, డిజైన్లు సరిగ్గా లేవని, అక్రమాలు జరిగాయని ఆరోపిస్తూ రాష్ట్ర ప్రభుత్వం విజిలెన్స్ ఎంక్వైరీకి ఆదేశించింది. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలపై జ్యుడీషియల్ ఎంక్వైరీ కూడా కొనసాగుతున్నది. ఈ నేపథ్యంలో ఎస్-ఎల్‌బీసీ, సుంకిశాల రిటైనింగ్ వాల్ ప్రమాదాలపై ఎందుకు ఎంక్వైరీకి ఆదేశించడం లేదని పౌర సమాజం ప్రశ్నిస్తున్నది. కాళేశ్వరం ప్రాజెక్టుపై ప్రజాభిప్రాయాలను కమిషన్ కోరినప్పుడు.. ఎన్డీఎస్ఏ నివేదిక త్వరగా వచ్చేలా, ఈ లోగా దెబ్బతిన్న పియర్‌కు మరమ్మతులు చేసి, రైతులకు సాగు నీరు ఇవ్వాలని తెలంగాణ వికాస సమితితోపాటు మరికొంత మంది జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్‌కు విన్నవించారు. ఆ అభ్యర్థనలను పరిశీలించినట్టే కనిపించడం లేదు. 2020-2023 వరకు ప్రతి యాసంగి సీజన్‌లో లోయర్ మానేరు డ్యాం దిగువన ఉన్న శ్రీరాం సాగర్ ప్రాజెక్టు స్టేజీ-1, స్టేజీ- 2 ఆయకట్టు 10 లక్షలకు పైగా ఎకరాలకు సాగునీటి భరోసానిచ్చింది కాళేశ్వరం ప్రాజెక్టు. డిసెంబర్ నుంచి మార్చి నెలాఖరు వరకు కాకతీయ కాలువ నిండుకుండలా కనిపించడం రైతుల అనుభవంలో ఉన్నది. మేడిగడ్డ నుంచి అన్నారం, సుందిళ్ల, ఎల్లంపల్లి, మిడ్ మానేరు మీదుగా కాళేశ్వరం నీళ్లు లోయర్ మానేరును దాటుకొని వందలాది కిలోమీటర్లు పరుగులు పెట్టాయి. దాని ఫలితంగానే వరి ఉత్పత్తిలో గత రికార్డులను తెలంగాణ అధిగమించింది. కానీ, కాళేశ్వరంపై ఆరోపణలు చేస్తున్న రేవంత్ సర్కార్ ఆ ప్రాజెక్టుతో పని లేకుండానే ఎస్సారెస్పీ స్టేజీ- 1, స్టేజీ- 2 ఆయ కట్టుకు పూర్తిస్థాయిలో నీళ్లు ఇస్తామని చెప్పి పంటలు చేతికొచ్చే ముందు చేతు లెత్తేసింది. ప్రభుత్వమే ప్రజల పక్షాన చొరవ తీసుకొని సత్వరమే మరమ్మతులు పూర్తిచేసి రాబోయే సీజన్‌లోనైనా పంట పొలాలకు నీళ్లు ఇవ్వాలి. ఎన్డీఎస్ఏ నివేదిక ప్రకారం భూ సాంకేతిక, భూ భౌతిక పరిశోధనలు చేసేందుకు కనీసం రెండేండ్ల సమయం పడుతుంది. ఆ తర్వాత నివేదిక రూపొందించేందుకు ఆరు నెలలు, అనంతరం మరమ్మతులు చేసేందుకు మరికొంత సమయం పడుతుంది. ఈ లెక్కన రాబోయే మూడేండ్ల పాటు కాళేశ్వరం నీటిని వినియోగించుకునే అవకాశం లేదు. పరిశోధనలు, నివేదిక, మరమ్మతులకు ఎంత సమయం పడుతుందనే విషయమై ప్రభుత్వానికి ఒక అంచనా ఉన్నదా? ఉద్దేశపూర్వకంగానే మూడేండ్ల పాటు తెలంగాణను ఎండబెట్టాలని సర్కారు నిర్ణయించిందా? అనే అనుమానాలు కలుగుతున్నాయి. ఆరున్నర దశాబ్దాల పాటు గోదావరి జలాలను సముద్రంపాలు, ఆంధ్రాపాలు చేసినట్టుగానే.. ఈ ప్రభుత్వం ఉన్నంతకాలం గోదావరి నీటిని వారికే మలపదలుచుకున్నట్టు కనిపిస్తున్నది. కాళేశ్వ రంలోని మూడు బ్యారేజీల నిర్మాణ పనులు 2016లో ప్రారంభమై 2019లో పూర్తయ్యా యి. అంటే బ్యారేజీల నిర్మాణానికి పట్టిన కాలం మూడేండ్లు. కానీ, మూడు పిల్లర్లను పునరుద్ధరించడానికి ప్రభుత్వం ఐదేండ్ల సమయం తీసుకుంటుండటం హాస్యాస్పదం.

# గ్యాస్ నీటి పైప్ లైన్ల నిర్మాణం లో

# కాంట్రాక్టర్ నిర్లక్ష్యం కాంట్రాక్టర్

కొమ్ముకాస్తున్న అధికార యంత్రాంగం

యుద్ధ ప్రాతిపదికపై పైపులైన్ పనులు పూర్తి చేయాలని (సిపిఐ) డిమాండ్ .



వరదయ్య పాలెం మే 26, వరదయ్యపాలెం మండల కేంద్రంలో కాకినాడ నుండి శ్రీ సిటీకి గ్యాస్ పైప్ లైన్ కండలేరు నుండి శ్రీ సిటీకి నీటి పైపులైను యుద్ధ ప్రాతిపదికపై పూర్తి చేయాలని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో వరదయ్యపాలెం మండల తహసీల్దార్ కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమం జరిగింది ఈ సందర్భంగా నియోజకవర్గ కార్యదర్శి అంబాకం చిన్ని రాజ్ మాట్లాడుతూ అట్లాంటిక్ గల్ఫ్ పి వ్రతం అనే కంపెనీ వేలాదికోట్లతో టెండర్ పా డుకోవడం జరిగింది ఈ పనులు వరదయ్యపాలెం మండల కేంద్రంలో సుమారు రెండు నెలల నుంచి జరుగుతూ ఉన్నాయి కాంట్రాక్టర్ నిర్లక్ష్యం వల్ల మండల కేంద్రం జనావాసాల మధ్య జరుగుతున్న పనులను యుద్

# భక్తిశ్రద్ధలతో వైభవంగా

## కోటలో శ్రీ సత్యమ్మ తల్లిగంగ జాతర.



పీలేరు : వాల్మీకిపురం మండలం గండబోయినపల్లి కోటలో శ్రీ సత్యమ్మ తల్లి గంగ జాతర ఆది,సోమవారం భక్తిశ్రద్ధలతో అంగరంగ వైభవంగా నిర్వహించారు.ఆదివారం ఉదయంఅభిషేకము కుంకుమార్చన మహానివేదన ప్రత్యేక అలంకరణ.ఆలయకమిటీ అధ్యక్షులు పులి సత్యనారాయణ రెడ్డికుటుంబ సమేతంగా స్వగృహంనుంచిమేళా తాళాలు డప్పువాయి ధ్యాలు బాణాసంచాలు కాలుస్తూ అశేషభక్త జనవాహినమధ్య అమ్మవారికి శేష వస్త్రాలుసమర్పించారు. సంప్రదాయం ప్రకారం శాలివాహనుల ఇంటి నుండిఅమ్మ వారిని తయారుచేసినడివీధిన నిలిపి ప్రత్యేక పూజలుచేసి గ్రామ పురవీధులలో ఊరేగింపుచేశారు. గండబోయినపల్లి గ్రామం నుండికాక ఇతర గ్రామాలనుండిఅధిక సంఖ్యలోమహిళా మణులు దీయి బాణాలు అమ్మ వారికి సమర్పించారు.ఆశాధీల రంగం



అమ్మవారుపూనకం తో భవిష్యవాణి చెప్పారు. గంగమ్మ తల్లి దగ్గర గావు కూడు కార్యక్రమం నిర్వహిస్తారు. అనంతరం గంగమ్మ తల్లిని ఊరు పొలిమేరు దాటిస్తారు. గంగజాతరకు ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి ప్రత్యేక ఆహ్వానితులుగా శ్రీ సత్యమ్మ తల్లి ఆలయానికి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు అంతకమునకు ఆలయ కమిటీ అధ్యక్షులు పులి సత్యనారాయణ రెడ్డి ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యేకి పూర్ణకుంభంతో స్వాగతం పలికి అమ్మవారికి వస్త్రాలు సమర్పించారు. ఆలయంలో దర్శనం చేయించి ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం ఆలయ అధ్యక్షుడు పులి సత్యనారాయణ రెడ్డి ఏర్పాటు చేసిన విందులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పులి సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ ఈ సంవత్సరం శ్రీ సత్యమ్మ తల్లి గంగ జాతర అంగరంగ వైభవంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించడానికి ఆలయ కమిటీ సభ్యులు గండబోయినపల్లి గ్రామ ప్రజలు ఐకమత్యంతో సంపూర్ణ సహకారం అందించారని అమ్మ వారి ఆశీస్సులు ఆశీర్వాదాలు వల్ల ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంతంగా గంగజాతర ముగిసిందని ఈ జాతర విజయవంతం కావడానికి సహకరించిన అందరికీ ధన్యవాదాలు తెలియజేస్తున్నాం అన్నారు.

# మహానాడును విజయవంతంచేద్దాం

# .శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి .



ఆత్మకూరు : ఆత్మకూరు ( 26 మే) : తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు స్వర్గీయ నందమూరి తారక రామారావు జన్మదినాన్ని పురస్కరించుకుని తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా నిర్వహించుకునే మహానాడును విజయవంతం చేద్దామని శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి పిలుపునిచ్చారు. ఈమేరకు సోమవారం ఆత్మకూరు పట్టణంలోని టీడీపీ నియోజకవర్గ కార్యాలయంలో ప్రత్యేక పరిశీలకుడు విజయనగరం జోన్ ఏపీఎస్ ఆర్టీసీ చైర్మన్ దన్ను దొర మరియు పలువురు ముఖ్య నాయకులతో చర్చించారు. ప్రతి గ్రామం నుంచి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు కడపలో జరిగే మహానాడుకు అధిక సంఖ్యలో తరలిరావాలని కోరారు.

# మత సామరస్యం, దేశ సమగ్రత

# పరిరక్షణ కోసం దేశ ప్రజలు,

## యువత ముందుకు రావాలి .



ఆత్మకూరు : ఆత్మకూరు : ఉగ్రవాదం మతోన్మాదం అనేవి ఏ ఒక్క కులానికి మతానికి సంబంధించినవి కాదని వీటిని రూపుమాపడానికి ప్రజలంతా ఐక్యంగా పోరాడాల్సిన అవసరం ఉందని సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కే ప్రభాకర్ రెడ్డి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వి.యేసు రత్నం, నర్సింహ నాయక్, కృషి పండ్ల తోటల సంఘం అధ్యక్షులు మహబూబ్ బాషా లు అన్నారు. సోమవారం పట్టణంలోని స్థానిక తెరిసా కాలేజ్ నందు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో మతసామరస్యం వర్ధిల్లాలి దేశ సమైక్యత సమగ్రత కోసం పాటుపడాలని నినాదంతో సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పహల్గాం ఘటనలో 26 మందిని బలిగొన్న ఉగ్రవాదులను పట్టుకోవడంలో మోడీ ప్రభుత్వం విఫలమైందని ఆపరేషన్ సింధూరం పేరుతో పాకిస్థాన్పై దాడి ప్రారంభించిన మోడీ ప్రభుత్వం అమెరికా అధ్యక్షుడు ట్రంపు ఆదేశాలతో కాల్పుల విరమణ చేయడం ఎంతవరకు సమంజసం అని అన్నారు. 370 ఆర్టికల్ రద్దు చేసిన కాశ్మీర్ సమస్యను పరిష్కరించలేక పోయిందని అన్నారు. ఉగ్రవాద దాడిలో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబ సభ్యులకు అక్కడి ముస్లింలే ఆశ్రయం కల్పించి వారు తమ తమ స్వస్థలాలకు వెళ్లడానికి తోడ్పడ్డారని గుర్తు చేశారు. భారతదేశ యువకులకు అమెరికా సంకెళ్లు వేసి సైనిక విమానంలో దేశానికి పంపించిన మోడీ మాట్లాడలేదన్నారు. యువకులను సొంత విమానాల్లో ఆయా దేశాలకు తీసుకెళ్లాయని తెలిపారు. ఈ రకమైన పాలనను ఎండగట్టి దేశంలో సోషలిజం స్థాపించడానికి కమ్యూనిస్టు పార్టీ ఒకటే ప్రత్యామ్నాయమని స్పష్టం చేశారు దేశ సమైక్యత సమగ్రత కోసం నిజాయితీగా నిలబడేది ఎర్రజెండా మాత్రమే అన్నారు. ఈ కార్యక్రమంలో వాకిటి పేట కౌలు రైతు సంఘం అధ్యక్షులు అశ్రఫ్ వలి, శ్రీనివాసులు, సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు ఏం. రజాక్ పట్టణ కార్యదర్శి ఏ. రణధీర్, పట్టణ నాయకులు డి రామ్ నాయక్, ఏ సురేంద్ర, జి నాగేశ్వరరావు, వీరన్న, కొత్తపల్లి మండల కార్యదర్శి ఎన్ స్వాములు, ఆత్మకూరు మండల నాయకులు చందా వారి వెంకటేశ్వర్లు, మా భాష, సంజీవ రాయుడు, దాసు, కిరణ్, పాలశివుడు,తుమ్మలూరు శివకుమార్,

# మరుగునీరు నీరు ఆగకుండా కాలువలను

# శుభ్రం చేయించిన సర్పంచ్ చాముండేశ్వరి





ఆలూరు : ఆలూరు నియోజకవర్గం హొలగుంద మండలం ఎల్లార్తి గ్రామం గ్రామ సర్పంచ్ కురువ చాముండిశ్వరి ఆధ్వర్యంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యాక్షుడు యస్ కె గిరి మాట్లాడుతూ గ్రామం లో బస్ స్టాండ్ నుంచి కమన్ దగ్గర వరుకు వర్షం కు పేరుకోపోయన మట్టి జెసిబి తో క్లిన్ చేపించి గ్రామం లో ఎక్కడ కూడ చెత్త చెదారం లేకుండా ఉండాలి. గ్రామం లో ప్రతి ఇంటి దగ్గర అందరూ క్లిన్ పెట్టుకోవాలి. అదేవిదంగా ప్రజలు వర్షం కాలం లో ఉరుములు మెరుపులు ఎక్కవగా పడుతున్నాయి. పొలం లో చెట్టు దగ్గర ఉండకూడదు అన్నారు.

# శ్రీసిటీని సందర్శించిన థాయిలాండ్ కాన్సుల్ జనరల్

## పెట్టుబడి అవకాశాల పరిశీలన



శ్రీసిటీ, **రాయలసీమ న్యూస్ మే 26 :** చెన్నైలోని రాయల్ థాయ్ కాన్సుల్ జనరల్ రాచా అరిబార్గ్ సోమవారం శ్రీసిటీని సందర్శించారు. తన భార్య నరఫాన్ అరిబార్గ్, కాన్సుల్ పిన్‌పాంగ్ చౌవాచాటాతో కలసి రెండు రోజుల పర్యటనకు విచ్చేసిన ఆయనకు శ్రీసిటీ ప్రెసిడెంట్ (ఆపరేషన్స్) సతీష్ కామత్ సాదర స్వాగతం పలికారు. ఈ సందర్భంగా శ్రీసిటీ అసిస్టెంట్ వైస్ ప్రెసిడెంట్ (బిజినెస్ డెవలప్‌మెంట్) బోడ్గన్ జార్జ్ శ్రీసిటీలోని థాయిలాండ్ పరిశ్రమ రాక్‌వర్త్ స్థాపన, ప్రస్థానాన్ని కాన్సుల్ జనరల్ బృందం దృష్టికి తెచ్చారు. శ్రీసిటీ ప్రగతి, ప్రత్యేకతలు, అంతర్జాతీయ మౌలిక సదుపాయాలు, పారిశ్రామిక అనుకూల వాతావరణం మరియు వ్యాపార ప్రయోజనాలను వారికి వివరించారు. అలాగే రాష్ట్ర పారిశ్రామిక విధానం, తద్వారా నిర్మితమవుతున్న బలమైన తయారీ పర్యావరణ వ్యవస్థ గురించి కూడా వివరించారు. థాయిలాండ్ వ్యాపార ప్రతినిధులు శ్రీసిటీలోని వ్యాపార అవకాశాలను వీక్షించేలా చొరవ చూపాలని కాన్సుల్ జనరల్‌ను కోరారు. భారత్-థాయ్‌లాండ్ వ్యాపార సంబంధాలను పెంపొందించడంలో ఈ సందర్శన కీలక పాత్ర పోషిస్తుందన్న శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి, దేశంలో మరిన్ని థాయ్ కంపెనీల రాకకు ఇది దోహద పడుతుందని తన ప్రకటనలో ఆశాభావం వ్యక్తం చేశారు. దేశంలోని బలమైన పారిశ్రామిక పర్యావరణ వ్యవస్థకు ప్రతిబింబంగా శ్రీసిటీని అభివర్ణించిన ఆయన, రెండు దేశాల మధ్య ఆర్థిక భాగస్వామ్యాన్ని మరింతగా పెంచడంలో శ్రీసిటీ అర్థవంతమైన పాత్ర పోషిస్తుందన్నారు. శ్రీసిటీ వేగవంతమైన అభివృద్ధి, ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలను అభినందించిన అరిబార్గ్, దీనిని ప్రపంచ పెట్టుబడులకు అనువైన అభివృద్ధి కేంద్రంగా వ్యాఖ్యానించారు. ఇక్కడ నెలకొన్న పెట్టుబడిదారుల అనుకూల వాతావరణం థాయ్ పారిశ్రామికవేత్తలను విశేషంగా ఆకర్షిస్తాయని అభిప్రాయపడ్డారు. భారతదేశంలో అవకాశాలను అన్వేషిస్తున్న థాయ్ వ్యాపారవేత్తలకు తప్పక శ్రీసిటీని సిఫార్సు చేస్తానని పేర్కొన్నారు. మొదటి రోజు పర్యటనలో శ్రీసిటీ అధికారులతో చర్చలు, పారిశ్రామికవాడ పరిసరాల వీక్షణతో పాటు స్థానిక రాక్‌వర్త్, మోండెలెజ్ పరిశ్రమలను ఆయన సందర్శించారు. కంపెనీ

# రాష్ట్రంలోని జర్నలిస్టుల సమస్యలపై పోరాటం ...

ఏపీ ఎంఎఫ్ వ్యవస్థాపకులు ఢిల్లీ బాబు రెడ్డి

జర్నలిస్టుల ఇళ్ల స్థలాకోసం కృషి.....

ఘనంగా ఏపీ ఎమ్ ఎఫ్ 6వ వార్షికోత్సవం.....



రేణిగుంట **రాయలసీమ న్యూస్ మే 26 :** ఆంధ్రప్రదేశ్ మీడియా ఫెడరేషన్ ఆధ్వర్యంలో రాష్ట్రంలోని జర్నలిస్టుల సమస్యలపై నిరంతరం పోరాడుతామని ఆంధ్రప్రదేశ్ మీడియా ఫెడరేషన్ వ్యవస్థాపకులు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఢిల్లీ బాబు రెడ్డి ఉద్ఘాటించారు. ఆదివారం తిరుపతి జిల్లా 6వ వార్షికోత్సవం మంగళం రోడ్ లోని బాలాజీ మెడికల్ అండ్ కెమిస్ట్ డ్రగ్స్ అసోసియేషన్ భవనంలో ఆంధ్రప్రదేశ్ మీడియా ఫెడరేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు ఢిల్లీ బాబు రెడ్డి ఆధ్వర్యంలో సురేందర్ రెడ్డి అధ్యక్షతన రాష్ట్ర జిల్లా కార్యవర్గ సభ్యులతో నగరంలోని ముఖ్య అతిధుల వేదికగా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏపీఎంఎఫ్ వ్యవస్థాపకులు ఢిల్లీ బాబు రెడ్డి మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యలపై నిరంతర పోరాటానికి ఆంధ్రప్రదేశ్ మీడియా ఫెడరేషన్ కృషి చేస్తుందన్నారు. జర్నలిస్టుల రైలు పాసుల గురించి రైల్వే మంత్రితో మాట్లాడినట్లు ఆయన తెలిపారు. జాతీయ రహదారులపై టోల్గేట్లలో జర్నలిస్టుల వాహనాల పాసుల కోసం సంబంధిత శాఖల అధికారులతో మాట్లాడినట్లు అయిన తెలిపారు. అక్రిడేషన్ మంజూరులో జర్నలిస్టులకు న్యాయం జరిగేలా చూస్తానని అన్నారు. బిజెపి నేత నవీన్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా జర్నలిస్టుల పాత్ర అభినందనీయమని అన్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న వివిధ రకాల సమస్యలను ఎప్పటికప్పుడు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించడంలో మీడియా జర్నలిస్టులు కీలక పాత్ర పోషిస్తున్నారని కొనియాడారు. బతకలేని వాడు బడిపంతులు అన్న పాత సామెత పోయి నేడు బతకలేని వాడు జర్నలిస్టు అన్న చందంగా మారడం బాధాకరమన్నారు. మేయర్ శిరీష మాట్లాడుతూ జర్నలిస్టుల మీటింగ్ రావడం ఆనందంగా ఉందన్నారు. కత్తి కన్నా కలం గొప్పదన్నారు. జర్నలిస్టులకు ఎన్ని సమస్యలు ఉన్నా సమాజం పట్ల నిబద్ధతతో తమకున్న అపారమైనటువంటి అనుభవంతో సమాజంలోని రుగ్మతలను ప్రజలు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలను తమ సొంత సమస్యలుగా భావించి పరిష్కారానికి కృషి చేస్తున్నారన్నారు. టిటిడి బోర్డు మెంబర్ భాను ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ జర్నలిస్టుల రైల్వే పాస్ విషయమై రైల్వే మంత్రిత్వ శాఖతో మాట్లాడతానన్నారు. ఎమ్మెల్సీ డాక్టర్ సిపాయి సుబ్రమణ్యం మాట్లాడుతూ ప్రభుత్వాలు పాలకులు మారినా జర్నలిస్టుల తలరాతలు మారకపోవడం శోచనీయమన్నారు. పాత్రికేయ రంగంలో పనిచేసే జర్నలిస్టులందరికీ ప్రభుత్వ గుర్తింపు అక్రిడేషన్ తో పాటు రేషన్ కార్డు,ఇంటి స్థలాలు ఇవ్వాల్సిన బాధ్యత పాలకులపై ఉందన్నారు. రష్ ఆసుపత్రిలో జర్నలిస్ట్ ఆసుపత్రిగా సేవలందిస్తున్నామని ఆనంద వ్యక్తం చేశారు. అన్నా అనిత మాట్లాడుతూ జర్నలిస్టుల సంక్షేపానికి కృషి చేస్తానన్నారు. అనంతరం సీనియర్ జర్నలిస్టు రామాపురం రాజేంద్ర, రేణిగుంట వార్త రిపోర్టర్ వరప్రసాద్, ఏర్పేడు ఆంధ్రప్రభ రిపోర్టర్ హరిబాబు, శ్రీకాళహస్తి నియోజకవర్గం ఆంధ్రప్రభ ఇంచార్జ్ శివమూర్తి, తిరుపాల్, సత్యవేడు రామచంద్రయ్య జిల్లాలోని సీనియర్ జర్నలిస్టులను కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి జ్ఞాపికను అందజేసి శాలువాతో సన్మానించి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి చంద్రగిరి ఇంచార్జ్ మేడసాని పురుషోత్తమ నాయుడు, జోష్ ప్రాపర్టీస్ ఎండి డాక్టర్ ఈశ్వర్ ప్రకాష్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు యార్లపల్లి గోపి, ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ వైస్ ప్రెసిడెంట్ చెల్లుబోయిన శ్రీనివాసులు, యూనియన్ రాష్ట్ర కోఆర్డినేటర్ బోళ్ళ సతీష్, రాష్ట్ర సీనియర్ నాయకులు కల్లుపల్లి సురేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# చెంచు గిరిజనుల సమస్యలు పరిష్కరిస్తాం

## - జిల్లా కలెక్టర్ చెంచులకు హామీ



నంద్యాల : నంద్యాల జిల్లాలో. ప్రజాస్పందన కార్యక్రమం సందర్భంగా రాజకుమారి. కొమరం భీమ్ ఆదివాసి చెంచు గిరిజన సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులు వై ఆశీర్వాదం. చెంచుల సమస్యల మీదఆమె కలిసి వినతి పత్రం ఇచ్చి ఆమెతో మాట్లాడుతూ సుండి పెంట గ్రామంలో రాజీవ్ చెంచు కాలనీ లో దాదాపు 22 కుటుంబాలు చెంచు గిరిజనులు గత 6ఏళ్లుగా ఇక్కడ నివాసం ఉంటున్నారు. గత 20 ఏళ్ల క్రితం ఇళ్ల నిర్మాణం అప్పట్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఐటీడీ నుండి ఇళ్ల నిర్మాణం చేపట్టడం జరిగింది. అయితే చెంచుల నివాసం ఉంటున్న ఇల్లని స్లాబులు గోడలు పగిలిపోయి పూర్తిగా ఇల్లు కారుతున్నవి. ఇదిలా ఉంటే చెంచు కుటుంబాలు ఎక్కువగా పెరడం వలన స్థలము తక్కువగా ఉండటం వలన ఇల్ల నిర్మాణం చేపట్టనికి ఇబ్బందికరంగా ఉన్నది. కావున తమరు పెద్దమనసుతో చెంచు గిరిజన కుటుంబ. ఇళ్ల స్థలాలు కేటాయించి కొత్త ఇల్ల నిర్మాణం చేపట్టాలని.. జిల్లా కలెక్టర్చెంచు గిరిజన సమస్యలపై శ్రీశైలం ఐటీడీఏ పీవో వెంకట శివప్రసాద్ తో ఫోన్లో మాట్లాడి చెంచుల సమస్యలను. పురస్కరింపబడులా చూడాలని చెప్పటం జరిగింది ఆమెను కలిసిన వారిలో. స్థానిక చెంచు గిరిజన మహిళలు మూగమ్మ.గురవమ్మ.. వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు

# జిల్లా వ్యాప్తంగా ఈనెల 27 న జరిగే మోడల్

# మెగా డీఎస్సీ పరీక్షను జయప్రదం చేయాలి



కడప : : వెంకట సాయి కోచింగ్ సెంటర్లో మెగా డీఎస్సీ పోస్టర్ ను ఆవిష్కరిస్తున్న శ్రీ వెంకట సాయి కోచింగ్ సెంటర్ డైరెక్టర్ దామోదర్ రెడ్డి, ఆర్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు డి.ఎం. ఓబులేసు యాదవ్ ఆవిష్కరించారు జిల్లావ్యాప్తంగా ఆర్ఎస్ఎఫ్ నేతృత్వంలో మోడల్ మెగా డీఎస్సీ పరీక్ష నిర్వహి స్తున్నామని డీఎస్సీ అభ్యర్థులు సద్వినియోగం చేసుకోవాలని ఆర్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు డీఎం ఓబులేసు యాదవ్ తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మోడల్ మెగా డీఎస్సీ పరీక్ష నిర్వహిస్తున్నామని అన్నారు. పరీక్ష



ఎస్జీటీ అభ్యంతులకు మాత్రమేనని అన్నారు. ఆర్ఎస్ఎఫ్ అనేక పోరాటాల ఫలితంగా రాష్ట్రంలో డీఎస్సీ నోటిఫికేషన్ సాధించడం జరిగిందని తెలిపారు. ఈ క్రమంలో ఆర్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో మోడల్ డీఎస్సీ నిర్వహిస్తున్నామని అన్నారు. మోడల్ డీఎస్సీ పేపర్ ను ప్రముఖ విద్యావేత్తలు తయారుచేయబడుతుందని అన్నారు. రాబోవు డీఎస్సీ పరీక్షకు ఈ మోడల్ పరీక్ష ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. ఎస్జీటీ అభ్యర్థులకు మాత్రమే పరీక్ష నిర్వహిస్తున్నామని అభ్యర్థులు గమనించాలని తెలిపారు. జిల్లాలో ఎంట్రీ ఫీజు 50 రూపాయలు ఉందన్నారు జిల్లాలోని అభ్యర్థులు ఆర్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహించే మోడల్ డీఎస్సీ పరీక్ష ను మధ్యాహ్నం 2 గంటల నుండి 5 గంటల వరకు జరుగుతుంది సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. కడపలో సంప్రదించాల్సిన నెంబరు 8639919308 నెంబర్లకు ఫోన్ చేసి పేర్లు నమోదు చేసుకోవాలని అన్నారు. అలాగే కడప లో వెంకటసాయి కోచింగ్ సెంటర్లో, యూటిఎఫ్ భవన్ నందు కూడా పేర్లు నమోదు చేసుకోవచ్చని అన్నారు ఈ రెండు సెంటర్స్ లో పరీక్ష జరుగుతుంది అలాగే జమ్మలమడుగు సంప్రదించాల్సిన నెంబరు 8886238055 నెంబర్లకు ఫోన్ చేసి పేర్లు నమోదు చేసుకోవాలని అన్నారు. వివేకానంద జూనియర్ కాలేజీ లో పరీక్షా కేంద్రం కూడా అక్కడే ఉంటుందన్నారు. మరియు ప్రొద్దుటూరులో సంప్రదించాల్సిన నెంబరు లు7036695591 నెంబర్లకు ఫోన్ చేసి పేర్లు నమోదు చేసుకోవాలని అన్నారు. సృజన్ కోచింగ్ సెంటర్లో కూడా పేర్లు నమోదు చేసుకోవచ్చని పరీక్షా కేంద్రం కూడా అక్కడే ఉంటుందన్నారు.

# బిజెపి జీ పాలెం తేజోవతి

# ఆధ్వర్యంలో ఘనంగా తిరంగా ర్యాలీ




రేణిగుంట, : రాష్ట్ర వన్నెకుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ జి పాలెం తేజోవతి ఆధ్వర్యంలో తిరంగా ర్యాలీనీ పట్టణంలో ఘనంగా నిర్వహించారు. పెహల్గాం ఉగ్రదాడికి సమాధానంగా చేపట్టిన ఆపరేషన్ సింధూర్ విజయోత్సవం సందర్భంగా భారత దేశంలోని సైన్యానికి మద్దతుగా రేణిగుంట పట్టణంలో రాష్ట్ర వన్నెకుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ జీపాలెం తేజోవతి ఆధ్వర్యంలో తిరంగా ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్టీలకు అతీతంగా రాజకీయ ప్రముఖులందరూ పాల్గొని జై జవాన్ జై జై జవాన్ అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర నాయకులు చంద్రశేఖర్ రెడ్డి, బిఎంఎస్ రాష్ట్ర కార్యదర్శి సీనప్ప, టిడిపి రాష్ట్ర లీగల్ సెల్, క్రిస్టియన్ సెల్ కార్యదర్సులు ఉదయ్ కుమార్ రెడ్డి రవి, మండల టీడీపీ పార్టీ ఉపాధ్యక్షులు సూరి, మాజీ మండల అధ్యక్షులు కాంగ్రెస్ సీనియర్ నాయకులు రావణ, రేణిగుంట ఆటో యూనియన్ సభ్యులు బిజెపి నాయకులు జిపాలెం కృష్ణారెడ్డి, కరుణాకర్ రెడ్డి, పవన్ సింగ్, శ్రీనివాస, రాజశేఖర్, అపర్ణ, వేలు, జగన్మోహన్ రెడ్డి, మహేంద్ర రెడ్డి, బాలాజీ తదితరులు పాల్గొన్నారు

# విచారణ జరిపి చట్టపరంగా న్యాయం చేస్తాం ...



కర్నూలు : కర్నూల్ కొత్తపేటలోని కర్నూల్ టూ టౌన్ పోలీస్ స్టేషన్ ప్రక్కన ఉన్న ఎస్పీ క్యాంపు కార్యాలయంలో కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదేశాల మేరకు కర్నూల్ డిఎస్పి బాబు ప్రసాద్ సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి ఈ రోజు మొత్తం 101 ఫిర్యాదులు వచ్చాయి. హైదరాబాదులో సాఫ్ట్వేర్ ఉద్యోగాలు ఇప్పిస్తామని చెప్పి హైదరాబాద్ చెందిన శిరీష, భాను రాథోడ్ లు రూ.3 లక్షలు తీసుకొని నకిలీ ఆఫర్ లెటర్ ఇచ్చి మోసం చేశారని కర్నూలు గణేష్ నగర్ చెందిన జమున ఫిర్యాదు చేశారు. ఇరిగేషన్ డిపార్ట్మెంట్లో జూనియర్ అసిస్టెంట్ ఉద్యోగం లేదా రికార్డ్ అసిస్టెంట్ ఉద్యోగం ఇస్తామని చెప్పి కర్నూలు వెంకటరమణ కాలనీకి చెందిన సురేష్ రూ . 6 లక్షలు తీసుకొని మోసం చేశాని ఇంతవరకు జాబ్ ఇప్పించలేదు, డబ్బులు తిరిగి ఇవ్వలేదని కర్నూలు , బాలాజీ నగర్ కు చెందిన నివేదిత ఫిర్యాదు చేశారు. గుర్తుతెలియని వ్యక్తులు నా వివరాలు సేకరించి నా పేరు మీదుగా అసభ్య పదజాలంతో ఉత్తరాలు( ఫేక్ లెటర్స్ ) పంపుతున్నారని, వివిధ అడ్రస్సుల పేర్లతో ఉత్తరాలను రిజిస్టర్ పోస్ట్ కూడా చేస్తున్నారని గుర్తుతెలియని వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని కర్నూల్ , మద్దూర్ నగర్ కి చెందిన నగేష్ ఫిర్యాదు చేశారు.మా పై ఉన్న కేసులు కొట్టి వేసినా కూడా, పొలాలను వ్యవసాయం చేసుకొనివ్వకుండా అడ్డుపడుతున్నారని , కొంతమంది వ్యక్తులు వచ్చి దుర్భాషలాడుతూ మమ్మల్ని ఇబ్బందులకు గురి చేస్తున్నారని గ్రామంలోనికి రానివ్వడం లేదని మంత్రాలయం మండలం, తిమ్మాపురం గ్రామానికి చెందిన సుధాకర్, సుదర్శన్ , నర్సప్పలు ఫిర్యాదు చేశారు . నాకు ఒకటే కుమారుడు. మద్యం సేవించేందుకు ప్రతి రోజూ డబ్బులు ఇవ్వాలని తల్లి అని చూడకుండా ఇష్టం వచ్చినట్లు కొట్టి, ఇంట్లో ఉన్న వస్తువులు పగలగొట్టి ఇబ్బందులకు గురి చేస్తున్నాడని కర్నూల్ పాతబస్తీకి చెందిన విజయలక్ష్మి ఫిర్యాదు చేశారు. ఈ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో కర్నూల్ డిఎస్పి తో పాటు డి సి ఆర్ బి సిఐ గుణ శేఖర్ బాబు , స్పెషల్ బ్రాంచ్ సిఐలు కేశవరెడ్డి, తేజ మూర్తి ఉన్నారు.

# పుట్టపర్తి ఆర్టీసీ బస్టాండ్ ను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ టి.ఎస్. చేతన్



పుట్టపర్తి : పుట్టపర్తి ప్రధాన కేంద్రంలోని ఏపీఎస్ఆర్టీసీ కేంద్రాన్ని శుక్రవారం ఉదయం జిల్లా కలెక్టర్ టిఎస్ చేతన్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. తొలుత బస్టాండ్ ప్రాంతంలోని పరిసరాల్లో పారిశుద్ధ్య పనుల నిర్వహణ ను పరిశీలించి ప్లాట్ ఫా ల నిర్వహణ, విద్యుత్ సరఫరా, బస్సు సర్వీసులపై ఆర్టీసీ ఆర్ఎం మధుసూదన ద్వారా అడిగి తెలుసుకున్నారు. అలాగే బస్టాండ్ మరుగుదొడ్ల స్థితిగతులు పరిశుభ్రత, బస్టాండ్ కాంప్లెక్స్ లలో హొటల్స్, సమాచార కేంద్రం రిజర్వేషన్ కౌంటర్ల ద్వారా సేవల నిర్వహణ పనితీరు చర్యలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా బస్టాండ్ లో ఆర్టీసీ సంస్థ ద్వారా ప్రయాణికులకు అందిస్తున్న సేవలు గురించి ప్రయాణికులతో కాసేపు ముచ్చటించి సదుపాయాల కల్పనపై అడిగి తెలుసుకున్నారు. హిందూపురం కు చెందిన శ్రీధర్ అనే ప్రయాణికుడు స్పందించిన తీరుపై కలెక్టర్ సంతృప్తిని వ్యక్తం చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆర్టీసీ బస్టాండ్ ప్రాంతాన్ని పరిశుభ్రంగా ఉంచే విధంగా మెరుగైన పారిశుద్ధ్య చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రయాణికులకు ఇబ్బందులు కలగకుండా సేవలందించాలని ఆర్టీసీ అధికారులకు సూచించారు. అలాగే భద్రత విషయాలపై కూడా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. ఆర్టీసీ సముదాయంలో ఉన్న హొటల్స్ ల వద్ద చెత్తాచెదారం లేకుండా పరిశుభ్రంగా ఉంచుకోవాలని, బస్సులు బస్టాండ్ నుండి బయలుదేరు సర్వీసు వేళలు వివరాలు వాట్సాప్ గవర్నమెంట్ ద్వారా సేవల ఫ్లెక్సీలను ఏర్పాటు చేయాలని ఆర్ఎం ఆర్టీసీని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్టిసి ఆర్ ఎం మధుసూదన, డి.ఎం.ఇనాయతుల్లా,ఏ. వో.ఉషారాణి, అసిస్టెంట్ మేనేజర్ హరిత ఆర్టీసీ ఉద్యోగ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా మహానాడు కార్యక్రమాన్ని విజయవంతం చేయండి మాజీ మంత్రి పల్లె

**సత్యసాయి జిల్లా పుట్టపర్తిలో మహానాడు ఏర్పాట్లను పరిశీలించిన మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి,జిల్లా టీడీపీ అధ్యక్షులు అంజినప్ప**



పుట్టపర్తి : పుట్టపర్తి మండలం మామల కుంట క్రాస్ వద్ద ఈనెల 24 న నిర్వహించే జిల్లా టీడీపీ మహానాడు ఏర్పాట్లను మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి, తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు అంజినప్ప, ఇతర టీడీపీ నాయకులు శుక్రవారం మహానాడు నిర్వహించే ప్రాంగణాన్ని పరిశీలించారు. టిడిపి జిల్లా మహానాడు కార్యక్రమాన్ని తొలి సారి సత్యసాయి జిల్లాలో నిర్వహించబోయే స్థలాన్ని వారు పరిశీలించి తగు సూచనలు సలహాలు అందించారు , మహానాడుకు జిల్లా నలుమూలల నుండి ప్రజలు భారీగా తరలి వచ్చే అవకాశం ఉన్నందున వారికి భోజన సదుపాయంలో ఎలాంటి లోటుపాటలు రాకుండా చూడాలని మాజీ మంత్రి పల్లె సూచించారు,జిల్లా మినీ మహానాడు కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి,పార్టీ జిల్లా అధ్యక్షులు అంజినప్ప కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యదర్శి సామకోటి ఆది నారాయణ, పుట్టపర్తి మండల కన్వీనర్లు బోయ రామాంజనేయులు , విజయ్ కుమార్ , సుబ్రి స్వామి, మాజీ సర్పంచ్ చంద్రశేఖర్, రామారావు, లక్ష్మీపతి , గాయత్రి మాజీ మున్సిపల్ చైర్మన్ పిసి గంగన్న, జిల్లా టిడిపి నాయకులు మండల నాయకులు కార్యకర్తలు తదితర ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# త్వరలో పీఏబిఆర్ నుంచి ఆత్మకూరు, అనంతపురం రూరల్ ప్రాంతాలకు త్రాగునీరు

**పనులు వేగంగా జరుగుతున్నాయన్న ఎమ్మెల్యే పరిటాల సునీత**

**అటవీ ప్రాంతంలో తాగునీటి పైప్ లైన్ పనులను పరిశీలించిన సునీత**

**ఉన్నత స్థాయిలో చర్చించి ఫారెస్ట్ క్లియరెన్స్ చేయించిన ఎమ్మెల్యే సునీత**

**ఇక తాగునీటి సమస్య ఉండదన్న ఎమ్మెల్యే సునీత**



రాప్తాడు : రాప్తాడు నియోజకవర్గంలోని ఆత్మకూరు, అనంతపురం రూరల్ మండలాలకు పీఏబిఆర్ నుంచి తాగునీరు అందిస్తామని ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. శుక్రవారం ఆమె వడ్డుపల్లి సమీపంలోని అటవీప్రాంతంలో జరుగుచున్న పైప్ లైన్ పనులను ఆమె పరిశీలించారు. పనులు వేగంగా పూర్తి చేయాలని ఎమ్మెల్యే సునీత అధికారులను ఆదేశించారు. ఆత్మకూరు, అనంతపురము రూరల్ మండలాలలో నెలకొన్న త్రాగునీటి సమస్య పరిష్కారానికి 97 కోట్ల నిధులతో పనులు చేపట్టారు. పీఏబిఆర్ నుంచి తాగునీరు అందించే ఈ ప్రాజెక్ట్ లో భాగంగా ఆత్మకూరు మండలంలో 17పంచాయతీలలోని 25 గ్రామాలకు, అనంతపురము రూరల్ మండలంలో 16 పంచాయతీలలోని 23 గ్రామాలకు త్రాగునీరు అందనుంది. అయితే పైప్ లైన్ నిర్మాణానికి అటవీ ప్రాంతంలో అడ్డంకులు ఏర్పడ్డాయి. పంపనూరు ఫారెస్ట్ లో 2.1కిలోమీటర్లు క్లియరెన్స్, వేపచెర్ల – గొరిదిండ్ల ఫారెస్ట్ లో 1కిలోమీటర్ క్లియరెన్స్, కూడేరు మండలం చోళసముద్రం గ్రామంలో పైప్ లైన్ నిర్మాణానికి ఉన్న అడ్డంకులను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. ఈ పెండింగ్ పనులు పూర్తైతే పాపంపేట, కక్కలపల్లి కాలనీలకు నీరు త్వరగా వస్తుందని ఉన్నతస్థాయిలో అధికారుల దృష్టికి తీసుకెళ్లి మాట్లాడారు. ఎమ్మెల్యే సునీత చొరవతో ఫారెస్ట్ క్లియరెన్స్ వచ్చింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పీఏబిఆర్ నుంచి ఆత్మకూరు వరకు పైపులైన్ దాదాపు పూర్తైంది. ఆత్మకూరు నుంచి అనంతపురం వరకు 6.0 కిలోమీటర్లకు పైపులు టాటా కంపెనీ ఖరగ్ పూర్ నుంచి తీసుకొచ్చి పనులు చేస్తున్నారు. ఈ పని పూర్తి అయిన వెంటనే పాపంపేట, కక్కలపల్లి కాలనీలకు నీటి సరఫరా అయ్యే అవకాశం ఉందన్నారు. అనంతపురం రూరల్ మండలంలో చిన్నంపల్లి, సజ్జలకాలువ, సిండికేట్ నగర్, అక్కంపల్లి, సోమలదొడ్డి, నరసనాయునికుంట, ఎం.బి.పల్లి, ఆకుతోటపల్లి కక్కలపల్లి, ఎస్.కె.యూనివర్సిటీ లలో ఓ.హెచ్.ఎస్.ఆర్ ట్యాంక్ ల నిర్మాణ పనులు కూడా వేగంగా జరుగుతున్నాయన్నారు. ఈ రెండు మండలాల పరిధిలో ఇక తాగునీటి సమస్య ఉండదని ఎమ్మెల్యే సునీత స్పష్టం చేశారు...

# పసుపు సైన్యమును... ఆకట్టుకున్న నృత్య కళాకేంద్ర ప్రదర్శన.

**-ఆకట్టుకున్న మానస నృత్య కళా కేంద్రం ప్రదర్శన.**

**-టిడిపి ఇన్చార్జ్ రాయలసీమ టైగర్ పరిటాల శ్రీరామ్ నాట్య గురువుకు ఘన సత్కారం.**



ధర్మవరం : పట్టణంలోని శ్రీ మారుతీ రాఘవేంద్ర స్వామి దేవస్థానంలో తెలుగుదేశం పార్టీ మినీ మహానాడు కార్యక్రమంలో భాగంగా, అందరినీ ఉత్సాహ పరిచేందుకు తెలుగుదేశం పార్టీ శ్రేణులు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. ఇందులో భాగంగా పట్టణంలోని ఎస్బిఐ కాలనీకు చెందిన మానస నృత్య కళా కేంద్రం వారి ఆధ్వర్యంలో ప్రత్యేక నిత్య ప్రదర్శన నిర్వహించారు. ఈ ప్రదర్శనలో గురువు మానస నిత్య ప్రదర్శన అందరినీ ఆకట్టుకుంది. నిత్య ప్రదర్శన అనంతరం గురువు మానసను ధర్మవరం నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ పరిటాల శ్రీరామ్, పట్టణ ప్రముఖులు సందా రాఘవ చేతులు మీదుగా ఘనంగా సత్కరించారు. తదుపరి నాట్యం చేసిన చిన్నారులకు జ్ఞాపకాలు అందజేశారు. పరిటాల శ్రీరామ్, సందా రాఘవ మాట్లాడుతూ.... అతి చిన్న వయసులోనే మానస ఇటువంటి నాట్య ప్రదర్శన ఇవ్వడం నిజంగా అభినందించదగ్గ విషయమని తెలుపుతూ మానసను అభినందించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు పరిశే సుధాకర్, నియోజకవర్గ క్లస్టర్ ఇంచార్జ్ చింతలపల్లి మహేష్ చౌదరి, ఏపీ సీడ్స్ డైరెక్టర్ కమతం కాటమయ్య, నాగూర్ హుస్సేన్, చిగ్గిచెర్ల ఓబిరెడ్డి, సంద రాఘవ, పురుషోత్తం గౌడ్, జింకా పురుషోత్తం, ఫణి కుమార్, జింకల రాజన్న, అత్తర్ రహీం, రాళ్లపల్లి షరీఫ్, కునుతూరు వేణుగోపాల్ రెడ్డి, 40వ వార్డ్ ఇంచార్జ్ అశోక్, అద్ర మహేష్, బొట్టు కిష్ట, టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

# జిల్లాలో మాదకద్రవ్యాల వినియోగం పూర్తిగా అరికట్టేందుకు విస్తృతంగా అవగాహనా కార్యక్రమాలు చేపట్టాలి

**జిల్లా కలెక్టర్ పి రంజిత్ బాషా**






కర్నూలు సిటీ : : జిల్లాలో మాదకద్రవ్యాల వినియోగం పూర్తిగా అరికట్టేందుకు విస్తృతంగా అవగాహన కార్యక్రమాలను చేపట్టాలని జిల్లా కలెక్టర్ పి. రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్ లో నషా ముక్త్ భారత్ అభియాన్ అమలుపై సంబంధిత శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మాదకద్రవ్యాల వినియోగం, అక్రమ రవాణా నిర్మూలన కోసం కేంద్ర ప్రభుత్వము నషా ముక్తభారత్ అభియాన్ పథకం ద్వారా ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని తెలిపారు. 13 సంవత్సరాల నుండి 19 సంవత్సరాల పిల్లలు మాదక ద్రవ్యాలు వినియోగిస్తున్నట్లు అధ్యయనాల్లో తేలినందున, పాఠశాలలు, కళాశాలలు, యూనివర్సిటీలలో అవగాహన కార్యక్రమాలను విస్తృతంగా చేపట్టాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. అలాగే గ్రామస్థాయి నుండి జిల్లా స్థాయి వరకు అవగాహన కార్యక్రమాలు జరగాలని కలెక్టర్ తెలిపారు. బస్టాండ్ లు, రైల్వే స్టేషన్ లలోనూ రాత్రి సమయాల్లో పార్కులు , ఓపెన్ ప్లేసెస్ , ఫ్లై ఓవర్ల లాంటి ప్రదేశాలలో కూడా ఉంటారని, వారిపై గట్టిగా నిఘా పెట్టి వారిని రిహాబిలిటేషన్ సెంటర్ లకు తరలించి చికిత్స అందించే విధంగ చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.. మత్తు పదార్థాలను వినియోగించే వారిని గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ లో ప్రత్యేక వార్డులో ఉంచి వారికి, మంచి వైద్య సౌకర్యాలు, కౌన్సిలింగ్ చేసి వారిని తిరిగి మత్తుపదార్థాల వైపు వెళ్ళకుండా చర్యలు తీసుకోవాలని జి జి హెచ్ సూపరింటెండెంట్ ను ఆదేశించారు. మత్తు పదార్థాలు వాడుతున్న వారికి వాటి నుండి విముక్తి పొందే చర్యల్లో భాగంగా యోగా , ఫుట్ బాల్, వాలీబాల్ క్రీడలలో పోటీలు నిర్వహించే విధంగా చర్యలు తీసుకోవాల్సిందిగా డిఎస్ డి ఓను ఆదేశించారు. జూన్ 1 వ తేదీ 7 వ తేదీ వరకు పాఠశాలలు, కళాశాలలు, యూనివర్సిటీలలో అవగాహన కార్యక్రమాలను విస్తృతంగా చేపట్టాలని, ఇందులో ఎన్ ఎస్ ఎస్ , స్కౌట్స్ , ఎన్ సిసి , యూనివర్సిటీ, కాలేజీ విద్యార్థులు కూడా పాల్గొనే విధంగా చర్యలు తీసుకోవాలని, అలాగే వర్క్ షాప్ లు కూడా నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. జూన్ 8వ తేదీ నుండి జూన్ 14 వ తేదీ వరకు వాల్ పెయింటింగ్స్, పోస్టర్లు తయారు చేయించి యూనివర్సిటీలు, కాలేజీలు, స్కూళ్లలో విస్తృతంగా ప్రచారం చేయాలని కలెక్టర్ జిల్లా విద్యా శాఖాధికారిని ఆదేశించారు. జూన్ 15 వ తేదీ నుండి జూన్ 21 వ తేదీ వరకులి %చర్చలు , కాంపిటీషన్స్, సెమినార్లు, వెబ్ నార్ లు నిర్వహించాలని ఆర్ఐఓ , డి వి ఈ ఓ ను ఆదేశించారు. జూన్ 22వ తేదీ నుండి జూన్ 26 తేదీ వరకు కర్నూలు మున్సిపల్ కమిషనర్ ,కమ్యూనిటీ మెంబర్స్ , స్వచ్ఛంద సంస్థల ద్వారా అవగాహన ర్యాలీలు, సంతకాల సేకరణ, బైక్ ర్యాలీలు తదితర కార్యక్రమాలు చేపట్టే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. జూన్ 26 వ తారీకున ప్రతి కార్యాలయంలో, ప్రతి స్కూల్, కాలేజీ యూనివర్సిటీలో మత్తుపదార్థాల వినియోగానికి వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేయించే చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. సమావేశంలో ఏడి డిజేబుల్డ్ రయీస్ ఫాతిమా, లీగల్ సెల్ అడ్వకేట్ హేమలత, మెప్మా పీడీ నాగ శివలీల ,జిజిహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ వెంకటేశ్వర్లు, డిఎంహెచ్ ఓ డాక్టర్ శాంతి కళ ,ఐ సి డి ఎస్ పి డి నిర్మల, డిఇఓ శామ్యూల్ పాల్, డిఎస్పి బాబు ప్రసాద్, హాస్పిటల్స్ కోఆర్డినేటర్ డాక్టర్ శ్రీనివాసులు, డి ఆర్ డి ఎ పి డి రమణారెడ్డి ,ఏపిడి శ్రీధర్, డి వి ఈ ఓ సురేష్ బాబు, అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ రాజశేఖర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో పరిశ్రమలు ఏర్పాటు చేసేలా ఆహ్లాదకర వాతావరణం కల్పించాలి

**జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి,**

అనంతపురం, : జిల్లాలో పరిశ్రమల ఏర్పాటుకు ముందుకు వచ్చే పారిశ్రామికవేత్తలను అన్ని రకాలుగా అధికారులు ప్రోత్సహించాలని, పరిశ్రమలు ఏర్పాటు చేసేలా మంచి ఆహ్లాదకరమైన వాతావరణం ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి,ఆదేశించారు. శుక్రవారం అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా పరిశ్రమలు మరియు ఎగుమతి ప్రోత్సాహక కమిటీ (డిస్ట్రిక్ ఇండస్ట్రీస్ మరియు ఎక్స్పోర్ట్ ప్రమోషన్ కమిటీ) సమావేశాన్ని జిల్లా కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పరిశ్రమల ఏర్పాటుకు త్వరితగతిన అనుమతులు ఇచ్చేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో పారిశ్రామిక రంగాన్ని పటిష్టము చేసేలా పారిశ్రామికవేత్తలను ఆహ్వానించి, వారికి సకాలంలో సింగల్ డెస్క్ పోర్టల్ ద్వారా అన్ని రకాల అనుమతులను అందజేసి పరిశ్రమలు నెలకొల్పేలా చూడాలని ఆదేశించారు. ఇందులో భాగంగా జిల్లాలో ఇండస్ట్రియల్ డెవలప్మెంట్ పాలసీలో 21 యూనిట్లకుగాను 62 లక్షల 86 వేల 041 రూపాయల సబ్సిడీ మంజూరుకు ఆమోదం తెలిపారు. సింగిల్ విండో పోర్టల్ లో పారిశ్రామికవేత్తలు దరఖాస్తు చేసుకున్న అనుమతులను నిర్ణీత సమయంలో ఆమోదించాలన్నారు. పీఎంఈజీపీ పథకము ద్వారా రుణము మంజూరు అయిన యూనిట్లకు, రుణము మంజూరులో జాప్యము లేకుండా చేయాలన్నారు. స్టాండప్ ఇండియా పథకం కింద లబ్ధిదారులకు రుణాలు త్వరితగతిన మంజూరు అయ్యేలా చర్యలు చేపట్టాలని ఎల్డిఎంను ఆదేశించారు. విశ్వకర్మ పథకం కింద దరఖాస్తు చేసుకున్న అర్హులైన లబ్ధిదారులను అధికారులు గుర్తించాలని, వారికి శిక్షణ మరియు రుణము మంజూరు చేసేలా చర్యలు తీసుకోవాలని స్కిల్ డెవలప్మెంట్ అధికారిని ఆదేశించారు. బనానా ఫైబర్ తో బ్యాగులు, టోపీలు తయారు చేయొచ్చని, ఇందుకు సంబంధించి ఎస్హెచ్జి మెంబర్లకు, రైతులకు పీఎంఈజిపిలో రుణాలు ఇచ్చేందుకు చర్యలు చేపట్టాలని, ఈ విషయమై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. మనమిత్ర వాట్సాప్ సర్వీసులో 13 సర్వీసులను పరిశ్రమల శాఖకు సంబంధించి ఏపీఐఐసీకి ఇవ్వడం జరిగిందని, ఆయా సర్వీసులకు సంబంధించి ప్రజెంటేషన్ ద్వారా తెలియజేయగా, ఈ విషయమై అందరికీ అవగాహన కల్పించాలన్నారు. జిల్లాలో రెన్యూ ఇంటిగ్రేటెడ్ కాంప్లెక్స్, హరిట్ అమృత్ పరిశ్రమలు ఏర్పాటు చేయడం పట్ల రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి, రాష్ట్ర మంత్రి నారా లోకేష్ కి జిల్లా కలెక్టర్ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సమావేశంలో జిల్లా పరిశ్రమల అధికారి శ్రీనివాస యాదవ్, జిల్లా వ్యవసాయ అధికారి ఉమామహేశ్వరమ్మ, సేల్స్ టాక్స్ అసిస్టెంట్ కమిషనర్ కృష్ణారెడ్డి, ఏపీఎస్పీడీసీఎల్ ఎస్ఈ శేషాద్రి శేఖర్, సోషల్ వెల్ఫేర్ డిడి రాధిక, ఎల్డిఎం నరేష్ రెడ్డి, ఏపీఐఐసీ జోనల్ మేనేజర్ సోనీ, డ్రగ్స్ ఏడి రమేష్ రెడ్డి, డిటిడబ్ల్యూఓ రామాంజనేయులు, డిఎస్డిఓ ప్రతాప్ రెడ్డి, డిఎండబ్ల్యూఓ రామసుబ్బారెడ్డి, జిల్లా ఫైర్ అధికారి శ్రీనివాసరెడ్డి, బీసీ కార్పొరేషన్ ఈడీ సుబ్రహ్మణ్యం, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ సారయ్య, గ్రౌండ్ వాటర్ డిడి తిప్పేస్వామి, మైన్స్ డిడి వెంకటేశ్వర్లు, ఏపీకెవి అసిస్టెంట్ డైరెక్టర్ కృష్ణయ్య,

# కడప మేయర్ పరిస్థితే అనంత మేయర్ కు తప్పదు

**అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ సంచలన వ్యాఖ్యలు**

**డమ్మీ మేయర్, మాజీ ఎమ్మెల్యేలు 9కోట్ల అవినీతి బయటకొస్తుంది**

**2.05కోట్ల విలువ చేసే స్వచ్ఛ వాహనాలను ప్రారంభం**

**కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, ఎంపీ అంబికా**

**కూటమి వచ్చాకే అభివృద్ధి పనులు జరుగుతున్నాయన్న ఎమ్మెల్యే**



అనంతపురం : కడప మేయర్ తరహాలో అనంతపురం మేయర్ అవినీతి కూడా త్వరలో బయటపడుతుందని ఆయనపై కూడా చర్యలు తప్పవని అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ హెచ్చరించారు. నగరపాలక సంస్థలో స్వచ్ఛ వాహనాల ప్రారంభోత్సవంలో ఆయన పాల్గొన్నారు. రెండు కోట్ల 5 లక్షల రూపాయలు విలువ చేసే స్వచ్ఛ వాహనాలను ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, కమిషనర్ బాలస్వామి తో పాటు కలసి ఆయన ప్రారంభించారు. ఎన్.క్యాప్, స్వచ్ఛ ఆంధ్ర, జనరల్ ఫండ్స్ నిధులతో 2 స్వీకింగ్ మిషన్లు, ఎన్ఫోర్స్మెంట్ వెహికల్, లాడర్, డస్ట్ ను తగ్గించే స్ప్రింక్లర్ వెహికల్స్ ను కొనుగోలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ నగరాన్ని పరిశుభ్రంగా మార్చేందుకు ఈ వాహనాలు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. గత ఐదేళ్లలో నగరపాలక సంస్థను పూర్తిగా భ్రష్టు పట్టించారని కేవలం 11 నెలల్లోనే దీనిని గాడిలో పెట్టినట్టు తెలిపారు. గత ఐదేళ్లలో కనీసం చిన్న డ్రైన్ తీయలేదని, రోడ్లు, కాల్వలు నిర్మించలేదని విమర్శలు చేశారు. డంపింగ్ యార్డ్ లో మేయర్ వసీంతో పాటు మాజీ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి 22 కోట్ల రూపాయల అవినీతికి పాల్పడ్డారని ఇందులో 9కోట్ల రూపాయల వరకు నిరూపితమైందని.. త్వరలోనే రిపోర్టు రానుందన్నారు. కడప మేయర్ చేసిన 36లక్షల అవినీతికే పదవి కోల్పోయారన్నారు. ఇక్కడ డమ్మీ మేయర్ మాజీ ఎమ్మెల్యే చేసిన అవినీతిపై కూడా చర్యలు తప్పవన్నారు. గత ఐదేళ్లలో నగరంలో ప్లాస్టిక్ విచ్చలవిడిగా కనిపించిందన్నారు. చిన్న రైడ్ కూడా నిర్వహించ కపోవడం వలన అడిగే వారు లేకుండా పోయారన్నారు. అందుకే ప్లాస్టిక్ నిర్మూలనకు పూర్తి స్థాయిలో కృషి చేస్తున్నామన్నారు. ప్రభుత్వాసుపత్రిలో మల్టీ లెవెల్ పార్కింగ్ కూడా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మరోవైపు పిపిపి మోడల్ లో అనంతపురం మార్కెట్ ను అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ నిధులతోపాటు జనరల్ ఫండ్స్ తో నగరంలో ఎక్కడా అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్నట్టు ఎమ్మెల్యే దగ్గుపాటి వివరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ కోగటం విజయభాస్కర్ రెడ్డి, అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యుడు కోనంకి గంగారామ్, కార్పొరేటర్లు బాలాంజనేయులు, జనబలం బాబా, లాలెప్ప, జిల్లా తెలుగుయువత ఉపాధ్యక్షుడు తొండ పునాటి రమేష్, తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి సాకే లక్ష్మీనరసింహ, మున్సిపల్ అధికారులు షాకీర్, చంద్రశేఖర్, మున్సిపల్ సిబ్బంది, టిడిపి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ,ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం సక్రమంగా అమలు చేయాలి

**- కేసులను త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలి**

**- బాధిత కుటుంబాలకు రాష్ట్రంలోనే అత్యధికంగా రూ.4 కోట్లు పరిహారం చెల్లించాం**

**- జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా**



కర్నూలు : ఎస్సీ,ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం సక్రమంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో ఎస్సీ,ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం అమలు కు సంబంధించిన జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశాన్ని జిల్లా కలెక్టర్ నిర్వహించారు. సమావేశంలో జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ గారు, జిల్లా అధికారులు, విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ 2013 నుండి 2025 వరకు పెండింగ్ లో ఉన్న ఎస్సీ, ఎస్టీ అండర్ ఇన్వెస్టేషన్ కేసులను పోలీసు అధికారులతో సమీక్షించారు..చాలా రోజుల నుంచి పెండింగ్ లో ఉన్న కేసులను కూడా త్వరితగతిన ఇన్వెస్టిగేషన్ చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు... అదే విధంగా ఛార్జ్ షీట్ అయి నెంబరింగ్ కాని కేసుల వివరాల లిస్ట్ ఇవ్వాలని, సంబంధిత నివేదికను జడ్జి గారికి అందజేసి నెంబరింగ్ వచ్చే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు.. కాస్ట్ సర్టిఫికెట్ కారణంగా ఏ కేసు కూడా పెండింగ్ ఉండకూడదని, రెవెన్యూ అధికారులు ఈ అంశంపై తక్షణం స్పందించాలని కలెక్టర్ ఆదేశించారు. కలెక్టరేట్ సెక్షన్ సూపరింటెండెంట్, డిసిఆర్బి సిఐ లు సమన్వయంతో ఇప్పటివరకు ఉన్న కేసులకు సంబంధించి రిజిస్టర్ నిర్వహించాలని, తద్వారా కేసు స్టేటస్ ఏ స్థాయిలో ఉంది అని తెలుస్తుందన్నారు.. ఎస్సీ, ఎస్టీ అత్యాచార బాధిత కుటుంబాలకు త్వరితగతిన రిలీఫ్, ఇతర ప్రయోజనాలను అందించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామన్నారు.. గత 6 నెలల్లో బాధిత కుటుంబాలకు మానిటరీ రిలీఫ్ కింద రూ.4 కోట్లు అందించామన్నారు.. ఇంకా పెండింగ్ లో రూ. 50 లక్షలు ఉందని, ఆ మొత్తాన్ని కూడా త్వరితగతినిచ్చేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు.. రాష్ట్రంలోనే ఇంత ఎక్కువ మొత్తం లో మానిటరీ రిలీఫ్ ఇచ్చిన జిల్లా కర్నూలు జిల్లా అని, సాంఘిక సంక్షేమ శాఖ డైరెక్టర్ కి కలెక్టర్ కృతజ్ఞతలు తెలిపారు.. హత్య కేసులకు సంబంధించి బాధితులకు ఇంటిస్థలం, ఉద్యోగం త్వరితగతిన ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని సబ్ కలెక్టర్, ఆర్డీవో లను ఆదేశించారు.. అలాగే ఇప్పటివరకు 19 మందికి ఉద్యోగాలు ఇచ్చామని, మిగిలిన వారికి కూడా ఖాళీగా ఉన్న పోస్టులలో అర్హత మేరకు ఉద్యోగాలు ఇచ్చేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ డిఆర్వో ను ఆదేశించారు... వచ్చే సమావేశం నాటికి పెండింగ్ లో ఉన్న అందరికీ ఇంటి పట్టాలు, ఉద్యోగం ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.. రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ ల అభివృద్ధికి కృషి చేస్తోందన్నారు..ఎస్సీ వసతి గృహాల మరమ్మతులకు గాను రూ.7 కోట్లు మంజూరు చేయడం జరిగిందని, అందులో దాదాపు 80 శాతం పనులు పూర్తయ్యాయని, పెండింగ్లో ఉన్న 20 శాతం పనులు కూడా త్వరితగతిన పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు.. అదే విధంగా హాస్టళ్లకు వంట పాత్రలు కూడా కొత్తవి మంజూరు చేశామన్నారు...డివిఎంసి సభ్యులు ప్రస్తావించిన అంశాలపై కలెక్టర్ స్పందిస్తూ నగరంలోని 18, 19 వార్డులలో అంగన్వాడి సెంటర్ ఏర్పాటుకు తగిన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.. జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ మాట్లాడుతూ కేసులకు సంబంధించి సోషల్ మీడియాలో రూమర్లు వ్యాపింప చేయడం వల్ల శాంతిభద్రతలకు భంగం వాటిల్లుతుందని తెలిపారు.. అలా చెయ్యకుండా సభ్యులు చొరవ తీసుకోవాలని ఎస్పీ సూచించారు.. ఏవైనా సమస్య ఉంటే సమావేశం వరకు ఆగకుండా తనకు గానీ, కలెక్టర్ దృష్టికి కానీ తీసుకొని వస్తే వాటిని పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామని ఎస్పీ సూచించారు. సమావేశంలో ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్,డిఆర్ఓ సి.వెంకటనారాయణమ్మ, కర్నూలు ఆర్డీవో సందీప్, పత్తికొండ ఆర్డీఓ భరత్, సాంఘిక సంక్షేమ అధికారి తులసీ దేవి, డివిఎంసి సభ్యులు రవికుమార్, సురేష్ గౌడ్, వెంకట నాగరాజు యాదవ్, మాలతి, మధు నాయక్, మద్దిలేటి, కురువ మద్దిలేటి, స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్రీహరి, పాల్గొన్నారు..

# నాణ్యమైన వైద్య సేవలు అందించాలి

శస్త్రచికిత్సలపై దృష్టి పెట్టాలి

అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయాలి

సిహెచ్సిలు, ఏరియా ఆస్పత్రులలో నియోజకవర్గ ప్రత్యేక అధికారులు కూడా ఆకస్మిక తనిఖీలు చేయాలి

జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి,

పామిడి మండల కేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్..






అనంతపురం, : సామాజిక ఆరోగ్య కేంద్రంలో నాణ్యమైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ ఆదేశించారు. శుక్రవారం పామిడి మండల కేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పామిడి సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశామన్నారు. ఇందులో ముఖ్యంగా మౌలిక సదుపాయాలు, డాక్టర్లు, సిబ్బంది, మందులు అందుబాటులో ఉండడం, వివిధ సేవలు ఎలా అమలు చేస్తున్నారు, రోగులతో కూడా మాట్లాడడం జరిగిందన్నారు. ఆసుపత్రికి ఎక్కువమంది రోగులు వస్తున్నారని, లక్ష్యానికన్నా 120 శాతం ఎక్కువ చేస్తున్నారని, శస్త్రచికిత్సలు, సర్జికల్ ప్రొసీజర్స్ పై దృష్టి పెట్టాల్సి ఉందన్నారు. నెలరోజుల క్రితమే ఆస్పత్రికి గైనకాలజిస్ట్ ని నియమించడం జరిగిందని, ఆస్పత్రిలో స్కానింగ్ పెరగాలని, డెలివరీలు నెలకి 30 జరగాలన్నారు. పర్యవేక్షణలో లోపదోషాల పట్ల డిసిహెచ్ఎస్ కి కొన్ని సూచనలు జారీ చేశారు. ఇక్కడ ఫార్మసీలో కొన్ని డేటా అప్డేషన్ ఎప్పటికప్పుడు లేదని, వైద్య సేవలకు సంబంధించి కూడా అప్డేషన్ చేస్తే ప్రజలకి కొన్ని లాభాలు వస్తాయని, ఆస్పత్రికి కూడా ఆర్థిక సహాయం వస్తుందన్నారు. జిల్లాలోని అన్ని సిహెచ్సిలలో కూడా డైట్ కాంట్రాక్ట్ ఫైనలైజ్ చేస్తామన్నారు. జిల్లాలో వివిధ సిహెచ్సిలు, ఏరియా ఆస్పత్రులలో కూడా నియోజకవర్గ ప్రత్యేక అధికారులు కూడా ఆకస్మిక తనిఖీలు చేయడం జరుగుతుందని, ఇందుకు సంబంధించి వారికి ఆదేశాలు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వ పథకాలు, సేవలు ప్రజలకు సజావుగా చేరుకునేందుకు అన్ని చర్యలు తీసుకుంటామన్నారు. ఈ సందర్భంగా సామాజిక ఆరోగ్య కేంద్రంలోని వాటర్ సంప్ ని, తాగునీటి ట్యాంక్ ని, పోస్ట్మార్టర్ గది, బయో మెడికల్ వేస్ట్ రూమ్, మందులు ఇచ్చు గది, ఫార్మసి స్టోర్ రూమ్, ఓపి, ఆపరేషన్ థియేటర్, ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాల, పీడియాట్రిక్ వార్డ్, మాత శిశు కేంద్రం, తదితర వార్డులను జిల్లా కలెక్టర్ సమగ్రంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆస్పత్రిలో ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయాలని, బయోవేస్ట్ ని కాల్చరాదన్నారు. రోగులతో మాట్లాడుతూ వైద్యులు ఎలా చూసుకున్నారు, ఎలాంటి వైద్యం చేశారు, ఎప్పుడు వచ్చారు, వైద్య సేవలు ఎలా అందిస్తున్నారు, మందులు అన్ని ఇస్తున్నారా, తదితర వివరాలను జిల్లా కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఇక్కడ అదనంగా పీడియాట్రిక్ బెడ్లను ఏర్పాటు చేయాలని రోగులు కోరగా, నర్స్ ల రూమ్ ఒకటి తగ్గించి అక్కడ అదనంగా బెడ్లను ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. శానిటేషన్ సిబ్బందికి శుభ్రం చేసేందుకు అవసరమైన మెటీరియల్ ఇవ్వాలన్నారు. ఆస్పత్రిలో లోపదోషాలు లేకుండా ఎప్పటికప్పుడు పర్యవేక్షణలు చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిసిహెచ్ఎస్ డా.పాల్ రవికుమార్, తహసీల్దార్ శ్రీధర్ మూర్తి, మెడికల్ అధికారి డా.శివకార్తీక్ రెడ్డి, డా.మహేష్, హెడ్ నర్స్ శివకుమారి, డాక్టర్లు, నర్సులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో సమర్థమైన పాలనతో ఏపీ అభివృద్ధి వైపు పరుగులు

పలు వివాహ మహోత్సవాలకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి,



పుట్టపర్తి : రాష్ట్రంలో సమర్థవంతమైన నాయకత్వం ఉండడం వల్లే ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి వైపు ముందుకు నడుస్తోందని ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలన్నింటినీ ఒక్కొక్కటి అమలు చేసేలా ప్రభుత్వం ముందుకు సాగుతోందని మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి, తెలియజేశారు. పలు వివాహ మహోత్సవాలకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ మంత్రి పల్లె,శుక్రవారం పుట్టపర్తి మున్సిపాలిటీ పరిధిలోని బీడీపల్లి అభయాంజనేయ స్వామి దేవస్థానంలో పుల్లగుండ్ల ఉమాపతి నాయుడు కుమార్తె అశ్విని వివాహ మహోత్సవానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. అనంతరం సాయి ఆరామం లో ఓ వివాహ మహోత్సవానికి హాజరయ్యారు. ఓడిసి మండలం ఎద్దుల వాండ్ల పల్లి గ్రామంలో గంగాధర్ కుమారుడి వివాహ మహోత్సవానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ వచ్చే నెలలో తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ ఆగస్టులో మహిళలకు ఉచిత బస్ పథకాలను అమలు చేస్తామన్నారు, అన్నదాత సుఖీభవకు సంబంధించి ఇప్పటికే సంబంధిత రైతుల వివరాలు ఆయా మండల వ్యవసాయ శాఖ అధికారుల వద్ద సిద్ధంగా ఉన్నట్లు వెల్లడించారు. తల్లికి వందనం కింద చదువుకునే ప్రతి ఒక్కరికీ రూ.15వేలు అందిస్తామన్నారు. ఆగస్టులో మహిళలకు ఆర్టీసీలో ఉచిత బస్సు సౌకర్యం కల్పించే దిశగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే రూ.3వేల పింఛన్ రూ.4వేలకు పెంచామన్నారు. ఏడాదికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు,వైసీపీ ప్రభుత్వంలో రైతులకు నష్టదాయకం కలిగించడానికి జగన్ ప్రభుత్వం తీసుకొచ్చిన ల్యాండ్ టైటిల్ యాక్టర్ ను రద్దు చేసి రైతులకు ఇచ్చిన మాట నిలబెట్టుకున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక టిడిపి, కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేస్తున్న పరిటాల శ్రీరామ్.

పేదల ఆరోగ్యానికికష్టం వస్తే.. సీఎం చంద్రబాబు ఉన్నారు.

16మందికి రూ.14.58 లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ.



ధర్మవరం,: పేదల ఆరోగ్యానికి కష్టం వస్తే సీఎం చంద్రబాబునాయుడు నేనున్నాంటూ.... ఆదుకుంటున్నారని టీడీపీ ఇంచార్జ్ పరిటాలశ్రీరామ్ అన్నారు. ఈ మేరకు మినీమహానాడు అనంతరం నియోజకవర్గం లోని 16 మందికి రూ.14.58 లక్షల సీఎం శ్రీరామ్ఆర్ఎఫ్ చెక్కులను పరిటాల లబ్దిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా. పరిటాలశ్రీరామ్ మాట్లాడుతూ...ఎవరికైనాజబ్బులు పెద్ద జబ్బులు వస్తే ఆరోగ్యశ్రీ వర్తించక ఆర్థికంగా చాలా ఖర్చులు పెట్టుకుంటున్నాం. ఇలాంటి కుటుంబాలు ఆర్థికంగా ఇబ్బం దులు పడుతున్నాయి. ఇప్పటికే వైద్యం విషయంలో సీఎం ఆధ్వర్యంలో మార్పులు తీసుకొస్తున్నారని పేదలకు ఎలాంటి కష్టం వచ్చినా నేనున్నానంటూ సాయం అందిస్తున్నారని ఈ సందర్భంగా పరిటాల శ్రీరామ్ అన్నారు.

## జి.ఎస్.డబ్ల్యు.ఎస్ పెండింగ్ అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలి

యోగాంధ్ర రిజిస్ట్రేషన్స్ ను చేపట్టాలి

వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి,



అనంతపురం, : జి.ఎస్.డబ్ల్యు.ఎస్ కి సంబంధించి పెండింగ్ అంశాల పూర్తిపై ప్రత్యేక దృష్టి పెట్టాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ క్షేత్రస్థాయి అధికారులను ఆదేశించారు. శుక్రవారం సాయంత్రం అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ నుంచి జి.ఎస్.డబ్ల్యు.ఎస్, ఇతర అంశాలపై ఆర్డీవోలు, ఎంపిడిఓలు, మున్సిపల్ కమిషనర్ లు, డిఎల్డివోలు, ఆర్డబ్ల్యూఎస్, పబ్లిక్ హెల్త్ ఇంజనీర్లు, ఇతర అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ యోగాంధ్ర క్యాంపెయిన్ లో భాగంగా రిజిస్ట్రేషన్స్ ను చేయాలని ఆదేశించారు. గ్రామ, వార్డు సచివాలయ పరిధిలో జరుగుతున్న యోగాంధ్ర సర్వేను సకాలంలో పూర్తి చేయాలని ఆదేశించారు. జి.ఎస్.డబ్ల్యు.ఎస్ పరిధిలో మనమిత్ర క్యాంపెయిన్ రెండు రోజులులోపు పూర్తి చేయాలన్నారు. చిల్డ్రన్ విత్తౌట్ ఆధార్ వెరిఫికేషన్ శనివారం సాయంత్రంలోపు పూర్తి చేయాలని ఆదేశించారు. సిటిజన్ ఈ కేవైసీ పెండెన్సీని నాలుగు రోజులులోపు పూర్తి చేయాలని, హౌస్ టు హౌస్ జియో కోఆర్డినేట్స్, మైగ్రేటెడ్ విత్ ఇన్ ఏపీ పెండెన్సీని రెండు రోజులలోపు పూర్తి చేయాలని, నాలుగు చక్రాల వాహనాలకు సంబంధించిన ఆధార్ సీడింగ్ పెండెన్సీని త్వరితగతిన పూర్తిగా చేపట్టాలన్నారు. సచివాలయ ఉద్యోగుల బయోమెట్రిక్ అటెండెన్స్ తప్పనిసరిగా రోజు రెండుసార్లు వేయాలని ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో డిఎంహెచ్ఓ డా.ఈబి.దేవి, డా.ఎన్టీఆర్ వైద్య సేవ జిల్లా కోఆర్డినేటర్ డా.కిరణ్ కుమార్ రెడ్డి, ఆయుష్ జిల్లా అధికారి డా.రామకుమార్, పిజిఆర్ఎస్ తహసిల్దార్ వాణిశ్రీ, జి.ఎస్.డబ్ల్యు.ఎస్ కోఆర్డినేటర్ ధనుంజయ్, డిఎల్పిఓ విజయ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## పరిశ్రమల స్థాపతోనే ఆర్థిక అభివృద్ధి

జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్



పుట్టపర్తి, : జిల్లాలో పరిశ్రమల స్థాపన వల్లనే ఆర్థిక ప్రగతి సాధ్యం అవుతుందని జిల్లా కలెక్టర్ టి. ఎస్. చేతన్ తెలిపారు. శుక్రవారం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లాలో పరిశ్రమల స్థాపనకు మరియు జిల్లాలో వివిధ ప్రాంతాలలో సోలార్ ప్రాజెక్ట్ ఏర్పాటుకు సంబంధించి భూసేకరణ అంశాలపై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్, ఏపీఐఐసీ పుట్టపర్తి ఆర్డిఓ సువర్ణ, పెనుగొండ ఆర్డిఓ ఆనంద్ కుమార్, కదిరి ఆర్డిఓ శర్మ, ధర్మవరం ఆర్డీవో మహేష్, ఎస్ డి సి సూర్యనారాయణ రెడ్డి, ఎడి సర్వే విజయశాంతి, ఏపీఐఐసీ జోనల్ మేనేజర్ సోనీ, సోలార్ ప్రాజెక్ట్ పి.డి. శివ శంకర్ నాయుడు వివిధ మండలాల తాసిల్దారులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో పారిశ్రామిక వాడలు మరియు సోలార్ ప్రాజెక్ట్ ఏర్పాటుకు కు చర్యలు తీసుకోవడం జరిగిందని ఇందులో భాగంగా జిల్లాలో పరిశ్రమల స్థాపన జరిగితే నిరుద్యోగ యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలతో పాటు ఆదాయ రంగం పెరిగి ఈ ప్రాంతం మరింతగా అభివృద్ధి చెందే అవకాశం ఉంటుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. దీనికైఅవసరమైన భూసేకరణ కార్యక్రమం సత్వరమే పూర్తిచేయాలనిఆదేశించారు. ఇప్పటివరకు 7000 మెగా సోలార్ ప్రాజెక్టుకు సంబంధించి 35 వేల ఎకరాలు అవసరం కాగా ఇందులో మడకశిర ప్రాంతంలో 25 వేల ఎకరాల వరకు గుర్తించడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. అవసరమైన భూ సేకరణకు గ్రామసభలు నిర్వహించి ప్రైవేట్ భూములు ఉన్న రైతులను సంప్రదించి వారి అనుమతిలను నివేదిక రూపంలో వచ్చే నెల 15 తారీకు లోగా సమర్పించాలని, రొద్దం,రోళ్ల, ఆగలి, మడకశిర గుడిబండ,యన్.పి.కుంట,తలుపు ల రామగిరి, అమడగూరు తాసిల్దారులకు కలెక్టర్ ఆదేశించారు. అదేవిధంగా జిల్లాలో 5 పారిశ్రామిక హక్కు ఏర్పాట్లు భాగంగా కనుక పల్లి రామగిరి మండలాలలో సోలార్ పార్కుల కోసం భూమిని గుర్తించాలని ఆదేశించారు. పై రెండు తెలిపిన ముఖ్య అంశాలలో సత్వరమే భూసేకరణ కార్యక్రమం పూర్తి చేయాలని తెలిపారు.

## యుద్ధం చేయాల్సి వచ్చినప్పుడు అరచేయి కూడా ఆయుధం అవుతుంది.

-మినీమహానాడులో మాట్లాడుతున్న పరిటాలశ్రీరామ్

-నాయకులు, కార్యకర్తలతో పరిటాలశ్రీరామ్

-హాజరైన కార్యకర్తలు

-మీరేం తప్పొప్పోచేసిన నేను మీ కోసం వస్తా

-నాకు ఓపిక నేర్పింది ధర్మవరమే

-మినీమహానాడులో పరిటాలశ్రీరామ్










ధర్మవరం, : యుద్ధం తప్పదన్నప్పుడు అరచెయ్యి కూడా అయ ధంగా మారుతుందని ధర్మవరం నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జ్ పరిటాలశ్రీరామ్ అన్నారు. ధర్మవరం నియోజకవర్గ మినీమహానాడుకార్యక్రమం మారుతీరాఘవేం ద్రస్వామి కల్యాణమండపంలో శుక్రవారం నియోజకవర్గ క్లస్టర్ ఇన్చార్జ్ చిం తలపల్లిమహేష్ చౌదరి అధ్యక్షతన జరిగింది.. పరిటాల శ్రీరామ్ ఆధ్వర్యంలో మినీమహానాడు కార్యక్రమంలో టీడీపీ జిల్లా అధ్యక్షుడు అంజినప్ప, ఏపీ సీడ్స్ రాష్ట్ర కార్పొరేషన్ డైరెక్టర్ కమతం కాటమయ్య గతంలో ముందుగా చేనేత ప్రముఖులు టిడిపి నాయకుడు సంద రాఘవ పరిటాల శ్రీరామ్కు క్రేన్ ద్వారా గజమాలతో సత్కరించారు. అనంతరం ఎన్టీఆర్, పరిటాల రవీంద్ర విగ్రహాలకు పూలమాలలు వేసి నివారణ అర్పించారు. నాయకులు, కార్యకర్తలు పరిటాల శ్రీరామ్ కు పూలమాలలతో సత్కరించారు. అలాగే ఇటీవల ఉగ్రవాదుల దాడిలో మరణించిన వీర జవాన్లకు సంతాపం ప్రకటించి రెండు నిమిషాలు మౌనం పాటించారు. అనంతరం పరిటాల శ్రీరామ్ మాట్లాడుతూ.... పచ్చకం దువా అంటే వ్యసనం అని దానిని ఒక్కసారి పట్టుకుంటే వదలలేని విధంగా బంధం ఏర్పడుతుంది. ఎన్టీఆర్ పార్టీ స్థాపించిన తర్వాతనే దేశంలో తెలుగోడి సత్తా తెలిసిందని చరిత్రలో మన పార్టీకి ఒక పేజీ వచ్చిందన్నారు. ఎన్టీఆర్ తరువాత పార్టీని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎన్నో మెట్లు ఎక్కించారు. ప్రస్తుతం నారా లోకేష్ ఆధ్వర్యంలో పార్టీ మరింత బలంగా మారింది. ఐదేళ్లపాటు వైసీపీ రాక్షసుల పాలనలో పార్టీ నాయకులు, కార్యకర్తలు ఎన్నో ఇబ్బందులు పడ్డారు. ప్రజల పక్షాన పోరాడి పార్టీని అధికారంలోకి తీసుకొచ్చారు. మనం ధర్మవరం ఎమ్మెల్యే అవ్వాలని కోరాడలేదని వైసీపీ నుంచి ప్రజలకు విముక్తి కల్పించాలన్న ఉద్దేశంతోనే పనిచేశామన్నారు. అయితే గత 11 నెలలుగా జరుగుతున్న సంఘటనను చూసి ఎవరు మైండ్ డైవర్ట్ చేసుకోకూడదు మనం ప్రతిపక్షంలో ఉన్నప్పుడు చూసిన వాటికంటే ఇవి గొప్పవేమి కావు... పెద్దవి అంతకన్నా కాదు అన్నారు. ఇంకా నాలుగేళ్ల సమయం ఉందని అందరికీ మంచి రోజులు వస్తుందన్నారు. అయితే కొందరు అడుగులకు మడుగులు ఒత్తుతూ చూడలేదు అన్నట్లు వ్యవహరిస్తున్నారు. అలాంటి వారిని మరిచిపోమన్నారు. ప్రతి ఒక్కరూ ఓపికగా ఉండాలని నాకు ధర్మవరం ఎంతో ఓపికనిచ్చింది అని, కానీ నాలో ఉన్న ఒరిజినల్ మాత్రం అలాగే ఉందన్నారు. అవసరమైతే అరాచై కూడా ఆయుధంలా కూడా వాడాల్సి ఉందన్నారు. అప్పుడు డబల్ గేమ్ ఆడే వాళ్ళ దగ్గరి నుంచి నాకు దండాలు పెడుతున్నారు. గ్రామాల్లో నాయకుడు మాట చెల్లుబాటు కాలేదంటే అది మరణంతో సమానమని, మీరు గ్రామాల్లో స్పష్టంగా కార్యాలయాలకు వెళ్లి ప్రజల కోసం పనిచేసుకోవాలన్నారు. పరిటాల రవి పూర్తిగా మనం ముందుకు వెళ్లామన్నారు. మీరు తప్పు చేసిన ఉప్పు చేసిన మీ వెంట ఉండాల్సిందేనని పరిటాల శ్రీరామ్ అన్నారు. ఇటీవల పద్మభూషణ్ అవార్డు దక్కించుకున్న ఎమ్మెల్యే బాలకృష్ణకు శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా అధ్యక్షుడు అంజనప్ప మాట్లాడుతూ...... ధర్మవరంలో కూటమి గెలుపు కోసం టిడిపి కార్యకర్తలు చేసిన కష్టాన్ని ఎవరు మరువలేరన్నారు. వారికి అండగా సీఎం చంద్రబాబు, జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్, పరిటాల శ్రీరామ్ ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్లు, నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చారు.

## ప్రజా దర్బార్ తో....సమస్యలకు మంచి వేదిక.

-ధర్మవరం ఎన్డీఏ కార్యాలయంలో ప్రజాదర్బార్ ప్రజల అభ్యర్థనలకు స్పందనగా శీఘ్ర చర్యలు.

-ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ మార్గదర్శనంలో ప్రజల సమస్యలపై తక్షణ స్పందన.

-ప్రతి పౌరుడి సమస్యను మనదిగా భావిస్తాం.

-మంత్రి నియోజకవర్గ ఇన్చార్జి హిందూ టైగర్ హరీష్ బాబు.





ధర్మవరం రూరల్, : ధర్మవరం ఎన్డీఏ కార్యాలయంలో శుక్రవారం జరిగిన ప్రజాదర్బార్కు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆదేశాల మేరకు ఈ ప్రజాదర్బార్ను మంత్రి నియోజకవర్గ ఇంచార్జ్ హరీష్ బాబు నిర్వహించారు. ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకునేందుకు, వాటికి తక్షణమే పరిష్కార మార్గాలు సూచించేందుకు ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో మౌలిక సదుపాయాల కొరత, పింఛన్ పునరుద్ధరణ, హౌసింగ్ పథకాల్లో జాప్యం, డ్రైనేజ్, రోడ్లు, మంచినీటి సమస్యలు తదితర అంశాలపై ప్రజలు తమ సమస్యలను వినిపించారు. ఈ సందర్భంగా హరీష్ బాబు మాట్లాడుతూ....... ప్రతి ఒక్క పౌరుడి సమస్యను మనదిగా భావించి, పరిష్కారం కోసం నిస్వార్థంగా కృషి చేయడమే భారతీయ జనతా పార్టీ ధ్యేయం. మా నేత సత్యకుమార్ యాదవ్ మార్గదర్శనంలో ప్రజల సమస్యలను అధికార యంత్రాంగ దృష్టికి తీసుకెళ్లి తక్షణ చర్యలు చేపడతాం, అని పేర్కొన్నారు. ప్రజాదర్బార్లో వచ్చిన ప్రతి విజ్ఞప్తిని లిఖితపూర్వకంగా నమోదు చేసి, సంబంధిత శాఖలకు ఫార్వర్డ్ చేయడం జరిగింది. కొన్ని అత్యవసర అంశాలపై వెంటనే స్పందించి అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడి చర్యలు తీసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు, మరియు స్థానిక ప్రజలు భారీగా పాల్గొన్నారు. ప్రజాదర్బార్కు వచ్చిన ప్రజలు ఈ కార్యక్రమాన్ని సత్కరించి, తమ సమస్యలు వినిపించే అవకాశం కల్పించినందుకు బీజేపీకి కృతజ్ఞతలు తెలిపారు.

## ఆర్డీవో గారు.... ప్లంబర్స్ కు న్యాయం చేయండి.

-నాలుగో రోజుకు చేరిన ప్లంబర్ రిలే దీక్షలు.

-ఉద్యమాలను అధికారులు నీరు కార్చే విధంగా వ్యవహరిస్తున్నారు.

-కాంగ్రెస్, చేనేత కార్మిక సంఘం, విద్యార్థి సంఘాలు సంపూర్ణ మద్దతు.




ధర్మవరం రూరల్ : దొంగ పట్టాలను తొలగించి అర్హులైన ప్లంబర్స్ కు ఆ పట్టాలు దగ్గర చూడాలని ప్లంబర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సిపిఐ సహకారం చేపడుతున్న రిలే నిరాహార దీక్షలు శుక్రవారం నాలుగో రోజుకు చేరాయి. ఈ సందర్భంగా నిరాహార దీక్షలకు చేతి వృత్తుదారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు జింక చలపతి, ఉమ్మడి అనంతపురం జిల్లా అధ్యక్షుడు నాగప్ప, సిపిఐ పట్టణ కార్యదర్శి పూలశెట్టి రవికుమార్, ఏఐటీయూసీ నాయకులు ఎర్రం శెట్టి రమణ చేనేత కార్మిక సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు గుర్రం వెంకటస్వామి,కాంగ్రెస్ పార్టీ నాయకులు తుంపర్తి పరమేష్ , ఏఐఎస్ఎఫ్ విద్యార్థి సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి, పోతులయ్య కార్మికులకు మద్దతు ప్రకటించారు. కార్మికుల రిలే దీక్షలకు హాజరైన చేతివృత్తుదారుల సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి లింగమయ్య మాట్లాడుతూ...కార్మికుల సమస్యల గురించి ధర్మవరం పట్టణంలో గత రెండు నెలలుగా ప్లంబర్స్ అండ్ ఎలక్ట్రిషన్ కార్మికులు 650 -2,సర్వేనెంబర్ లో వారికి జరిగిన అన్యాయం గురించి విచారణ చేపట్టాలని కార్మికులు చేస్తున్న ఉద్యమాల ను రెవిన్యూ అధికారులు నీరు కార్చే విధంగా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆయన ఆరోపించారు. 4 రోజులుగా ప్లంబర్స్ ఎలక్ట్రిషన్స్ కార్మికులు రిలే దీక్షలు చేస్తున్న ఆర్డీవో ఎటువంటి స్పందన లేకుండా కార్మికులు సమస్యలను పట్టించుకోకుండా వ్యవహరించడంలో అంతరాయం ఏమిటో అర్థం కావడం లేదు. రాజకీయ నాయకులకి కబ్జా కోరులకి రెవిన్యూ అధికారులు అండగా ఉంటూ కార్మికులకు అన్యాయం చేసే విధంగా ప్రవర్తిస్తున్నారని ఆయన విమర్శించారు. ఇది ఇలాగే కొనసాగితే కార్మికులను ప్రజాసంఘాల నాయకులను, మేధావులను, అఖిలపక్ష పార్టీ నాయకులు పాల్గొన్నారు.


# బోయింగ్ స్టార్‌లైనర్‌లో మళ్లీ ప్రయాణానికి సిద్ధం.. ప్రకటించిన సునీతా విలియమ్స్..!



అవకాశం వస్తే బోయింగ్ స్టార్ లైనర్‌లో మరోసారి ఐఎస్ఎస్‌కు ప్రయాణానికి సిద్ధంగా ఉన్నామని నాసా వ్యోమగాములు సునీతా విలియమ్స్, బుచ్ విల్మోర్ ప్రకటించారు. స్టార్‌లైనర్ క్యాప్సూల్ గతేడాది జూన్‌లో ఇంటర్నేషనల్ స్పేస్ స్టేషన్‌కు వెళ్లి అక్కడే చిక్కుకుపోగా.. దాదాపు తొమ్మిది నెలల తర్వాత స్పేస్‌ఎక్స్ డ్రాగన్ క్యాప్సూల్ వారిద్దరిని భూమిపైకి తీసుకువచ్చింది. హ్యూస్టన్‌లోని జాన్సన్ స్పేస్ సెంటర్ వద్ద నిర్వహించిన మీడియా సమావేశంలో సునీత విలియమ్స్, బుచ్ విల్మోర్, నిక్ హేగ్ మాట్లాడారు. మిషన్ విజయవంతం అయ్యేందుకు సహకరించిన నాసాకు ధన్యవాదాలు తెలిపింది. గతంలో తీసుకున్న ట్రైనింగ్ తమను ఐఎస్ఎస్‌కు తీసుకువెళ్లేలా సిద్ధం చేసిందని.. దేశవ్యాప్తంగా ఉన్న మిషన్ కంట్రోల్ బృందాలు తాము తిరిగి తమను భూమిపైకి తీసుకురావడం, పునరావాసం, కొత్త సవాళ్లను ఎదుర్కొనేందుకు ఎంతో సహకారం అందించారన్నారు. తాను భూమిపైకి వచ్చాక ఇప్పటికే మూడు మైళ్ల దూరం పరుగెత్తానన్నారు. స్పేస్ నుంచి భూమిపైకి వచ్చాక కొన్ని మార్పులు ఉంటాయని.. అందుకు తగినట్లుగా సర్దుబాట్లు అవసరమవుతాయన్నారు. తాను సాధారణ స్థితికి వచ్చేందుకు సహకరించిన ట్రైనర్స్‌కు ధన్యవాదాలు తెలిపారు. ఐఎస్ఎస్‌లో ఉన్న సమయంలో తమ టాస్క్‌ల్లో భాగంగా ఎన్నో సైన్స్ ప్రయోగాలు చేపట్టామని, శిక్షణ పొందినట్లు పేర్కొన్నారు. స్టార్‌లైనర్‌కు చాలా సామర్థ్యం ఉందని, అది విజయవంతం కావాలని ఆమె కోరుకుంటున్నట్లు విలియమ్స్ తెలిపారు. బుచ్ విల్మోర్ మాట్లాడుతూ.. బోయింగ్ స్టార్‌లైనర్ క్యాప్సూల్‌లో తప్పులు ఉన్నాయని.. తాము ఎదుర్కొన్న సమస్యలన్నింటిని పరిష్కరించి.. విజయవంతం చేస్తామన్నారు. ఇదిలా ఉండగా.. సునీతా విలియమ్స్, విల్మోర్ ఇద్దరూ ఐఎస్ఎస్‌లో 286 రోజుల పాటు ఉండిపోయారు. షెడ్యూల్ చేసిన సమయం కంటే 278 రోజులు ఎక్కువ కావడం విశేషం. జూన్ 5న బోయింగ్ తొలి స్పేస్‌షిప్‌లో ఐఎస్ఎస్‌కు వెళ్లారు. ఆ తర్వాత థ్రస్టర్స్ పని చేయకపోవడం, హీలియం లీక్ తదితర సాంకేతిక సమస్యలను ఎదుర్కొంది. దాంతో నాసా స్టార్‌లైనర్‌లో వారిని తీసుకురావడం చాలా ప్రమాదకరమని భావించింది. చివరకు స్పేస్‌ఎక్స్ సహాయం తీసుకువచ్చేందుకు నిర్ణయించింది. దాంతో ఇద్దరిని భూమిపైకి తీసుకురావడం ఆలస్యమైంది. వారం రోజుల అంతరిక్ష యాత్ర దాదాపు 286 రోజులు సాగింది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ స్పేస్‌ఎక్స్, ఎలోన్ మస్క్‌ని మిషన్‌ను త్వరగా పూర్తి చేయాలని కోరారు. మార్చి 18న ఫ్లోరిడా తీరంలో స్పేస్‌ఎక్స్ క్యాప్సూల్ వ్యోమగాములను భూమిపై విజయవంతంగా దింపింది.

# అన్వేషి అక్షర తపస్వి..

## నేడు కపిలవాయి లింగమూర్తి జయంతి



కలం బరువును మాత్రమే మోయగల శరీరం, సాహిత్య లోకాలన్నింటినీ తడిమి చూడగల క్రాంత దర్శిత్వం ఆయన సొంతం. ఆయన కలంలోంచి కళ్లు తెరిపించే కవిత్వం జాలువారింది. అబ్బుర పరచే పరిశోధనా గ్రంథాలు అవతరించాయి. ఒకటా రెండా శతాధికం! ఆ మహారచయితే డా. కపిలవాయి లింగమూర్తి (1928 2018). సాహిత్యంలోని క్లిష్టమైన ప్రక్రియలు అనగా చిత్రపది, బంధాలు, శబ్దపది, అలంకారాలు, యతులతో చమత్కారాలు వంటివి వీరిరచనలలో చాలా కనిపిస్తాయి. భాషాసముద్రపు లోతుల్లోకి దిగి తెలుగుపలుకుబడిపై ప్రత్యేకాధికారం పొందారు. ఉమ్మడిపాలమూరు జిల్లాలో విస్తృతంగా పర్యటించి మరుగునపడిన శాసనాలు, చరిత్ర, జానపదుల నోళ్లలో నానే అపూర్వమైన, విలువైన విషయాలను గ్రంథస్థం చేశారు. 'ఒక్క సిరా చుక్కలక్ష మెదళ్ళ కదలిక' అన్న కాళోజీ వాక్యంతో అన్వయిస్తే కపిలవాయి సృజించిన వేల అక్షరాలు ఎంతమంది మెదళ్లకు పదును పెట్టినవో. లింగమూర్తిగారు 1928 మార్చి 31న (ప్రభవ మాఘ శుద్ధనవమి నాడు) నాగర్‌కర్నూలు జిల్లా బలుమూరు మండలం జినుకుంట గ్రామంలో ఒక పండిత వంశంలో మాణిక్యాంబ, వెంకటాచలం దంపతుల గర్భశుక్తి ముక్తాఫలంగా జన్మించినారు. అమరాబాదులో మేనమామగారైన చేపూరు పెద్దలక్ష్మయ్యగారి దగ్గర పెరిగి విద్యాబుద్ధులు నేర్చి సంస్కృతాంధ్ర నిఘంటువులు, పురాణేతిహాసాలు, కావ్యనాటకాలు, జ్యోతిష్య, శ్రౌతాది శాస్త్రాలు నేర్చారు. వారు మొదలు కొంతకాలం స్వర్ణకార వృత్తిపని చేసి తర్వాత ఉద్యోగ జీవితంలోకి మారి అపూర్వమైన సాహిత్య సృజన చేశారు. నిత్య సాహితీ కృషీవలుడైన కపిలవాయి లింగమూర్తి 157దాకా గ్రంథాలు రాశారు. వీనిలో వివిధ ప్రక్రియలలో వెలువరించినవి 94. పరిష్కృత, సంపాదక, సంకలనాల రచనలు 63. ప్రక్రియలలో శతకాలు, కావ్యాలు, ఉదాహరణలు, సంకీర్తనలు, హరికథలు, వచనగేయ పద్యకృతులు 41. వచనరచనలలో ఆధ్యాత్మిక రచనలు, కథలు, నవలలు, నాటికలు, స్థలచరిత్రలు, జీవితచరిత్రలు, నిఘంటువులు, అనువాద రచనలు మొత్తం 53. లింగమూర్తిగారు వివిధ విషయాలపై వందలాదిగా వ్యాసాలు రాశారు. అవి అనేక ప్రముఖ పత్రికలలో ప్రచురింపబడ్డాయి. వానిలో సాహిత్య, ఆధ్యాత్మిక, చారిత్రక, పుస్తకపరిచయాలు, కవులపరిచయాలు, విశ్వకర్మ సాహిత్యవ్యాసాలు ఉన్నాయి. అవి ముద్రితాలు, అముద్రితాలు కలిపి 430 దాకా ఉంటాయి. వీరు చాలామంది రచయితల పుస్తకాలకు ముందుమాటలు, పీఠికలు, అభిప్రాయాలు రాసిపెట్టారు. చాలా పుస్తకాలు పరిష్కరించి వాటికి వివరమైన పీఠికలు రాశారు. అవి అన్నీ కలిపి 320 దాకా ఉంటాయి. ప్రచురించిన గ్రంథాలలో ఆర్యశతకము (చిత్రపది పదాల గారడి), దుర్గాభర్గ శతకము (అలంకార యతి లక్షణాలు), ఉమామహేశ్వరం హరికథ, సుబ్రహ్మణ్యోదాహరణము (పాలెంసుబ్బయ్య జీవితచరిత్ర), ప్రబోధ పటాహము (సామాజిక గేయాలు), శ్రీమత్ ప్రతాప గిరిఖండము (అమరబాదు స్థలచరిత్ర) కుటుంబ గీత (కుటుంబ నియంత్రణ ఆవశ్యకతను తెలిపే కావ్యం), భాగవత కథాతత్వము (పది భాగవతకథలకు వ్యవహారికమైన వివరణ), గీతాచతుష్టథం (భగవద్గీత, ఉత్తరగీత, ఉద్ధవగీత, భ్రమరగీతల సారాంశము), జీవుడు %-% దేవుడు (పురాణాలలోని సంఘటన లను నేటి సమాజానికి అన్వయిస్తూ రాసిన విశ్లేషాత్మక రచన), పాలమూరు జిల్లా దేవాలయాలు (జిల్లాలోని 300 ప్రాచీన, ఆధునికదేవాలయాల చరిత్ర), గురు గోవిందమాంబ చరిత్ర, ఉమ్మడి పాలమూరు కవిపండిత వంశాలు, యోగులు, ఉప్పునూతల కథ, ఆంధ్ర పూర్ణాచార్యులు (చారిత్రక నవల), పద్యకథా పరిమళం, కపిలవాయి కథానికలు, కావ్యగణపతి అష్టోత్తరము (కావ్యాలలోని 108 గణపతి స్తుతులకు వ్యాఖ్యానం), స్వర్ణశకలాలు (90 కావ్యాల్లోని స్వర్ణాభరణాలను గురించిన వివరణ), రుద్రాధ్యాయము (సామాజిక చారిత్రక వ్యాఖ్యానం) మాంగల్యశాస్త్రము (ప్రాచీన ఆభరణాల విశేషాలు, వివరాలు), హనుమచ్చహస్రము (హనుమంతుడి వేయినామాలకు వ్యాఖ్యానము), మా భగోట (సవివర కుటుంబ చరిత్ర), రాజరథం (నాటకం), పీఠికలు (330 పుస్తకాలకు వ్రాసినవి), పామర సస్కృతము (6000 పాలమూరు మాండలికాల సేకరణ), విశ్వ బ్రాహ్మణుల సంస్కృతీ అనుకరణము (కన్నడ నుండి అనువాద రచన) కొన్ని మాత్రమే. పరిష్కృత రచనలలో సాలగ్రామశాస్త్రము, (సాలగ్రామం పుట్టుక వాని భేదాలు, మహత్యము, పూజావిధానము వివరించిన రచన), యోగసక్తా పరిణయము, యయాతి చరిత్ర (అచ్చతెలుగుకావ్యం), ఆరు అముద్రిత శతకాలు, మనోబుద్ధిర్వివాదము, సంక్షిప్త ఆబ్దిక విధానము, శ్రీ మదాంధ్ర పూర్ణాచార్య ప్రభావము ముఖ్యమైనవి. కపిలవాయి ఏడుదశాబ్దాల సాహితీకృషికి గుర్తింపుగా పొట్టిశ్రీరాములు తెలుగువిశ్వవిద్యాలయం 13వ స్నాతకోత్సవంలో 30-08-2014న గౌరవ డీ.లిట్ సత్కృతిని అందించింది. ఆయన రాసిన శతాధిక గ్రంథాలలో కొన్నింటిని మాత్రం పరిచయం చేస్తాను. ఒక్కొక్క గ్రంథంపైన ఒక్కో పీహెచ్‌డీ చేయొచ్చు. తెలంగాణ పదకోశాల్లో 'పామర సంస్కృతం' విశిష్టమైంది. దశాబ్దాలపాటు పల్లెప్రజలతో మమేకమై ఈ పదాలను, జాతీయాలను, సామెతలను సేకరించారు. ఈ పదకోశ నిర్మాణానికి డా.కపిలవాయి లింగమూర్తిగారిని గడియారం రామకృష్ణశర్మ, వావిలాల గోపాలకష్ణయ్య ప్రోత్సహించారు. ఇక్కడ పామరులు అనగా జానపదులు. తెలంగాణ పల్లె ప్రజలు శిష్ట వ్యావహారిక పదాలని తమకు అనుగుణంగా మార్చుకొని మాట్లాడతారు. 'పామర సంస్కృతం అనగా పామరుడు తాను సంస్కరించుకున్న భాష అనే అర్థంలో ఈ పేరుంచా ను' అని లింగమూర్తి గారు పేర్కొన్నారు. పామర సంస్కృతంలో పదాలకు అర్థాలతో పాటు పద్యపాదాలు, పాటల పల్లవులు, నానార్థాలు, పర్యాయపదాలు, జాతీయాలు, సామెతలు, న్యాయాలు, పదవివరణ, రూపసాధన, పదవ్యుత్పత్తి, అన్యదేశ్యాలు అనుబంధంలో ఇచ్చినవాటిని స్థాలీపులాకన్యాయంగా పరిశీలించడం జరుగుతుంది. ఆయన రాసిన మరో అపూర్వ గ్రంథం మాంగళ్యశాస్త్రం. ఇది తాళపత్రాలలో వారి తాతగారి గ్రంథాలయంలో దొరికింది. మన ఆభరణాలు, వాటి చరిత్ర తెలుగువారి సొమ్ముల స్వరూపాలు, వివాహాభరణాల విశేషాలు వంటి అంశాలు ఇందులో ఉన్నాయి. ఇంకా ఇందులో మాంగళ్యాల వివిధ రూపాల గురించి, వీస్త్రీల కాలిమెట్టెలు, చేతిగాజుల గురించి కూడా సవివరంగా తెలిపారు. ఇక రెండవది సాలగ్రామం. ఇది వారి కుటుంబచరిత్ర. మా భగోటాకు సంక్షిప్తీకరణ. ఈ ఆత్మకథలో అటు స్వర్ణశిల్పంతోపాటు మరిన్ని విద్యలలో రాణించిన ఒక స్త్రీమూర్తి కనబడుతుంది. ఆమే మేడిపూరు గోవిందమ్మ. చిన్నతనంలో భర్త చనిపోవడంతో తండ్రి, అన్నల వద్ద స్వర్ణశిల్పంతో పాటు అన్నివిద్యలు నేర్చుకున్న ప్రతిభావంతురాలు. ఆమె లింగమూర్తిగారి తాతగారైన సింగవట్నానికి స్వర్ణశిల్పంలో శిక్షణ ఇచ్చింది. తోలుబొమ్మలాట ఆడేవారిలో ఉన్న చిత్రకారులతో పౌరాణిక చిత్రాలు గీయించి సింగవట్నానికి వాటిద్వారా చెక్కడం పనికి కావలసిన చిత్రలేఖనం

# 'గ్రోక్' చేయని కేసీఆర్ విశ్లేషణ




నేర్పించిన బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ గురించి [illegible] 'గ్రోక్' [illegible] వెలువడ్డాయి. నాయకుల గురించి, వారి శక్తి సామర్థ్యాల గురించి ప్రశ్నలకు మనుషులు తమ అభిప్రాయాలు తెలియజేయటం మనకు ఇంతవరకు తెలిసిన విషయం. ప్రపంచం అత్యాధునిక సాంకేతిక యుగంలోకి ప్రవేశిస్తున్న దశలో యంత్రాలు ఆ పని చేయటం ఒక కొత్త అనుభవం. విచిత్రమైన అనుభవం కూడా. కేసీఆర్ గురించి 'గ్రోక్' ఇచ్చిన వివరణలు ఇంతకాలం రికార్డులలో నమోదై, ప్రజలు కూడా మాట్లాడుకుంటున్నవే. అందుకు ఇప్పుడిది ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ ధృవీకరణ అన్నమాట. అయితే, కేసీఆర్ నాయకత్వం గురించి ప్రజలు గాని, 'గ్రోక్' గాని శాస్త్రబద్ధంగా చేయని విశ్లేషణలు కొన్నున్నాయి. అవేమిటో చూద్దాం. బీఆర్ఎస్ పార్టీ స్థాపితమై 25 ఏండ్లు పూర్తవుతున్న వేళ ఈ నెల ఆఖరున వరంగల్‌లో రజతోత్సవ సభ జరుపుకోనున్నది. అటువంటి సందర్భాన్ని పురస్కరించుకొని పార్టీ గురించి, నాయకత్వం గురించి, పార్టీ ప్రభుత్వం గురించి చెప్పుకోవలసినవి అనేకం ఉంటాయి. అవన్నీ వర్తమానానికి, భవిష్యత్తుకు అవసరమైనవే గాక, గత చరిత్రలో భాగం కూడా కనుక. తెలంగాణ చరిత్ర, తెలుగు వారి చరిత్ర, దక్షిణాది చరిత్ర, భారతదేశ చరిత్ర, రాష్ట్రాల చరిత్ర, ఫెడరలిజం చరిత్ర, అభివృద్ధి సంక్షేమాల చరిత్ర, పరిపాలనా చరిత్రలతో పాటు నాయకత్వ చరిత్రలలో కూడా ఇవి భాగమవుతాయి. అవి ఏవి? ఏ విధంగా? అన్నది రజతోత్సవ సభలలోగా రాసుకోవటం సాధ్యం కానిది గనుక, ఆ పని ఆ తర్వాతనైనా జరగాలి. ప్రస్తుతానికి వస్తే, 'గ్రోక్' సమాధానాల వివరాలు ఏవైనప్పటికీ అవి ప్రధానంగా రెండు కోణాలను స్పృశించాయి. ఒకటి, యథాతథంగా కేసీఆర్ నాయకత్వం. రెండు, తన పరిపాలన. 'గ్రోక్' పేర్కొన్న వివిధ విషయాలన్నీ ఈ రెండింటిలోకి ఇమిడిపోతాయి. మొదట అనుకున్నట్టు పరిపాలన గురించిన వివరాలు రికార్డులలో నమోదైనవి, ప్రజలు మాట్లాడుకుంటున్నవి, దానితో పాటు ఇప్పుడు 'గ్రోక్' సమాధానాలలోనూ ప్రస్తావనకు వచ్చినవే అయినందున ఇక్కడ మళ్లీ రాయనవసరం లేదు. అయితే ఒకటి, ఈ తెలిసిన విషయాలైనా స్థూలంగా, చెదురుమదురుగా మాట్లాడుకుంటున్నవి, రికార్డులలో సబ్జెక్టుల వారీగా విడివిడిగా పేర్కొంటున్నవి మాత్రమే. వాటన్నింటిని ఒకచోట చేర్చి, ఒక పద్ధతి ప్రకారం విశ్లేషించి, సమగ్ర రూపం ఇచ్చే ప్రయత్నం ఇంకా జరగవలసి ఉన్నది. కేసీఆర్ నాయకత్వ విశ్లేషణ అన్నది కూడా ఇందులో భాగమైనదే. 'గ్రోక్' తన సమాధానాలలో ఆయన నాయకత్వం గురించి ఒకటి రెండు మాటలు ప్రశంసాపూర్వకంగా ప్రకటించింది. అవి ఈ విధంగా ఉన్నాయి. 'శూన్యం నుంచి రాజకీయ శక్తిని సృజించి, తెలంగాణను జాగృతం చేసి, ఉద్యమాన్ని నడిపించి, రాష్ట్రాన్ని సాధించి, అభివృద్ధి చేసి చూపించిన గొప్ప నాయకుడు. కేసీఆర్ ఈజ్ హిస్టరీ ఆఫ్ తెలంగాణ. రాజకీయాల్లో విశ్వసనీయతకు, నాయకత్వ లక్షణాలకు చిరునామాగా కేసీఆర్‌ను చెప్తాను. టీఆర్ఎస్ (బీఆర్ఎస్) నిర్మాణంలో, తెలంగాణ రాష్ట్ర సాధనోద్యమాన్ని ముందుండి నడపడంలో, కేసీఆర్ అన్నీ తానై నిలిచారు. ఆయనకు దూరదృష్టి, పట్టుదల, దార్శనికత అపారంగా ఉన్నాయి'. పరిపాలన గురించిన మాటలు అనేకం ఉన్నప్పటికీ, ప్రస్తుతం చర్చిస్తున్నది నాయకత్వ కోణం గురించి మాత్రమే అయినందున, అందుగురించి 'గ్రోక్' అన్నదేమిటో పైన చూశాము. ఆ మాటలను గమనించినప్పుడు అందులోని ఒక్కొక్క సూక్ష్మమైన మాట వెనుక కనిపించేది చాలా ఉంటుంది. అదే సమయంలో, మొదట అనుకున్నట్లు, కేసీఆర్ నాయకత్వం గురించి 'గ్రోక్' చెప్పనివీ, ప్రజలు గుర్తించనివీ అయిన శాస్త్రీయమైన కోణాలు, విశ్లేషణలు కొన్ని ఉంటాయి. అవేమిటో ఇప్పుడు చూద్దాము. నాయకత్వానికి మొత్తం 12 కోణాలుంటాయి. అవేమిటో ముందు చెప్పుకొని, తర్వాత వివరాలలోకి వెళదాము. అదే క్రమంలో వాటిని కేసీఆర్‌కు వర్తింపజేసేందుకు ప్రయత్నిద్దాము. కోణాలనేవి, 1. విషయ అధ్యయనం, 2. ఆ అధ్యయనం ప్రకారం సిద్ధాంతీకరణ, 3.తనతో ఏకీభవించే ఒక చిన్న బృందాన్ని తొలి దశలో వెంట చేర్చుకోవటం, 4.భావజాల వ్యాప్తి, 5.పార్టీ నిర్మాణం, 6.ప్రజలను కదిలించటం, 7.కదులుతున్న ప్రజలను సంఘటితపరచటం, 8. ఉద్యమ నిర్వహణ, 9.ఉద్యమాన్ని విజయవంతం చేయటం, 10. ఉద్యమ దశ నాటి దార్శనికత ప్రకారం పరిపాలన. 11.ఓటమి ఎదురైనట్లయితే పునరుజ్జీ వం. 12.కొత్త తరం నాయకత్వ తయారీ. కేసీఆర్ ప్రయాణ క్రమాన్ని మొదటినుంచి గమనించినట్లయితే ఈ 12 కోణాలు కూడా మనకు అందులో కనిపిస్తాయి. వీటిని స్థూలదృష్టితో చూసినట్లయితే కొన్నింటి మధ్య తేడా తోచకపోవచ్చు. కానీ, సూక్ష్మదృష్టికి, ఆచరణాత్మకమైన దృష్టికి మాత్రం వాటి మధ్య తేడాలు స్పష్టంగా అర్థమవుతాయి. ఈ 12లో ప్రతి ఒక్కదానిని సమర్థవంతంగా, సక్రమంగా నాయకత్వం నిర్వహించగలిగితే మాత్రమే భవన నిర్మాణంలో ఇటుకలు ఒక్కొక్కటి సరిగా కుదురుకొని గోడ నిలిచే పద్ధతిలో ఉద్యమం తొలిదశ నుంచి చివరివరకు విజయవంతంగా సా గుతుంది. మధ్యలో ఏ ఒక్క ఇటుకను సరిగా పేర్చకున్నా నిర్మాణమంతా భంగపడినట్లుగానే ఉద్యమ విషయంలోనూ జరుగుతుం ది. ఈ పన్నెండు కూడా ఇంజిన్ వెనుక రైలు పెట్టెల వలె ఆటోమేటిక్‌గా సాగేవి కావు. ప్రతి ఒక్క దశను సమర్థవంతంగా నిర్వహిస్తేనే తర్వాత దశ సక్రమంగా ఏర్పాటై నిలిచి నడుస్తుంది. పై 12 కోణాలు, లేదా సూత్రాల ప్రకారం మొదటినుంచి చివరివరకు వ్యవహరించటంలోనే కేసీఆర్ నాయకత్వ అసాధారణ ప్రతిభ మనకు కనిపిస్తుంది. ఆ 12 సూత్రాలకు అనుగుణంగా ఆయన ఎప్పటికప్పుడు ఏమేమి చేస్తూ వచ్చారో ప్రత్యక్షంగా చూస్తూ వచ్చిన సన్నిహిత సహచరులు కొందరున్నారు. అదే ప్రణాళిక ప్రకారం వారు పూనుకొన్నట్లయితే, ఈ రజతోత్సవ కాలంలో ఈ సాధారణ చరిత్ర రచన సిద్ధించగలదు. మన దేశంలో అనేకానేక ఉద్యమాలు జరిగాయి. పలువిధాలైన లక్ష్యాలతో సాగాయి. స్వాతంత్ర్యానికి ముందు వలస పాలనకు, రాచరికాలకు వ్యతిరేకంగా. ఆ తర్వాత వేర్వేరు అంశాలపై. వీటన్నింటికి అనేకమంది నాయకులు కనిపిస్తారు. కాని ఈ మొత్తం 12 కోణాలు కూడా వ్యక్తిగత స్థాయిలో వర్తించేవారు కేసీఆర్ గాక మరెవరున్నారు, ఎందరున్నారు అంటే మాత్రం ఆలోచించవలసి వస్తుంది కొందరికి కొన్ని వర్తిస్తాయి. కానీ అన్నింటికి అన్నీ అంటే మాత్రం తప్పకుండా ఆలోచించవలసిన విషయమే. కాదంటే, అట్లా అనేవారు ఆ పేర్లను ముందుకు తేవటం ఉపయోగకరమవుతుంది. ఆ కోణాలన్నింటిని కేసీఆర్‌కు వర్తింపజేస్తూ వివరంగా రాయటం ఇక్కడ వీలయ్యేది కాదు. నా అతి పరిమిత జ్ఞానంతో నాకది సాధ్యమయ్యేదీ కాదు. అంతకుమించి, పైన అనుకున్నట్లు, ఆ పని చేయటం ఆయనకు మొదటినుంచి సన్నిహితులుగా ఉండి గమనించినవారికి మాత్రమే సాధ్యమయ్యే పని. అందువల్ల, మనకు తోచినంత వరకు, అది కూడా అతిక్లుప్తంగా చెప్పుకుందాం.

1. విషయ అధ్యయనం. ఇతరత్రా కూడా అధ్యయన శీలి అయిన కేసీఆర్, తెలంగాణ గురించిన చరిత్ర, ఆర్థికం, సమాజం, సంస్కృతి, రాజకీయం, భౌగోళికం, గత ప్రభుత్వాల పాలనలు, అన్యాయాలు, ప్రత్యేక రాష్ట్ర ఉద్యమాలతో పాటు ఇతర ఉద్యమాలు, పోరాటాలు, వనరులు, ప్రజల ఆకాంక్షలు, మనస్తత్వాలు, కాంగ్రెస్ సహా వివిధ పార్టీల పద్ధతులు, కేంద్ర విధానాలు మొదలైనవాటిపై నిరంతరం అధ్యయనం చేశారు. సుదీర్ఘ చర్చలు సాగించారు. ఆ పని ఇప్పటికీ చేస్తారు గాని ఇక్కడ చర్చిస్తున్నది ఉద్యమకాలం గురించి గనుక అందుకు పరిమితమవుతున్నాము. ఈ విధమైన సమగ్ర అధ్యయనం ఆయనకు తెలంగాణపై మరెవ్వరికీ లేని సమగ్ర అవగాహనను తెచ్చిపెట్టింది. ఆ తర్వాతి కాలానికంతా ఒక బలమైన బౌద్ధిక పునాదిగా పనిచేసింది.

2. సిద్ధాంతీకరణ. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కావాలన్న భావన కేసీఆర్ కన్న ముందునుంచి ఉన్నదే. కాని గతకాలపు ఉద్యమాల బలాబలాలను, లోటుపాట్లను, వైఫల్యాలను, నాయకత్వాల కారణంగా వాటి రాజీలను అర్థం చేసుకోవటమన్నది మొదలు చేయవలసిన పని. వర్తమాన పరిస్థితులను పరిశీలించి అందుకు ఈ అవగాహనను, అనుభవాలను వర్తింపజేసి, అందుకు అనుగుణంగా సాగి ఉద్యమాన్ని విజయవంతం చేయటం ఎట్లాగన్న సిద్ధాంతీకరణ రెండవ పని. వ్యూహరచన గాని, ఆ తర్వాత అనుకూల-ప్రతికూల పరిస్థితులను బట్టి ఎత్తుగడలు గాని అందుకు అనుగుణంగా ఉంటాయి. ఎప్పుడైనా ఎత్తుగడలలో పరిస్థితులను బట్టి మార్పులుండవచ్చు గాని, వ్యూహం, సిద్ధాంతం స్థిరంగా ఉంటాయి.

3. ఏకీభావం గల చిన్న బృందం. కార్యాచరణ దిశగా అడుగులు ముందుకు పడేందుకు తొలి దశలో ఒక చిన్న సహచర బృందం వెంట నిలవటం అవసరం. అనేక మహా ఉద్యమాలు, పార్టీలు మొదట చిన్న బృందాలు గానే ఆరంభమై విస్తరించాయి. ఆ బృందంలో మేధావులు, కార్యాచరణ చేసేవారు, నమ్మకమైన సహచరుల వంటి వారుంటారు. ఉద్యమ సంస్థ, లేదా పార్టీ నిర్మాణంలో ఇది తొలి దశ.

4. భావజాల వ్యాప్తి. తెలంగాణ రాష్ట్ర ఉద్యమాలు అంతకుముందు జరిగినప్పటికీ 25-30 సంవత్సరాలు గడిచేసరికి పరిస్థితులు మా రాయి. ఆర్థిక, సామాజిక, రాజకీయపరంగా. సమస్యలను బట్టి కూడా. అట్లానే ఒక కొత్త తరం ఉనికిలోకి వచ్చింది. ఆలోచనలు మారా యి. నక్సలైట్ ఉద్యమం తెలంగాణను ఒక ఊపు ఊపిన వెనుక మందగించినా ఆ భావజాల ప్రభావాలు కొంత ఇంకా మిగిలి ఉన్నా యి. బీసీ, దళిత, మహిళా చైతన్యాలు కొత్తగా ముందుకొచ్చాయి. రైతాంగం, యువకుల సమస్యలు తీవ్రమయ్యాయి. తెలంగాణ రాష్ట్ర కోరిక గతం కన్న ఇంకా మారుమూలలకు, కొత్త వర్గాలలోకి వ్యాపించి బలపడింది. ఈ మార్పులన్నింటిని పరిగణనలోకి తీసుకుంటూ భావజాలాన్ని రూపొందించటం, దానిని ప్రజలలో వ్యాపింపజేయటం. ప్రత్యర్థుల భావజాలాన్ని, ప్రచారాలను ఎదుర్కొనటం. కొత్త కొత్త వర్గాలను తమ భావజాల పరిధిలోకి తేవటం. తెలంగాణ రాదేమోనన్న నిరాశలను పోగొట్టడం.

5. పార్టీ నిర్మాణం, నిర్మించటంలో భాగంగా వీలైనంత మందికి అవకాశాలు కల్పించటం, పార్టీని మారుమూలలకు తీసుకువెళ్లటం, కార్యకర్తలు, స్థానిక నాయకుల తయారీ.

6. ప్రజలను కదిలించటం వేర్వేరు పద్ధతులలో జరుగుతుంది. రాజకీయ ప్రసంగాలు, ఇతరత్రా ప్రచారాలు, కళారూపాలు, వేర్వేరు తరగతుల వారి సమస్యలను అజెండాపైకి తేవటం, వారిని ఉద్యమంలో భాగస్వాములను చేయటం వంటి మార్గాలలో. ఒకసారి కదిలిన ప్రజలు ఇతరులను కదిలించటం కూడా ఇందులో భాగమే. వారికి అటువంటి ప్రేరణ నాయకత్వం కలిగిస్తుంది. ప్రజలను కదిలించటం ఉద్యమాలలో నిరంతర ప్రక్రియ.

7. ప్రజలను కదిలించటం వేరు, కదిలిన వారిని సంఘటితపరచటం వేరు. అట్లా సంఘటితం కూడా ఐనప్పుడు వారు ప్రేక్షక, వీక్షక పాత్ర నుంచి కార్యాచరణ వైపుకు కదులుతారు. ఉద్యమంతో వారి బంధం స్థిరపడుతుంది. ఆసక్తికరం ఏమంటే, అటువంటి బంధం ఏర్పడినప్పుడు ఒక వేళ ఉద్యమం ఎప్పుడైనా దారి తప్పినట్లు తమ దృష్టికి తోస్తే వత్తిడి చేసి దారిన పెట్టజూశారు. సంఘటితత్వం ప్రభావాలు పలు విధాలుగా ఉంటాయి.

8. ఉద్యమ నిర్వహణ. ఇందులో ఉద్యమ లక్ష్యం చేరుకునేవరకు వ్యూహం, ఎత్తుగడలు, రాజీ పడకపోవటాలు, ఉద్యమం పట్లా, లక్ష్యం చేరుకోగలమనే నినాదం పట్లా ప్రజలకు నమ్మకం నిలిచి ఉండేట్లు చేసుకోవటం, ఎదురు దెబ్బలు తగిలినా పట్టు విడవక సాగటం, తెలంగాణ వ్యతిరేకులలో ఆందోళనలను పుట్టించి పెంచటం, వారి రకరకాల ఎత్తుగడలను చిత్తు చేయటం, వారెన్ని ప్రలోభాలు పెట్టినా లొంగకపోవటం, ప్రజలు ఎప్పుడైనా నిరుత్సాహ పడితే తిరిగి ఉత్సాహ పరచటం, ఎప్పటికప్పుడు ముందుకు నడిపిస్తూ వారి పట్టుదలను పెంచటం వంటి అనేకానేకం ఉద్యమ నిర్వహణలో భాగమవుతాయి. ఎప్పుడైనా అనుకోని పరిస్థితులు ఎదురైతే వాటినీ చాకచక్యంగా ఎదుర్కోవాలి.

9. ఉద్యమ విజయం. పైన పేర్కొన్నవన్నిటి విషయంలో నాయకత్వం సమర్థవంతంగా చేయటంపైన ఉద్యమ విజయం ఆధారపడి ఉంటుంది. అన్నీ చేసినా ఒక్కోసారి విజయం సమకూరకపోవచ్చు. పరిస్థితుల బట్టి. కాని విజయం కోసం మాత్రం ఈ మార్గాన్ని అనుసరించవలసి ఉంటుంది.

10. పరిపాలన. ఉద్యమ లక్ష్యాలకు అనుగుణంగా పాలన సాగించిన నాయకత్వమే, రాష్ట్రా న్ని అవి నెరవేరి రూపుతీసుకునే విధంగా అభివృద్ధి సంక్షేమాల మార్గంలో తీసుకువెళ్లగలదు. ఆ పని జరిగినట్లు లెక్కలేనన్ని రికార్డులు చెప్తూ, ప్రజలు మాట్లాడుకుంటుండగా ఇప్పుడు 'గ్రోక్' కూడా అదే అభిప్రాయాన్ని ప్రతిధ్వనిస్తున్నది.

11. పార్టీకి ఇప్పుడొక ఎదురుదెబ్బ తగిలింది. నాయకత్వానికి ఒక పరీక్ష ఎదురవుతున్నది. దానిని ఎదుర్కొనేందుకు తనలో, పార్టీలో స్పష్టంగా కనిపిస్తున్న ఆత్మవిశ్వాసంతో, ప్రజల నుంచి లభిస్తున్న ఆదరణతో, నేర్చుకున్న పాఠాలతో నాయకత్వం సమాయత్తమవుతున్నది. ఒకసారి అది జరిగితే, పార్టీ ఆరంభం నుంచి ఇప్పుడు పునరుజ్జీవన దశ వరకు ఒక వలయం పూర్తయినట్లు. విజయవంతంగా పూర్తయినట్లు. అటువంటి విజయం యావత్తుగా కేసీఆర్ నాయకత్వానిది అవుతుంది.

12.కొత్తతరం నాయకత్వం. ఆ తయారీ భవిష్యత్తుకు సంబంధించినది. ఆ పని ఏ విధంగా జరుగుతున్నదో కనిపిస్తున్నదే. అనేక విషయాలు, సమస్యలు, లక్ష్యాలు, ఉద్యమాలు, నాయకత్వాలు, విజయాల గురిం చి మనం విన్నాము. కాని, మొదటినుంచి చివరివరకు పైన పేర్కొన్న మొత్తం 12 అంశాలనూ కలగలుపుతూ సాగిన నాయకత్వం ఏదీ దృష్టికి రాదు. ప్రత్యేకంగా గుర్తించవలసింది ఏమంటే, కొన్ని సైద్ధాంతిక పార్టీలు, సమష్టి నాయకత్వాలు, లేదా భారత స్వాతంత్ర్యోద్యమంలో వలె దశాబ్దాల పాటు సాగిన యాగంలో ఒక తరం తర్వాత మరొకటిగా వచ్చిన సందర్భాలలో ఈ 12 అంశాలలో కొన్నో, అన్నో కనిపించవచ్చు. కాని కేసీఆర్ విషయంలో, నాయకత్వ స్థాయిలో, ఇది యావత్తూ ఒంటి చేతిపైన జరిగింది. జరుగుతున్నది. ఇదీ ఆయన నాయకత్వం విశ్లేషణ.

# కాలేయ సమస్యలు వేధిస్తున్నాయా..?

# ఈ ఐదు డ్రింక్స్ ఇవాళ్టి నుంచే తాగడండి..!



ప్రస్తుత కాలంలో ఆరోగ్య సమస్యలు పెరుగుతున్నాయి. కాలేయం సమస్యలకు కేవలం ఆల్కహాల్ మాత్రమే కాదు. అనారోగ్యకరమైన ఆహారపు అలవాట్లతో పాటు పలు సమస్యలు సైతం కారణమే. కాలేయ సమస్యలతో బతకడం చాలాకష్టం. ఆరోగ్యంగా ఉండేందుకు ఎప్పటికప్పుడు దాన్ని సహజంగానే డీటాక్స్ చేయడానికి అవసరమైన చర్యలు తీసుకోవడం కూడా ముఖ్యమే. అయితే, సాధారణంగా ఆల్కహాల్ మాత్రమే కాలేయం దెబ్బతినడానికి కారణంగా భావిస్తారు. కానీ, వాస్తవానికి బయట వేయించిన జంక్ ఫుడ్‌లను ఎక్కువగా తీసుకుంటే.. మీ కాలేయంలో వ్యర్థాలు సైతం పేరుకుపోతాయి. కాలేయం కొంతవరకు తనను తాను శుభ్రపరచుకునే సామర్థ్యాన్ని కలిగి ఉంటుంది. చర్మం దురద, ముదురు మూత్రం, ఎప్పుడూ అలసిపోయినట్లుగా అనిపించడం, వికారం, వాంతులు, కడుపులో నొప్పి.. వాపు, చర్మం పసుపు రంగులోకి మారడం తదితర లక్షణాలు కనిపిస్తే మీరు కాలేయ సమస్యలతో బాధపడుతున్నారని అర్థం. వాటిని విస్మరించడం వల్ల మీరు ప్రాణాంతక వ్యాధుల బారినపడే ప్రమాదం ఉన్నది.

### పుదీనా టీ..

ప్రకారం.. పుదీనా టీ కాలేయానికి ప్రయోజనకరంగా ఉంటుంది. పుదీనా ఆకుల్లో మెంథాల్, మెంథోన్ వంటి ముఖ్యమైన నూనెలు పుష్కలంగా ఉంటాయి. జీర్ణక్రియకు కూడా సహాయపడతాయి. పుదీనా టీ తయారు చేయడానికి.. ఒక గిన్నెలో నీటిని మరిగించి, కొన్ని పుదీనా ఆకులు కలిపి కలపాలి. దాన్ని కొంతసేపు అలాగే ఉంచి.. రాత్రి పడుకునే అరగంట ముందు తాగాలి.

### పసుపు టీ

పసుపు అనేది ఆయుర్వేదంలో శతాబ్దాలుగా ఉపయోగించే శక్తివంతమైన మసాలా. అలాంటి పరిస్థితిలో ప్రతిరోజూ పసుపు టీ తీసుకోవడంతో శరీరం, కాలేయాన్ని శుభ్రం చేసేందుకు చాలా సహాయపడుతుంది. దీన్ని తయారు చేయడానికి.. ఒక గ్లాసు వేడినీటిలో చిటికెడు పసుపు వేసి తేనె కలిపి తీసుకోవాలి.

### అల్లం నిమ్మకాయ టీ

అల్లం, నిమ్మకాయ మిశ్రమం శక్తివంతమైన యాంటీ ఇన్‌ఫ్లమేటరీ లక్షణాలు ఉంటాయి. శరీరాన్ని డీటాక్సిక్ చేయడంతో పాటు బరువు తగ్గించే ప్రక్రియను వేగవంతం చేస్తుంది. ఈ మిశ్రమం వాపు నుంచి ఉపశమనం కలిగించడానికి.. జీవక్రియను పెంచడానికి, వ్యాధిని నివారించడానికి సహాయపడుతుంది. దాంతో తయారు చేయడానికి.. ఒక గ్లాస్ వేడినీటిలో సగం నిమ్మకాయ రసం, అల్లం ముక్కను జోడించి కలపాలి. అలాగే, 15 నిమిషాల్లో అలాగే ఉంచి.. వడగట్టి తాగాలి.

### మెంతి నీరు

మెంతి నీటిని క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల బరువు తగ్గడానికి సహాయపడుతుంది. జీర్ణవ్యవస్థను బలపరుస్తుంది. ఇది ఫైబర్, యాంటీఆక్సిడెంట్లతో సమృద్ధిగా ఉంటుంది. ఈ సులభంగా తయారు చేయగల డీటాక్స్ పానీయాన్ని తయారు చేయడానికి, ఒక గ్లాసు వేడినీటిలో ఒక టీస్పూన్ మెంతి పొడిని కలపాలి. దాన్ని 15 నిమిషాలు అలాగే ఉంచాలి. నీటిని ఒక కప్పులో వడకట్టి రోజుకు మూడుసార్లు తాగాలి.

### చమోమిలే టీ

చమోమిలే టీ ఒక శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్. ఒత్తిడిని తగ్గించడానికి, నిద్రను మెరుగుపరచడానికి సహాయపడే లక్షణాలు ఉంటాయి. ఇది నాడీ వ్యవస్థను నియంత్రించడంలో కూడా సహాయపడుతుంది. ఇది వాపు కణజాలాలను శాంతపరుస్తుంది. ఈ టీని తయారు చేసుకునేందుకు ఒక గ్లాసు వేడినీటిలో ఒక టేబుల్ స్పూన్ చమోమిలే పువ్వులను కలపాలి. ఒక 10 నిమిషాలు మూతపెట్టి, ఆపై తాగాలి.

# నిద్ర బంగారాన్ని చేజారనీయకండి!



నిద్ర బంగారం. ఆ మాటకొస్తే బంగారం కన్నా గొప్పదీనూ. ఇది కొరవడకుండా చూసుకుంటే ఆరోగ్యం సొంతమవుతుంది. ముమ్ముందు జబ్బుల బారినపడకుండా కాపాడుతుంది. చురుకుదనం, పనుల్లో సామర్థ్యం ఇనుమడిస్తుంది. చదువుల్లో, ఉద్యోగాల్లో రాణించేలా చేస్తుంది. మొత్తంగా శారీరక, మానసిక, సామాజిక ఉన్నతికి తోడ్పడుతుంది. నిద్ర బంగారం. ఆ మాటకొస్తే బంగారం కన్నా గొప్పదీనూ. ఇది కొరవడకుండా చూసుకుంటే ఆరోగ్యం సొంతమవుతుంది. ముమ్ముందు జబ్బుల బారినపడకుండా కాపాడుతుంది. చురుకుదనం, పనుల్లో సామర్థ్యం ఇనుమడిస్తుంది. చదువుల్లో, ఉద్యోగాల్లో రాణించేలా చేస్తుంది. మొత్తంగా శారీరక, మానసిక, సామాజిక ఉన్నతికి తోడ్పడుతుంది.

## ఎంత అవసరం?

ఎంత నిద్ర అవసరమనేది ఆయా వ్యక్తులను బట్టి ఉంటుంది. కొందరికి 4 గంటల నిద్రే సరిపోవచ్చు. కొందరికి 9 గంటలు అవసరమవ్వచ్చు. చాలామందికి 7-8 గంటలు సరిపోతుందని చెప్పుకోవచ్చు. వయసు మీద పడుతున్నకొద్దీ దీని అవసరం తగ్గుతూ వస్తుంది. శిశువులకు 14-18 గంటల నిద్ర కావాలి. అదే నాలుగైదేళ్ల పిల్లలకు 11-12 గంటలు అవసరం. టీనేజీలో (13-19 ఏళ్ల వయసు) 8-9 గంటలు నిద్ర అవసరం.

## ఒత్తిడితో బలిపెట్టొద్దు

ఇప్పుడు చదువుల ఒత్తిడి పిల్లల్లో నిద్రను బాగా దెబ్బతీస్తుండటం ఆందోళనకరం. పరీక్షల ముందు ఏదో ఒకట్రెండు రోజులంటే ఏమో గానీ రోజూ తెల్లవారుజామున నాలుగైదు గంటలకే లేపటం, రాత్రి 11 గంటల వరకూ చదివిస్తున్న ఉదంతాలు చూస్తున్నాం. దీంతో పడుకునే ముందు గుండె దడ, పడుకున్నా కలత నిద్రతో ఎంతోమంది ఇబ్బంది పడుతున్నారు. కంటి నిండా నిద్రపోకపోతే మెదడు సామర్థ్యం తగ్గుతుంది. జ్ఞాపకశక్తి సన్నగిల్లుతుంది. వ్యక్తిత్వ నైపుణ్యాలూ కొరవడతాయి. చదువుల్లో రాణించటం తగ్గుతుంది. కాబట్టి చిన్న, యుక్తవయసు పిల్లలు తగినంత సేపు నిద్ర పోయేలా చూసుకోవటం తప్పనిసరి.

## రోజంతా ఇబ్బందులే

నిద్ర సరిగా పట్టకపోతే రోజంతా రకరకాల ఇబ్బందులు ఎదురవుతుంటాయి. అలసట, నీరసం, మగత స్పందనలు ఆలస్యం (ఉదా: డ్రైవింగ్‌లో వేగంగా స్పందించకపోవటం) మతిమరుపుజి ఆలోచనలు మందగించటం, తికమక, ఏకాగ్రత లోపించటం మూడ్ మారటం. ముఖ్యంగా ఆందోళన చెందటం, చిరాకు పడటం. ఎప్పుడు సమస్యాత్మకం? కొందరు ఇలా పడుకోగానే అలా నిద్రిస్తారు. అదేంటో కొందరికి ఎంతకీ నిద్ర పట్టదు. చివరికిది సమస్యగా మారుతుంది. రాత్రిపూట త్వరగా నిద్ర పట్టకపోవటం, పట్టినా మధ్యలోనో.. తెల్లవారుజామునో మెలకువ వచ్చి, తిరిగి నిద్ర పట్టకపోవటాన్ని నిద్రలేమి (ఇన్‌సోమ్నియా) సమస్యగా పరిగణిస్తారు.

## మందుల కన్నా ప్రవర్తన మార్పే ముఖ్యం

నిద్రలేమి అనగానే చాలామందికి ముందుగా గుర్తొచ్చేది నిద్ర మాత్రలు. నిజానికి వీటికన్నా ముందు ప్రవర్తన, ఆలోచనలు మార్చుకోవటమే ముఖ్యం. నిద్రలేమి గలవారు మంచం మీద పడుకొని 'నిద్ర పట్టాలి, పట్టాలి' అని అదేపనిగా ఆలోచిస్తుంటారు. ఇది మరింత చేటు చేస్తుంది. అందువల్ల నిద్ర గురించిన ఆలోచనను మాన్పించేలా చేయటం మంచిది. అలాగే నిద్రకు భంగం కలిగించే కాళ్లలో చిరచిర, గురక, కుంగుబాటు వంటి సమస్యలకూ చికిత్స తీసుకోవాలి. ఇలాంటివేవీ చేయకుండా నేరుగా నిద్ర మాత్రలు ఆరంభిస్తే అదొక అలవాటుగా మారుతుంది. క్రమంగా మందుల ప్రభావమూ తగ్గుతూ వస్తుంటుంది. దుష్ప్రభావాలు కూడా తలెత్తొచ్చు.

## కారణాలు రకరకాలు

గురక: కొందరికి నిద్రపోతున్నప్పుడు గొంతు వెనక భాగాలు వదులై శ్వాసమార్గానికి అడ్డుపడుతుంటాయి. దీంతో కాసేపు శ్వాస ఆగుతుంది. అప్పుడు మెలకువ వచ్చి, గట్టిగా గురకపెడుతూ శ్వాస తీసుకుంటుంటారు (స్లీప్ అప్నియా). ఇలా రాత్రంతా చాలాసార్లు జరుగుతుంది. నిద్రలో ఉండటం వల్ల ఈ విషయం తెలియదు గానీ పగటిపూట నిద్రమత్తుతో జోగుతుంటారు. మానసిక సమస్యలు: కుంగుబాటు, ఆందోళన వంటి మానసిక సమస్యలూ నిద్రలేమికి కారణమవుతుంటాయి. దీర్ఘకాలంగా నిద్రలేమి గలవారిలో దాదాపు సగం మంది కనీసం ఏదో ఒక మానసిక సమస్యతో సతమతమవుతుంటారు. కాళ్లలో చిరచిర: కొందరు అతిగా కాళు కదిలిస్తుంటారు (రెస్ట్‌లెస్ లెగ్ సిండ్రోమ్). ఇందులో పాదాలు, పిక్కలు, తొడల్లో ఏదో పాకుతున్నట్టు అనిపిస్తుంటుంది. ఇది సాయంత్రం, రాత్రి వేళల్లో మరింత ఎక్కువవుతుంది. దీంతో నిద్ర సరిగా పట్టక ఇబ్బంది పడుతుంటారు. ఇతర సమస్యలు: కొందరికి ఛాతీలో మంట, పార్కిన్సన్స్, జీవగడియారాన్ని అస్తవ్యస్తం చేసే సమస్యల వంటివీ కారణం కావొచ్చు. అలవాటుగానూ: కొందరికి నిద్ర పట్టకపోవటం అలవాటుగానూ మారొచ్చు. సాధారణంగా మనకు నిద్రపోయే ముందు ప్రశాంతంగా అనిపిస్తుంటుంది. మగత ముంచుకొస్తుంది. కానీ నిద్ర పట్టకపోవటం అలవాటుగా మారినవారు పడకగదిని చూసినా, మంచాన్ని చూసినా ఆందోళనకు గురవుతుంటారు.

## విరామంలో హాబీలు

పెద్దవయసులో కుటుంబ బాధ్యతలు తీరాక.. ముఖ్యంగా మహిళలకు కాస్త సమయం లభిస్తుంది. ఇల్లు పిల్లాపాపలతో సందడిగా ఉన్నప్పుడు పనుల్లో పడిపోయి నిద్ర పోవటానికి తీరిక దొరకదు. చదువులు, ఉద్యోగాల కోసం పిల్లలు వేరే ఊళ్లకు వెళ్లినప్పుడు రోజంతా ఏం చేయాలో తోచదు. వంట పూర్తయ్యాకో, భోజనం చేశాకో, సాయంత్రం టీ తాగిన తర్వాతో మధ్య మధ్యలో పడుకుంటారు. ఇది రాత్రి నిద్రను దెబ్బతీస్తుంది. కాబట్టి పగటిపూట విరామం దొరికినప్పుడు పడుకోవటం కన్నా ఇష్టమైన హాబీలు అలవరచుకోవాలి.

## ఏం చేయాలంటే..



రోజూ ఒకే సమయానికి పడుకొని, ఒకే సమయానికి లేవాలి. సరిపోయినంత మేరకే నిద్రించాలి. 7-8 గంటల నిద్ర సరిపోతుంటే అంతసేపే పడుకోవాలి. మధ్యలో మెలకువ వచ్చినా 7-8 గంటలు దాటితే మంచం మీది నుంచి లేవాలి. నిద్ర పట్టలేదు గదాని అలాగే పడుకోవద్దు. ఒకరోజు నిద్ర పట్టక పోయినా తర్వాత రోజు బాగా పట్టొచ్చు. కొందరు రాత్రిపూట మధ్యలో మెలకువగా ఉంటే.. మర్నాడు ఉదయం మరింత ఎక్కువసేపు పడుకుంటారు. ఇదీ మంచిది కాదు. సాయంత్రం 3 గంటల తర్వాత కెఫీన్‌తో కూడిన కాఫీ, టీ, కూల్‌డ్రింకుల వంటివేవీ తాగొద్దు. రోజూ కనీసం అరగంట సేపైనా వ్యాయామం చేయాలి. రోజంతా చురుకుగా ఉండటానికి ప్రయత్నించాలి. ఒకవేళ సాయంత్రం పూట వ్యాయామాలు చేస్తుంటే పడుకోవటానికి నాలుగు గంటల ముందే ముగించాలి. లేకపోతే ఉదయం పూటైనా వ్యాయామం చేయాలి. పడుకునే ముందు సెల్‌ఫోన్, ల్యాప్‌టాప్, ట్యాబ్లెట్ల వంటివి వాడొద్దు. వీటి నుంచి వెలువడే నీలికాంతితో నిద్ర పట్టటం కష్టమవుతుంది. మధ్యాహ్నం కునుకు తీసేవారు సాయంత్రం 3 గంటల తర్వాత పడుకోవద్దు. కునుకు కూడా 35-40 నిమిషాలు మించనీయొద్దు. కొందరు పగటి పూట పనుల మధ్య విరామం దొరికినప్పుడు మంచం మీద వాలుతుంటారు. దీంతో తెలియకుండానే నిద్ర పట్టొచ్చు. ఇలాంటి అలవాటును మానెయ్యాలి. కొందరు నిద్రపోయే సమయానికి ముందు టీవీ చూస్తూ అలాగే సోఫాలోనో, కుర్చీలోనో కూలబడి నిద్రిస్తుంటారు. ఇది తగదు. తర్వాత లేచి మంచం మీ పడుకుంటే నిద్ర ట్టకపోవచ్చు. తిన్న వెంటనే పడుకోవద్దు. నిద్రించటానికి 2, 3 గంటల ముందే రాత్రి భోజనం ముగించాలి. పడుకోవటానికి ముందు పాలు గానీ అరటి పండు గానీ తీసుకోవచ్చు. వీటిల్లోని ట్రిప్టోఫాన్ నిద్రకు తోడ్పడుతుంది. పడుకునే వేళకు గంట ముందే ఇంట్లో లైట్ల వెలుగు తగ్గించుకోవాలి. డిజిటల్ పరికరాలన్నింటినీ కట్టేయాలి. పుస్తకం చదవటం, శ్రావ్యమైన సంగీతం వినటం, లేదా నచ్చినదేదైనా చేస్తూ మనసును ప్రశాంతంగా ఉంచుకోవటానికి ప్రయత్నించాలి. పడుకునే ముందు తగాదాలు, కొట్లాటలు పెట్టుకోవద్దు. అతిగా ఆలోచించొద్దు. అదేపనిగా ఆలోచనలు వస్తుంటే వాటిని మళ్లించే పనేదైనా చేయాలి. మద్యంతో ముందు మత్తు ముంచుకొచ్చినా గాఢ నిద్ర పట్టకుండా చేస్తుంది. పొగ తాగితే మెదడు ఉత్తేజితమై నిద్రకు భంగం కలిగిస్తుంది. కాబట్టి వీటి జోలికి వెళ్లొద్దు. ఒకవేళ ఈ అలవాట్లుంటే పడుకోవటానికి మూడు

# ఆవకాయ అదరహో!




వేడివేడి అన్నంలో ఎర్రెర్రని ఆవకాయ పచ్చడి కలిపి తింటే.. వారెవా ఎంత మజా! అమృతం గురించి ఊరిస్తారు గానీ.. అది మాత్రం ఇంతకంటే కమ్మగా ఉంటుందా చెప్పండి! వేడివేడి అన్నంలో ఎర్రెర్రని ఆవకాయ పచ్చడి కలిపి తింటే.. వారెవా ఎంత మజా! అమృతం గురించి ఊరిస్తారు గానీ.. అది మాత్రం ఇంతకంటే కమ్మగా ఉంటుందా చెప్పండి! ఈ మహత్తరమైన మామిడికాయ పచ్చడి ఒక్కో రాష్ట్రంలో ఒక్కో విధంగా చేస్తారు. మచ్చుకు కొన్ని.. కావలసినవి: రాళ్లుప్పు - అర కప్పు, ఆవాలు - 50 గ్రాములు, మెంతులు - 3 చెంచాలు, కారం - కప్పు, మామిడికాయ ముక్కలు - ఒకటిన్నర కిలో, పసుపు - చెంచా, ఇంగువ - ఒకటిన్నర చెంచా తాలింపు దినుసులు: నువ్వుల నూనె - ఒకటిన్నర కప్పులు, ఆవాలు - నాలుగున్నర చెంచాలు, మెంతులు - 3 చెంచాలు, ఇంగువ - పావు చెంచా తయారీ: మామిడికాయ ముక్కల్లో ఉప్పు వేసి కలపాలి. ఆవాలు, మెంతులను వేయించాలి. అవి దోరగా వేగాక.. ఇంగువ జోడించి ఓ నిమిషం వేయించి సెగ తీసేయాలి. చల్లారాక మెత్తగా పొడి చేయాలి. ఈ పొడిని, కారాన్ని ముక్కల్లో కలపాలి. నూనె వేడిచేసి ఆవాలు, మెంతులు, ఇంగువలతో తాలింపు వేయాలి. చివర్లో పసుపు వేసి సెగ తీసేయాలి. చల్లారాక పచ్చడి ముక్కల్లో కలపాలి. ఇదీ తమిళనాడువారి ఆవకాయ పచ్చడి. కావలసినవి: మామిడికాయ ముక్కలు - 3 కిలోలు, ఆవాలు, మెంతులు, కారం, సోంపు, పసుపు - 60 గ్రాముల చొప్పున, నల్ల జీలకర్ర - 15 గ్రాములు, ఉప్పు - 300 గ్రా, ఆవనూనె - 9 కప్పులు తయారీ: కడిగి తుడిచిన మామిడికాయలను ముక్కలుగా కోసుకోవాలి. వాటిని శుభ్రమైన వస్త్రం మీద నాలుగ్గంటలు ఆరబోయాలి. ఆవాలు, మెంతులు, సోంపు, నల్ల జీలకర్రలను కొంచెం బరకగా గ్రైండ్ చేయాలి. నూనెను పొగ వచ్చేదాకా కాగబెట్టి, చల్లారనివ్వాలి. ఒక వెడల్పాటి గిన్నెలో నూనె తప్ప అన్నీ వేసి కలిపి.. తడి లేని జాడీలోకి తీయాలి. వాటి పైన నూనె పోసి మూత బిగించి, వస్త్రం చుట్టాలి. ఈ జాడీని నాలుగు రోజులు బాగా ఎండ తగిలేచోట ఉంచాలి. అంతే.. ఏడాది నిలవుండే రాజస్థాన్ వారి మామిడికాయ పచ్చడి.. 'కెరీ అచార్' తయారైపోతుంది.




## బిహార్‌లోజి

కావలసినవి: ఆవపొడి - 200 గ్రాములు, మామిడికాయలు - 2 కిలోలు, ఆవనూనె - లీటర్, వాము, జీలకర్ర, నల్ల జీలకర్ర, సోంపు, మెంతులు, అల్లం తరుగు, మిరియాలపొడి, కారం, కశ్మీరీ పికిల్ మసాలా, ధనియాలపొడి - 40 గ్రాముల చొప్పున, పసుపు - 6 టేబుల్ స్పూన్లు, ఉప్పు - 300 గ్రాములు, కసూరీ మేథీ - రెండున్నర చెంచాలు, ఇంగువ - అర చెంచా తయారీ: మామిడికాయ ముక్కలను నూలువస్త్రం మీద ఆరబోసి ఒక రోజంతా ఎండబెట్టాలి. ఎండిన ముక్కలను వెడల్పాటి పాత్రలోకి తీసి.. పసుపు, ఉప్పు వేసి కలిపి.. 4 రోజులు ఎండలో ఉంచాలి. మసాలా దినుసులను ఒక దాని తర్వాత ఒకటి చొప్పున వాటిల్లో ఉండే చెమ్మ పోయేదాకా కొన్ని క్షణాలు వేయించాలి. మెంతులు మొదలైనవాటిని బరకగా గ్రైండ్ చేయాలి. పొడులన్నిటినీ తడిలేని జాడీలో వేసి.. సగం నూనె పోసి కలపాలి. అందులో మామిడికాయ ముక్కలు జతచేసి.. ఇంకోసారి కలపాలి. పది రోజుల తర్వాత మిగిలిన నూనె కూడా జోడించి మళ్లీ ఎండలో ఉంచాలి. ఇలా ఐదు రోజులు వరుసగా ఎండబెడితే 'ఆమ్ కా అచార్' సిద్ధమవుతుంది.




## పంజాబ్‌లో

కావలసినవి: మామిడికాయలు - 5 కిలోలు, మెంతులు, నల్ల జీలకర్ర - 150 గ్రాముల చొప్పున, సోంపు - 200 గ్రా, ఉప్పు - అర కిలో, పసుపు - 2 టేబుల్‌స్పూన్లు, కారం - 3 టేబుల్‌స్పూన్లు, ఆవనూనె - లీటర్ తయారీ: కడిగి తడి లేకుండా తుడిచిన మామిడికాయలను అంగుళం సైజు ఉండేలా ముక్కలు కోసుకోవాలి. వెడల్పాటి పాత్రలో మామిడికాయలు, మెంతులు, పసుపు, నల్ల జీలకర్ర, కారం, సోంపు, ఉప్పు, 800 ఎం.ఎల్.నూనె వేసి కలపాలి. పచ్చడికి తగలకుండా పల్చని వస్త్రంతో కప్పి.. ఎండలో ఉంచాలి. రెండు మూడు గంటలకోసారి కలియబెట్టాలి. ఇలా నాలుగు రోజులు ఎండిన తర్వాత మిగిలిన నూనె కూడా కలిపి.. తడిలేని జాడీలోక్షి తీసుకోవాలి.



## ఒడిశాలో

కావలసినవి: మామిడికాయలు - 5 కిలోలు, ఎండు మిరపకాయలు - 100 గ్రాములు, కారం - అర కప్పు, ఉప్పు - రుచికి తగినంత, పసుపుపచ్చ ఆవాలు - 300 గ్రా, మెంతులు, జీలకర్ర, సోంపు, వాము - 100 గ్రా చొప్పున, నల్ల జీలకర్ర - 3 చెంచాలు, పసుపు - 2 చెంచాలు, ఇంగువ - అర చెంచా, ఆవనూనె - లీటర్ తయారీ: మామిడికాయ ముక్కలను కడిగి, నీళ్లు వడకట్టేసి ఐదు గంటలు ఎండబెట్టాలి. దినుసులను కూడా ఒకరోజంతా ఎండలో ఉంచాలి. ఉప్పులో పసుపు జతచేసి పక్కనుంచాలి. మెంతులు, సోంపు, నల్ల జీలకర్రలను 3 చెంచాల చొప్పున తీసుకుని పొడిచేయాలి. ఎండు మిర్చిని కూడా గ్రైండ్ చేయాలి. ప్యాన్‌లో నూనెను పొగ వచ్చేదాకా వేడిచేసి సెగతీసేయాలి. గోరువెచ్చగా ఉన్నప్పుడు ఇంగువ, కారం వేసి కలియతిప్పి.. పూర్తిగా చల్లారనివ్వాలి. మామిడికాయ ముక్కలను జాడీలోకి తీసి.. కారం, ఉప్పు మొదలైనవన్నీ జోడించి కలపాలి. నూనె మిశ్రమాన్ని కూడా జతచేయాలి. ఈ జాడీని 4 రోజులు ఎండలో ఉంచాలి. అంతే.. ఒడిశావారి ఘుమఘుమలాడే ఆవకాయపచ్చడిని ఆస్వాదించవచ్చు.



## కశ్మీర్‌లోజి

కావలసినవి: మామిడికాయలు - 600 గ్రాములు, పంచదార - 2 కప్పులు, ఎండుమిరపకాయలు - 7, అల్లం ముక్కలు - 2 టేబుల్ స్పూన్లు, వెనిగర్ - 4 టేబుల్‌స్పూన్లు తయారీ: చెక్కు తీసిన మామిడికాయలను టెంకెలు తీసేసి.. చీలికలుగా కోయాలి. వాటిని కడిగి కొంతసేపు నీళ్లలో ఉంచి.. వడకట్టేయాలి. ఎండుమిరపకాయల్లో విత్తనాలు తీసేసి కత్తెరతో గుండ్రంగా వచ్చేలా సన్నగా ముక్కలు కోయాలి. పంచదారలో అర కప్పు నీళ్లు జోడించి కలియతిప్పుతూ మరిగించాలి. పాకం కాస్త చిక్కబడ్డాక.. అల్లం, మామిడికాయ ముక్కలు జోడించి కలుపుతుండాలి. ఐదు నిమిషాల తర్వాత ఎండుమిర్చి రింగ్స్, వెనిగర్ జతచేయాలి. ఇక గరిటె వాడకుండా పాత్రను కదిలిస్తుండాలి. ముక్కలు చక్కగా ఉడికాయనుకున్నాక సెగ తీసేయాలి. చల్లారాక తడి లేని సీసాలో భద్రం చేసుకుంటే సంవత్సరంపాటు నిలవుంటుంది.

# క్యాన్సర్ మళ్లీనా? వద్దే వద్దు




క్యాన్సర్ వచ్చిందంటేనే నిలువెల్లా కంపించి పోతాం. అలాంటిది తిరగబెట్టిందని తెలిస్తే? కీమో, సర్జరీ, రేడియేషన్ చికిత్సలన్నీ చేయించుకొని.. ఆ బాధలన్నీ భరించి.. జబ్బు పూర్తిగా నయమైన తర్వాత క్యాన్సర్ మళ్లీ వస్తే? ఆ వేదన వర్ణనాతీతం. క్యాన్సర్ వచ్చిందంటేనే నిలువెల్లా కంపించి పోతాం. అలాంటిది తిరగబెట్టిందని తెలిస్తే? కీమో, సర్జరీ, రేడియేషన్ చికిత్సలన్నీ చేయించుకొని.. ఆ బాధలన్నీ భరించి.. జబ్బు పూర్తిగా నయమైన తర్వాత క్యాన్సర్ మళ్లీ వస్తే? ఆ వేదన వర్ణనాతీతం. ఇంతకీ ఇది ఎందుకు తిరగబెడుతుంది? మళ్లీ దాడి చేయకుండా ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి? క్యాన్సర్ చికిత్స పూర్తయ్యాక ఆరు నెలల వరకూ ఒంట్లో క్యాన్సర్ ఆనవాళ్లేమీ లేకపోతే నయమైనట్టుగా భావిస్తారు. స్కాన్, రక్త పరీక్షలు, శారీరక లక్షణాలు.. అన్నింటినీ నిశితంగా పరిశీలించి జబ్బు పూర్తిగా తగ్గిపోయిందని (కంప్లీట్ రెమిషన్) నిర్ణయిస్తారు. అయితే కొందరిలో మళ్లీ తిరగబెట్టొచ్చు. అంతకుముందు క్యాన్సర్ వచ్చినచోటే మళ్లీ కణితి ఏర్పడొచ్చు. లేదా చుట్టుపక్కల భాగాల్లో, దూరంగా ఉన్న భాగాల్లోనైనా తిరగబెట్టొచ్చు. దీనికి కారణం చికిత్స విఫలం కావటం కాదు. చికిత్స పూర్తయినా కూడా కొన్ని క్యాన్సర్ కణాలు అలాగే ఉండిపోవటం. చిత్రమేంటంటే ఇవి పరీక్షల్లోనూ కనిపించవు. శరీరంలో నిద్రాణంగా ఉండిపోతాయి. ఇవే తిరిగి కణితిగా ఏర్పడుతుంటాయి. ఈ తిరగబెట్టిన క్యాన్సర్ ఒకచోటే వస్తే నయమయ్యే అవకాశం ఎక్కువ. వేర్వేరు చోట్ల వస్తే మాత్రం కష్టం. అందుకే చికిత్స అనంతరమూ డాక్టర్లు చెప్పినట్టుగా పరీక్షలు చేయించుకోవటం చాలా ముఖ్యం. ముందే ఆనవాళ్లను గుర్తిస్తే చికిత్స తేలికవుతుంది. అయితే అసలు సమస్య తిరగబెట్టకుండా చూసుకోవటమే అన్నింటికన్నా ఉత్తమం.

డా?? పి. విజయ్ ఆనంద్ రెడ్డి డైరెక్టర్, అపోలో క్యాన్సర్ ఇన్‌స్టిట్యూట్ హైదరాబాద్

## ఐదేళ్లు దాటితే విజేతలే

క్యాన్సర్ తిరగబెట్టడమనేది ప్రధానంగా క్యాన్సర్ రకాలను బట్టి ఉంటుంది. ఇలా తిరగబెట్టే ముప్పు కాలం గడుస్తున్నకొద్దీ తగ్గుతూ వస్తుంది. ఉదాహరణకు- చికిత్సతో నయమయ్యాక తొలి రెండేళ్లలో 20% వరకూ తిరగబెట్టే అవకాశముంది. ఇది 2-5 ఐదేళ్లలో 10% కన్నా తక్కువకు పడిపోతుంది. ఐదేళ్ల తర్వాత 2% కన్నా తక్కువేనని చెప్పుకోవచ్చు. అందుకే ఐదేళ్లు దాటితే జబ్బు నుంచి పూర్తిగా బయటపడ్డట్టుగా, క్యాన్సర్‌ను జయించినట్టుగా (క్యాన్సర్ సర్వైవర్) పరిగణిస్తారు. నివారణ మార్గాలివీ శరీరంలో నిద్రాణంగా ఉండిపోయిన క్యాన్సర్ కణాలకు అనువైన వాతావరణం ఏర్పడినప్పుడు తిరిగి కణితిగా ఏర్పడే ప్రమాదముంది. ఇందులో జీవనశైలి, ఆలోచనా సరళి గణనీయమైన పాత్ర పోషిస్తాయి. అందువల్ల వీటి విషయంలో జాగ్రత్త అవసరం. సానుకూల ఆలోచనా ధోరణి: ఇది చాలా చాలా ముఖ్యం. సానుకూల ఆలోచనలతో రోగనిరోధకశక్తి పెరుగుతుంది. ఇటీవల చాలా క్యాన్సర్లకు ఇమ్యూన్‌థెరపీ ఉపయోగపడుతోంది. ఇదేంటో కాదు, రోగనిరోధకశక్తిని పెంచటానికి ఉద్దేశించిందే. రోగనిరోధకశక్తి పుంజుకోవటానికి రకరకాల అంశాలు తోడ్పడతాయి. వీటిలో సానుకూల ఆలోచనా ధోరణి ఒకటి. కాబట్టి 'చికిత్స తీసుకున్నాం, జబ్బు నయమైపోయింది' అని భావిస్తూ రోజువారీ పనులు యథావిధిగా చేసుకోవాలి. మళ్లీ వస్తుందేమోనని చింతించటం మంచిది కాదు. పని చేయకుండా రోజంతా ఇంట్లో కూర్చొని ఉంటే మళ్లీ క్యాన్సర్ వస్తుందేమోననే భయం నిరంతరం వెంటాడుతూ ఉంటుంది. జబ్బు తిరగ బెడుతుందేమోననే భయంతో అదేపనిగా దాని గురించే ఆలోచించేవారికి క్యాన్సర్ మళ్లీ వచ్చే అవకాశం 20% ఎక్కువగా ఉంటుండటం గమనార్హం. ఇది శాస్త్రీయంగానూ రుజువైంది. క్యాన్సర్ తిరగబెట్టే అవకాశం ఎక్కువగా ఉన్న రకాల్లోనూ 'నాకేమీ కాదు, మళ్లీ రాదు' అనే ధైర్యంతో, సానుకూల దృక్పథంతో వ్యవహరించేవారికి తిరగబెట్టడమనేది 30% తగ్గుతున్నట్టు గమనిస్తున్నాం. కాబట్టి ఇంతకుముందు రోజూ చేసే పనులు, ఉద్యోగాలు, వ్యాపారాల్లో నిమగ్నం కావాలి. జీవితంలో ఏదో ఒకటి సాధించాలనే లక్ష్యాన్నీ పెట్టుకోవాలి. దాన్ని సాధించటానికి ప్రయత్నిస్తుంటే మనసు దానికదే క్యాన్సర్ ఆలోచనల నుంచి మళ్లుతుంది. సమతులాహారం: శరీరానికి అన్ని పోషకాలూ కావాలి. పిండి పదార్థం, ప్రొటీన్, కొవ్వు తగినంత మోతాదుల్లో అందాలి. కొందరు ప్రొటీన్ ఎక్కువగా తీసుకుంటూ మిగతావి తగ్గించుకుంటుంటారు. కొందరు పిండి పదార్థాలు చాలా తగ్గించేస్తున్నారు. ఇది మంచి పద్ధతి కాదు. అతిగా ఏది తీసుకున్నా, ఏది తగ్గించినా హానికరమే. తాజా పండ్లు, కూరగాయలు తినాలి.



రకరకాల రంగులతో కూడిన వీటిల్లో క్యాన్సర్‌ను నిరోధించే అంశాలు దండిగా ఉంటాయి. పళ్లెంలో సగం వరకూ కూరగాయలు ఉండేలా చూసుకోవాలి. క్యాబేజీ, గోబీపువ్వు, బ్రోకలీ వంటి వాటిల్లో క్యాన్సర్ కణాలతో పోరాడే సల్ఫోరఫేన్ దండిగా ఉంటుంది. ఆకుకూరల్లోని యాంటీఆక్సిడెంట్లు, ఫోలేట్ దెబ్బతిన్న కణాలు మరమ్మతు కావటానికి తోడ్పడతాయి. ఇక పీచేమో పేగులను ఆరోగ్యంగా ఉంచుతుంది. మంచి బ్యాక్టీరియా వృద్ధి చెందటానికి తోడ్పడుతుంది. ఇది పెద్దపేగు క్యాన్సర్ నివారణకు చాలా ముఖ్యం. కంటి నిండా నిద్ర: సరిగా నిద్ర పట్టకపోవటం, స్మార్ట్‌ఫోన్ల వంటి పరికరాల నుంచి వెలువడే నీలి కాంతితో శరీరంలోని జీవగడియారం (సర్కేడియన్ రిథమ్) అస్తవ్యస్తమవుతుంది. ఇది కణాల ప్రవర్తన, రోగనిరోధక వ్యవస్థ పనితీరును మార్చొచ్చు. ఇవి చికిత్సతో నిర్మూలితమైన మునుపటి క్యాన్సర్ మార్గాలను ప్రేరేపితం చేయొచ్చు. ఫాలికుల్ స్టిమ్యులేటింగ్ హార్మోన్, ల్యూటీనైజింగ్ హార్మోన్ల మీద నిద్ర, జీవగడియారం ప్రభావం చూపుతాయి. ఈ హార్మోన్లు అస్తవ్యస్తం కావటానికీ అండాశయ, రొమ్ము, ప్రోస్టేట్ క్యాన్సర్లకూ సంబంధముండటం గమనార్హం. కాబట్టి రాత్రిపూట కంటి నిండా నిద్రించాలి. దురలవాట్లకు దూరం: చెడు అలవాట్లూ జీవగడియారాన్ని ప్రభావితం చేసి, క్యాన్సర్ తిరగబెట్టేలా చేయొచ్చు. గుట్కా, పాన్, వక్క పొడి, పొగ, మద్యం వంటి దురలవాట్లను మానేసినవారు మళ్లీ వాటి జోలికి వెళ్లొద్దు. పొగాకులో బోలెడన్ని క్యాన్సర్ కారకాలుంటాయి. ఇక మద్యంలోని ఆల్కహాల్ శరీరంలోకి వెళ్లిన తర్వాత అసిటాల్‌డిహైడ్‌గా మారుతుంది. ఇది డీఎన్ఏను దెబ్బతీసి, కణాలు మరమ్మతయ్యే ప్రక్రియను ఆపేస్తుంది. ఎప్పుడో అప్పుడంటే ఏమోగానీ రోజూ అదేపనిగా మద్యం తాగితే తిరిగి క్యాన్సర్‌కు జీవం పోస్తున్నట్టే. వ్యాయామం కీలకం: రోజంతా పనిచేస్తూనే ఉంటాం. ప్రత్యేకంగా వ్యాయామం అవసరమా? అని భావించటం తప్పు. రోజూ కనీసం 40 నిమిషాలైనా క్రమబద్ధంగా వ్యాయామం చేయాలి. కనీసం నడిచినా చాలు. వీలుంటే జిమ్‌కు వెళ్లొచ్చు. కండరాలను పెంచే వ్యాయామాలు ఎంతో మేలు చేస్తాయి. మరీ పెద్ద బరువులు ఎత్తాలనేమీ లేదు. శరీరం సహకరించినంత వరకూ బరువు వ్యాయామాలు చేయొచ్చు. ఇష్టమైన ఆటలేవైనా ఆడొచ్చు. క్యాన్సర్ చికిత్స తీసుకున్నాం కదాని వ్యాయామాలు, ఆటలు మానెయ్యొద్దు. యోగా, ధ్యానం, ప్రాణాయామం కూడా బాగా ఉపయోగ పడతాయి. వీటితో మానసిక ఒత్తిడి తగ్గుతుంది. ఆనందాన్ని కలిగించే రసాయనాలు విడుదలవుతాయి. ఇవన్నీ క్యాన్సర్ నివారణకు తోడ్పడేవే.

Printed,Published and Owned by GILAKARA SRIDHAR, Printed at M/S Kakatiya Printers ,H.NO. 24-91/72,73,74 IDA Uppal, Uppal Mandal,Medchal Malkajgiri District,Telangana, Published at,H.NO.1-5-631/276,Abedkar Colony,Old Alwal Village,Alwal Mandal,Medchal Malkajgiri District,Telangana,cell 6305539214,Editor GILAKARA SRIDHAR,RNI NO,TEL TEL/2016/71618. gmail: maroudayam20@gmail.com